


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com


విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...




- APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్
- నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
- కరెంట్ అఫైర్స్
- నమూనా ప్రశ్నాపత్రాలు
- విద్యా ఉద్యోగ సమాచారం

'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.



visit us @ http://epaper.suryaa.com

సంపుటి 18 | సంచిక 92

గురువారం | 23 జనవరి 2025 | హైదరాబాద్ | పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi


అనుగ్రహం

శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయణం - హేమంత ఋతువు, పుష్యమి మాసం పుష్య బ.నవమి మ.3.18, విశాఖ తె.3.22, వర్జ్యం ఉ.7.09 నుంచి 8.54 వరకు
రాహుకాలం మ.1.30 నుంచి 3.00 వరకు దుర్ముహూర్తం ఉ.10.14 నుంచి 10.58 వరకు తిరిగి మ.2.37 నుంచి 3.21 వరకు

## బేటీ బచావో, బేటీ పఢావో పథకానికి

# పదేళ్లు

- ఆడపిల్లల లింగ నిష్పత్తి, సాధికారతను సాధించడమే లక్ష్యం
- గత పదేళ్ల కాలంలో గణనీయమైన పురోగతి సాధించాం
- ప్రజలందరి సహకారం వల్లనే ఇది సాధ్యమైంది : ప్రధాని కృతజ్ఞతలు
- ఉద్వేగభరితంగా ప్రధాని మోడీ ట్వీట్



6 లో



## ఒకే వేదికపై

# ముగ్గురు సీఎంలు

- దావోస్ పర్యటనలో అరుదైన దృశ్యం
- వేదిక పంచుకున్న చంద్రబాబు, రేవంత్ రెడ్డి, దేవేంద్ర ఫడ్నవీస్
- దేశం ఒక యూనిట్‌గా పెట్టుబడులు రాబట్టేలా ప్లాన్
- కేంద్ర వాణిజ్య మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో కార్యక్రమం

వివరాలు-6లో

తమ రాష్ట్రాల్లో పెట్టుబడులే లక్ష్యంగా దావోస్‌లో పర్యటిస్తున్నారు భారత్‌లోని వివిధ రాష్ట్రాలకు చెందిన ముఖ్యమంత్రులు.. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, మహారాష్ట్రలో పెట్టుబడులు ఆకర్షించేందుకు ఆయా రాష్ట్రాల ముఖ్యమంత్రులు దావోస్ వెళ్లి.. వివిధ సంస్థల అధినేతలు, ప్రతినిధులతో సమావేశమై.. తమ రాష్ట్రంలో ఉన్న అవకాశాలు.. తమ ప్రభుత్వం కల్పిస్తున్న మౌలికసదుపాయాలు వివరిస్తూ.. పెట్టుబడులు పెట్టాల్సిందిగా కోరుతున్నారు.


## లాభాల్లో స్టాక్ మార్కెట్లు



- 566 పాయింట్లు లాభపడ్డ సెన్సెక్స్
- 130 పాయింట్లు పెరిగిన నిఫ్టీ
- 3.16 శాతం పెరిగిన ఇన్ఫోసిస్ షేరు విలువ

వివరాలు-5లో

## కేజ్రీవాల్ సర్కారులో భారీ కుంభకోణం



- ఆరోగ్య శాఖలో భారీగా నిధుల దుర్వినియోగం
- కాంగ్రెస్ జాతీయ కోశాధికారి అజయ్ మాకెన్ ఆరోపణలు
- కాగ్ నివేదికలో వెల్లడైందని సంచలన ప్రకటన

వివరాలు-6లో

## మహారాష్ట్రలో ఘోర రైలు ప్రమాదం

- ప్రాణాలు తీసిన పుకార్లు
- పుష్పక్ ఎక్స్ ప్రెస్ రైలులో మంటలు వ్యాపించినట్టు వదంతులు
- పట్టాలు దాటుతుండగా ప్రయాణికులను ఢీకొన్న కర్ణాటక ఎక్స్ ప్రెస్
- 12 మందికి పైగా మృతి పలువురుకి తీవ్రగాయాలు



6 లో

## మణిపూర్ సర్కార్‌కు జెడియు హ్యాండ్ ? అంతలోనే తూచ్


- బీజేపీకి మద్దతు ఉపసంహరిస్తున్నట్లు ప్రకటించిన జేడీయూ నేత
- మణిపూర్ జేడీయూ పార్టీ నేతకు నితీష్ ఉద్వాసన
- బీజేపీ ప్రభుత్వానికి జేడీయూ మద్దతు కొనసాగుతుందని కేంద్ర నాయకత్వం ప్రకటన

## ప్రపంచ స్థాయి ప్రమాణాలతో

# హైదరాబాద్ అభివృద్ధి

- శరవేగంగా అభివృద్ధి చెందుతున్న హైదరాబాద్ నగరం
- నాలుగు కోట్ల మందికి మెరుగైన సౌకర్యాలు
- తెలంగాణ భవిష్యత్తు కోసం ఫ్యూచర్ సిటీ నిర్మిస్తున్నాం
- హైదరాబాద్ నెట్ జీరో సిటీ
- గ్రేటర్‌లో మూడు వేల ఎలక్ట్రిక్ బస్సులు
- దావోస్‌లో వరల్డ్ ఎకనామిక్ ఫోరం కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండస్ట్రీ రౌండ్ టేబుల్ సమావేశం
- తెలంగాణ అభివృద్ధిపై ప్రకటన చేసిన సీఎం రేవంత్ రెడ్డి

దావోస్ లో వరల్డ్ ఎకనమిక్ ఫోరం, కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ, హీరో మోటార్ కార్ప్ సంయుక్తంగా నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ప్రపంచ స్థాయి అత్యున్నత ప్రమాణాలతో హైదరాబాద్ ను అభివృద్ధి చేయాలనే తెలంగాణ ప్రభుత్వ సంకల్పానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు.



3 లో

## రేషన్ కార్డులు నిరంతర ప్రక్రియ



3 లో

- అర్హులందరికీ కార్డులు అందిస్తాం
- గ్రామ సభల్లో అర్హుల ఎంపిక
- గతంలో ఎమ్మెల్యే చెప్పిన వాళ్లకే పథకాలు వచ్చేవి
- బీఆర్ఎస్ నేతలు అనవసరంగా రాద్ధాంతం చేస్తున్నారు
- మంత్రి సీతక్క

## ఆప్ మిడిల్ క్లాస్ మేనిఫెస్టో రిలీజ్



6 లో

- బీజేపీ టార్గెట్‌గా ఏడు డిమాండ్లు
- విడుదల చేసిన అరవింద్ కేజ్రీవాల్
- ఆర్థిక వ్యవస్థకు సిసలైన సూపర్ పవర్ మిడిల్ క్లాస్ అని వ్యాఖ్య

దేశంలోని మధ్యతరగతి ప్రజల శ్రేయస్సు కోసం ఏడు పాయింట్ల మేనిఫెస్టోను ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ బుధవారం విడుదల చేశారు. పన్ను ఉగ్రవాదం వల్ల మధ్యతరగతి ప్రజల బతుకులు చితికిపోయాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## అంతే ఇంతే!



ఈసారి హీరోల ఇళ్లకి వెళితే ఆటోగ్రాఫ్ అడగండి

## ఫిబ్రవరి 2న వరంగల్‌లో బీసీల

# యుద్ధభేరి సభ

- బీసీ రాజకీయ యుద్ధ భేరి కాకతీయ యూనివర్సిటీలో సన్నాహక సమావేశం
- మహాత్మ జ్యోతీ రావు పూలే, అంబేద్కర్ విగ్రహాలకు నివాళులు
- బీసీ సంఘం నాయకులతో సమావేశం
- యుద్ధభేరి సభను జయప్రదం చేయాలి
- తీన్మార్ మల్లన్న వెంటే బీసీ సమాజ్ అధ్యక్షుడు సంగెం సూర్యారావు

ఫిబ్రవరి రెండవ తేదీన వరంగల్‌లో నిర్వహించ తలపెట్టిన బీసీల యుద్ధభేరి బహిరంగ సభను జయప్రదం చేయాలని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పిలుపునిచ్చారు. గత నాలుగు రోజులుగా వరంగల్, హనుమకొండ ప్రాంతాల్లో తీన్మార్ మల్లన్న బీసీల యుద్ధభేరి విజయవంతం కోసం సన్నాక సమావేశాలు నిర్వహిస్తున్నారు.

వివరాలు-6లో



## జీసీసీల హబ్‌గా హైదరాబాద్



3 లో

- టైర్ 2, 3 నగరాలు, పట్టణాలకు విస్తరిస్తాం
- రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖా మంత్రి శ్రీధర్ బాబు

గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ల(జీసీసీ)కు దేశంలోనే హైదరాబాద్ హబ్‌గా మారిందని రాష్ట ఐటీ, పరిశ్రమల శాఖా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పేర్కొన్నారు.

## నిజమైన అర్హులను ఎంపికకు

# గ్రామ సభలు

- మొదటి జాబితాలో పేర్లు రాని వారు ఈ సభల్లో నమోదు చేసుకోవచ్చు
- వాటి ఆధారంగా వెంటనే అర్హులను గుర్తించి పథకాలు ఇస్తాం
- ఇందిరమ్మ ఇండ్లు,రేషన్ కార్డుల మంజూరు నిరంతర ప్రక్రియ
- తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



3 లో

నిజమైన అర్హులను ఎంపిక చేసేందుకే మళ్ళీ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో గ్రామ సభలను నిర్వహిస్తున్నామని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు.



# నిజమైన అర్హులను ఎంపికకు గ్రామ సభలు

● మొదటి జాబితాలో పేర్లు రాని వారు ఈ సభల్లో నమోదు చేసుకోవచ్చు ● వాటి ఆధారంగా వెంటనే అర్హులను గుర్తించి పథకాలు ఇస్తాం ● ఇందిరమ్మ ఇండ్లు,రేషన్కార్డుల మంజూరు నిరంతర ప్రక్రియ ● తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: నిజమైన అర్హులను ఎంపిక చేసేందుకే మళ్ళీ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో గ్రామ సభలను నిర్వహిస్తున్నామని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. బుధవారం నాడు పాలేరు నియోజవర్గంలోని నేలకొండపల్లి మండలంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు.ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన సభలను ఉద్దేశించి మంత్రి పొంగులేటి ప్రసంగించారు.గతంలో జరిగిన గ్రామ సభల్లో దరఖాస్తు ఇచ్చి ప్రస్తుతం ఈ నెల 26 నుంచి అమలు కాబోతున్న నాలుగు పథకాల జాబితాలో పేర్లు రాకపోతే ఎవరూ కూడా అధైర్య పడాల్సిన అవసరం లేదన్నారు. వారి కోసమే మళ్లీ ఈ గ్రామ సభలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.

నాలుగు రోజులు పాటు విడతల వారీగా ఆయా గ్రామాల్లో జరిగే గ్రామ సభల్లో దరఖాస్తు చేసుకునే వారిలో నిజమైన అర్హులు ఉంటే వారికి వెంటనే పథకాలను అందించడం జరుగుతుందన్నారు. రెచ్చగొట్టే మాటలను ఈ ప్రభుత్వం పట్టించుకోదని చిత్తశుద్ధితో పనిచేయడమే ఈ ప్రభుత్వానికి తెలుసన్నారు. అర్హులైన ప్రతి పేదవానికి ఈ ప్రభుత్వంలో న్యాయం జరుగుతుందని హామీ ఇచ్చారు.

## ప్రపంచ స్థాయి ప్రమాణాలతో

# హైదరాబాద్ అభివృద్ధి

● శరవేగంగా అభివృద్ధి చెందుతున్న హైదరాబాద్ నగరం ● నాలుగు కోట్ల మందికి మెరుగైన సౌకర్యాలు ● తెలంగాణ భవిష్యత్తు కోసం ఫ్యూచర్ సిటీ నిర్మిస్తున్నాం ● హైదరాబాద్ నెట్ జీరో సిటీ ● గ్రేటర్‌లో మూడు వేల ఎలక్ట్రిక్ బస్సులు ● దావోస్‌లో వరల్డ్ ఎకనామిక్ ఫోరం కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండస్ట్రీ రౌండ్ టేబుల్ సమావేశం ● తెలంగాణ అభివృద్ధిపై ప్రకటన చేసిన సీఎం రేవంత్ రెడ్డి



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి:దావోస్ లో వరల్డ్ ఎకనమిక్ ఫోరం, కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ, హీరో మోటార్ కార్ప్ సంయుక్తంగా నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ప్రపంచ స్థాయి అత్యున్నత ప్రమాణాలతో హైదరాబాద్ ను అభివృద్ధి చేయాలనే తెలంగాణ ప్రభుత్వ సంకల్పానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. దావోస్ లో వరల్డ్ ఎకనమిక్ ఫోరం, కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ, హీరో మోటార్ కార్ప్ సంయుక్తంగా నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో ముఖ్యమంత్రి మాట్లాడారు. శరవేగంగా అభివృద్ధి చెందుతున్న హైదరాబాద్ ను ప్రపంచంలోనే అత్యంత వేగవంతమైన, పర్యావరణ అనుకూల నగరంగా తీర్చిదిద్దేందుకు అందరూ కలిసి రావాలని అన్నారు. తెలంగాణలో నాలుగు కోట్ల మంది ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందించేందుకు సహకరించాలని అందరినీ ఆహ్వానిస్తున్నాం. తక్కువ ఖర్చుతో ప్రజలు వేగంగా ప్రయాణించాలన్నది మా ప్రభుత్వ ఆకాంక్ష. అందుకు అవసరమైన మౌలిక సదుపాయాలను ప్రభుత్వం సమకూర్చుతుంది. తెలంగాణ భవిష్యత్తు అభివృద్ధి ప్రణాళికలో భాగంగా హైదరాబాద్ లో ఫ్యూచర్ సిటీ నిర్మిస్తున్నాం. పర్యావరణహితంగా హైదరాబాద్ ను నెట్ జీరో సిటీగా తీర్చిదిద్దాలనేది మా అభిమతం. ప్రపంచంలోనే అత్యుత్తమ మొబిలిటీ అవకాశాలు హైదరాబాద్లో ఉండాలని కోరుకుంటున్నాం. ఎలక్ట్రిక్ వెహికిల్స్ పై మేము ప్రత్యేక దృష్టిని సారించాం. ఎలక్ట్రిక్ వాహనాలపై రోడ్ టాక్స్, రిజిస్ట్రేషన్ చార్జీలు రద్దు చేశాం. భారత దేశంలోనే ఈవీ వాహనాలు అత్యధికంగా అమ్ముడుపోయే రాష్ట్రం తెలంగాణ. మొబిలిటీ ఒక్కటే అన్నింటికీ పరిష్కారం కాదు. ఇప్పుడున్న పరిస్థితులను పర్యావరణ అనుకూలంగా మార్చాల్సిన అవసరం ఉంది. అందుకే గ్రేటర్ హైదరాబాద్ సిటీలో ప్రజా రవాణా వ్యవస్థలో 3 వేల ఎలక్ట్రిక్ బస్సులు ప్రవేశపెడుతున్నాం. తెలంగాణ డ్రైపోర్టును నిర్మించి వేర్ హౌజ్ హబ్ గా తీర్చిదిద్దుతున్నాం. రాష్ట్రానికి తీరప్రాంతం లేని లోటును పూడ్చడానికి ఈ డ్రై పోర్టును మచిలీపట్నం పోర్టుకు రోడ్డు, రైల్వే మార్గాలతో అనుసంధానం చేస్తాం. నగరాల అభివృద్ధికి, వాటి భవిష్యత్తుకు అర్బన్ మొబిలిటీ భవిష్యత్తుకు పునాది. తక్కువ ఖర్చు, తక్కువ సమయంలో చేరుకునే రవాణా సదుపాయాలున్న నగరాలే ఎక్కువ కాలం మనగలుగుతాయి. హైదరాబాద్ నగరంలో 1.2 కోట్లకు పైగా జనాభా ఉంది. దాదాపు 100 కిలోమీటర్లకు పైగా కొత్తగా మెట్రో లైన్లను నిర్మిస్తున్నాం. ఇప్పుడున్న దానికంటే ఇది రెండింతలు ఎక్కువ. నేను నా బృందంతో కలిసి జ్యూరిచ్ నుంచి దావోస్ కు రైలులో ప్రయాణించాం. అదొక అందమైన అనుభూతిని కలిగించే ప్రయాణం. ప్రస్తుతం హైదరాబాద్ చుట్టూ 160 కి.మీ మేరకు ఔటర్ రింగ్ రోడ్డు ఉంది. ఔటర్ రింగ్ రోడ్డు వెలుపల 360 కిలోమీటర్ల ప్రాంతీయ రింగ్ రోడ్డును నిర్మిస్తున్నాం. ఆ రెండు రింగ్ రోడ్లను కలుపుతూ రేడియల్ రోడ్లు కూడా నిర్మిస్తాం. రింగ్ రోడ్లకు అనుబంధంగా రింగ్ రైల్వే లైను నిర్మించాలనే ఆలోచనలున్నాయి. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో అర్బన్ మొబిలిటీపై నా అభిప్రాయాలను పంచుకునే అవకాశం ఇచ్చినందుకు వరల్డ్ ఎకనమిక్ ఫోరం, కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ, హీరో మోటార్ కార్ప్ కు కృతజ్ఞతలు.

## అర్హులందరికీ పథకాలు

# ఎవరూ కంగారు పడొద్దు



తెలంగాణ బ్యూరో్ప్రతినిధిః అర్హులందరికీ రేషన్ కార్డులు ఇస్తామని, ఎవ్వరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి భరోసా ఇచ్చారు. పేదలందరికీ కార్డులు ఇస్తామని, ప్రతిపక్షాలు ఆరోపించినట్లు ఎవ్వరూ భయపడొద్దని మంత్రి చెప్పారు. కరీంనగర్ జిల్లా మానకొండూరు గ్రామసభలో ఉత్తమ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజాపాలన దరఖాస్తులు అన్నీ పరిశీలిస్తున్నామని చెప్పారు. ఈరోజు దరఖాస్తు ఇచ్చినా రేషన్ కార్డు ఇస్తామని మంత్రి చెప్పుకొచ్చారు. పదేళ్లపాటు రేషన్ కార్డులు ఇవ్వకుండా బీఆర్ఎస్ ప్రభుత్వం పేదలను మోసం చేసిం దని ఆయన మండిపడ్డారు. కాగా, తెలంగాణ వ్యాప్తంగా జనవరి 21 నుంచి గ్రామ సభలు ప్రారంభమయ్యాయి. గ్రామసభల్లో కొత్త రేషన్ కార్డుల కోసం ప్రజలు భారీగా దరఖాస్తులు చేసుకుంటున్నారు. ఈనెల 24 వరకూ దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించడంతో పెద్దఎత్తున అప్లికేషన్లు వస్తున్నాయి. కాగా, ఈనెల 26న నుంచి అర్హులకు రేషన్ కార్డులను కాంగ్రెస్ ప్రభుత్వం జారీ చేయనుంది. గతేడాది డిసెంబర్లో తెలంగాణ ప్రభుత్వం కులగణన సర్వే చేసింది. ఈ సర్వేలో చాలామంది తమకు రేషన్ కార్డులు లేవని ఎన్యూమరేటర్లకు తెలిపారు. ఈ విషయాన్ని ఎన్యూమరేటర్లు పైఅధికారులకు చెప్పారు. అయితే తొలుత అంతా కులగణన సర్వే ఆధారంగా కొత్త రేషన్ కార్డులు ఇస్తారని భావించారు. కానీ గ్రామసభలు పెట్టి నూతన కార్డులు ఇస్తామని మంత్రులు ప్రకటించారు. ఈ మేరకు దరఖాస్తులు వెల్లువలా వస్తున్నాయి.



# జీసీసీల హబ్‌గా హైదరాబాద్

● టైర్ 2, 3 నగరాలు, పట్టణాలకు విస్తరిస్తాం ● రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖా మంత్రి శ్రీధర్ బాబు

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ల(జీసీసీ)కు దేశంలోనే హైదరాబాద్ హబ్ గా మారిందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పేర్కొన్నారు. దావోస్ లో బుధవారం సీఐఐ, పీడబ్ల్యూసీ ఆధ్వర్యంలో జరిగిన బ్రేక్ ఫాస్ట్ ఇంటరాక్షన్ లో 'డ్రైవింగ్ ఇన్నోవేషన్ అండ్ టాలెంట్: ఇండియాస్ స్ట్రాటెజిక్ అడ్వాంటేజస్ ఇన్ జీసీసీ అనే అంశంపై ఆయన కీలకోపన్యాసం చేశారు. హైదరాబాద్ లో ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు, నైపుణ్య మానవ వనరులు, ఆవిష్కరణలకు అనువైన వాతావరణం అందుబాటులో6 ఉన్నాయి. ప్రపంచ స్థాయి జీవన ప్రమాణాలున్నాయి. పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చే వారికి సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం అన్ని రకాలుగా ప్రోత్సాహం అందిస్తుంది. అందుకే ఇప్పటికే పలు ప్రముఖ సంస్థలు తమ జీసీసీలను ఇక్కడ నెలకొల్పాయి. మరికొన్ని ప్రారంభించేందుకు సన్నద్ధమవుతున్నాయి అని ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు వివరించారు. కేవలం జీసీసీల ఏర్పాటుకు సహకరించడమే కాదు. వాటిని మరింత వృద్ధి పథంలోకి తీసుకెళ్లేలా మా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. అందుకోసమే ఏఐ, బ్లాక్ చెయిన్, సైబర్ సెక్యూరిటీ, డిజిటల్ హెల్త్ తదితర అత్యాధునిక సాంకేతికతలపై దృష్టి సారించాం అని తెలిపారు. జీసీసీలను కేవలం హైదరాబాద్ కే పరిమితం చేయం. తెలంగాణలోని టైర్ 2, టైర్ 3 నగరాలు, పట్టణాలకు విస్తరించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నాం. సాంకేతిక ఫలాలను మారుమూల పల్లెల్లో ఉన్న చివరి వ్యక్తి వరకు చేర్చడం మా లక్ష్యం అని అన్నారు. పరిశ్రమల ఏర్పాటుకు మౌలిక సదుపాయాలతో పాటు నైపుణ్యమున్న మానవ వనరులు కీలకం. అందుకే రాబోయే రోజుల్లో నైపుణ్య మానవ వనరులకు కేరాఫ్ అడ్రస్ గా తెలంగాణను నిలిపేందుకు అనేక చర్యలు తీసుకున్నాం. యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ, బీఎఫ్ ఎస్ ఐ కన్సార్టియం, సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్ కేంద్రాలు, అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లను ఏర్పాటు చేసి.. పరిశ్రమలు, విద్యా సంస్థల మధ్య ఏర్పడిన అంతరాన్నితగ్గించేందుకు కృషి చేస్తున్నాం అని వివరించారు.

## 28న నల్గొండలో బీఆర్ఎస్ రైతు మహా ధర్నా

● అనుమతి ఇవ్వని పోలీసులు ● కోర్టుకు వెళ్లిన బీఆర్ఎస్ నేతలు ● 28న రైతు మహా ధర్నాకు అనుమతి

తెలంగాణ బ్యూరో్ప్రతినిధిః ఈ నెల 28న నల్గొండలో బీఆర్ఎస్ రైతు మహా ధర్నా నిర్వహించనుంది. అయితే.. ఈ నెల 21న నల్గొండలో రైతు మహా ధర్నాకు బీఆర్ఎస్ పిలుపునివ్వగా.. పోలీసులు అనుమతి ఇవ్వలేదు. ధర్నాకు అనుమతి నిరాకరణ అంశంపై బీఆర్ఎస్ పార్టీ పెద్దలతో చర్చించారు. అనుమతి నిరాకరణపై బీఆర్ఎస్ నేతలు సోమవారం(20వ తేదీ)న హైకోర్టును ఆశ్రయించారు. దీంతో ధర్మాసనం ఈరోజు.. ధర్నాకు షరతులతో కూడిన అనుమతినిచ్చింది. ఈ నెల 28న రైతు మహా ధర్నా ఏర్పాట్లకు సంబంధించి బీఆర్ఎస్ నిమగ్నమైంది. నల్గొండ టౌన్లోని క్లాక్ టవర్లో ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు మహా ధర్నా చేపట్టనున్నారు. నల్గొండ టౌన్లో జరిగే బీఆర్ఎస్ రైతు మహా ధర్నాకు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హాజరుకానున్నారు. కాగా.. రైతు భరోసా రూ.15 వేలు ఇవ్వాలనే డిమాండ్తో బీఆర్ఎస్ మహా ధర్నా నిర్వహిస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా మభ్యపెడుతోందని బీఆర్ఎస్ ఆరోపిస్తూ మహా ధర్నా తలపెట్టింది.

# రేషన్ కార్డులు నిరంతర ప్రక్రియ

● అర్హులందరికీ కార్డులు అందిస్తాం ● గ్రామ సభల్లో అర్హుల ఎంపిక ● గతంలో ఎమ్మెల్యే చెప్పిన వాళ్లకే పథకాలు వచ్చేవి ● బీఆర్ఎస్ నేతలు అనవసరంగా రాద్ధాంతం చేస్తున్నారు ● మంత్రి సీతక్క




తెలంగాణ బ్యూరో్ప్రతినిధిః కొత్త రేషన్ కార్డులు దరఖాస్తు చేసుకునేందుకు మంగళవారంనుంచి రాష్ట్ర వ్యాప్తంగా గ్రామసభలు ప్రారంభమైన విషయం తెలిసిందే. అయితే గ్రామసభల్లో లబ్దిదారులు ఆందోళనకు దిగారంటూ వస్తున్న వార్తలపై మంత్రి సీతక్క స్పందించారు. బుధవారం మీడియాతో నిర్వహించిన చిట్చాట్లో మంత్రి మాట్లాడుతూ.. నిన్న మొత్తం 3410 గ్రామాల్లో గ్రామసభలు జరిగాయని.. కేవలం 142 గ్రామాల్లోని ఆందోళనలు జరిగాయని స్వయంగా బీఆర్ఎస్ పత్రికలోనే చెప్పారన్నారు. అంటే కేవలం నాలుగు శాతం గ్రామాల్లోనే కొంత గొడవ జరిగింది.. అది కూడా టీఆర్ఎస్ వాళ్ళు ఉద్దేశపూర్వకంగా చేశారని ఆరోపించారు. అంటే 96 శాతం గ్రామాల్లో ప్రశాంత వాతావరణంలో గ్రామసభలు జరిగినట్టు స్పష్టమవుతుందన్నారు. పదేళ్ల తర్వాత గ్రామ సభలు కాబట్టి ప్రజలు సంతోషంగా ఉన్నారని.. గ్రామ సభల్లోనే అర్హులని గుర్తిస్తున్నామని తెలిపారు. గతంలో ఎమ్మెల్యేలు చెప్పిన వాళ్ళకే పథకాలు వచ్చేవని విమర్శించారు. ఫామ్ హౌస్లో, ఎమ్మెల్యేలు ఇండ్లలో కూర్చొని లబ్ధిదారులను ఎంపిక చేశారని.. కానీ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో గ్రామ సభల్లోనే ప్రజల సమక్షంలో లబ్ధిదారుల ఎంపిక జరుగుతుందని తెలిపారు. ప్రజాస్వామ్యబద్ధంగా లబ్ధిదారులను గుర్తిస్తుంటే కావాలని టీఆర్ఎస్ రాద్ధాంతం చేస్తోందని మండిపడ్డారు. బీఆర్ఎస్ హయాంలో ఓట్లప్పుడే పథకాలు అరకొరగా ఇచ్చేవారన్నారు. కానీ ప్రజా అవసరాలు, ఆర్థిక వనరులను బట్టి పథకాలను అమలు చేస్తున్నామని వెల్లడించారు. పదేళ్లుగా రేషన్ కార్డులు ఇవ్వలేదని.. అందుకే ఉద్దేశపూర్వకంగా బీఆర్ఎస్ గొడవలు చేస్తోందని ఆరోపించారు. కేసీఆర్, కేటీఆర్ మాటలు నమ్మి కొందరు ఆర్థిక సామాజిక రాజకీయ కుల సమగ్ర ఇంటిటి సర్వేలో పాల్గొనలేదని.. ఇప్పుడు వాళ్ళకి పథకాలు రావనే ఆందోళన ఉందన్నారు. ఏ ఒక్క అర్హుడు నష్టపోకుండా ప్రజాపాలన దరఖాస్తులు తీసుకున్నామని స్పష్టం చేశారు. గ్రామ సభల్లో కూడా దరఖాస్తులు తీసుకుంటున్నామన్నారు. బీఆర్ఎస్ చేత కానితనం వల్లే సమస్యలు వస్తున్నాయన్నారు. పది సంవత్సరాల్లో అన్నీ సాఫీగా చేస్తే ఇన్ని సమస్యలు ఎందుకు అని ప్రశ్నించారు. వందల ఎకరాలు ఉన్న భూస్వాములకు రైతుబంధు ఇచ్చారని.. కానీ రెక్కల కష్టాన్ని నమ్ముకున్న కూలీలకు ఎలాంటి సహాయం చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని.. అర్హులందరికీ రేషన్ కార్డులు, ఇతర పథకాలు ఇస్తామని స్పష్టం చేశారు. టీఆర్ఎస్ హయాంలో అద్భుతాలు ఏమి జరగలేదన్నారు. బెలూన్ లాగా తెలంగాణ ఆర్థిక వ్యవస్థ ఒకే సారి అమాంతంపైకి రాలేదన్నారు. టీఆర్ఎస్ పాలనకు ముందు కాంగ్రెస్ హయాంలో తెలంగాణ ప్రాంతం అభివృద్ధి చెందలేదా అని ప్రశ్నించారు. ప్రభుత్వ రంగ సంస్థలు ఏర్పాటు చేసి , ప్రైవేట్ కంపెనీలను ప్రోత్సహించి.. తెలంగాణ ప్రాంత అభివృద్ధికి కాంగ్రెస్ బాటలు వేసిందని చెప్పుకొచ్చారు. మంచిని తమ ఖాతాల్లో, చెడును మంది ఖాతాల్లో వేయడం టీఆర్ఎస్కు అలవాటు అంటూ మంత్రి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు.సీఎం వచ్చాక బీసీ కమిషన్ రిపోర్ట్ ఆమోదం అవుతుందని.. రిపోర్ట్ దాదావుగా పూర్తి అయిందని తెలిపారు. సర్పంచ్ ఎన్నికలు త్వరగా నిర్వహిస్తామన్నారు. కేంద్రం నుంచి నిధులు ఆగిపోయాయని తెలిపారు. స్కీమ్లకు అప్లికేషన్లు నిరంతర ప్రక్రియ అని స్పష్టం చేశారు. పాలన చేత గాదు అని తమ మీద విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. ఉమ్మడి రాష్ట్రంలో, కేంద్రంలో కాంగ్రెస్ పాలించ లేదా అని ప్రశ్నించారు. పదవులు మీద ఉన్న ఆకాంక్ష.. ప్రజల మీద బీఆర్ఎస్కు లేదన్నారు. కేటీఆర్ అందరికి రైతు బంధు ఇవ్వాలని అంటున్నారని.. 500 ఎకరాలు ఉన్నోళ్లకు రైతుబంధు ఇవొద్దని తమ ప్రభుత్వం అనుకుంటుందన్నారు. గ్రామ సభలో ప్రదర్శించే జాబితా మీద ప్రజల అభిప్రాయాలు తీసుకుని లబ్ధిదారుల ఎంపిక జరుగుతుందని తెలిపారు. నిజమైన పేద వారికి పథకాలు అందాలని.. అర్హులలో పార్టీలు చూడటం లేదన్నారు. చాలా కాలం నుంచి రేషన్ కార్డులు లేవని.. అందుకే ప్రజల్లో కొంత ఆందోళన కనిపిస్తోందని అన్నారు. అర్హులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని.. సంక్షేమ పథకాలు నిరంతర ప్రక్రియ అని.. అర్హులందరికీ అందే వరకు కొనసాగుతూనే ఉంటాయని మంత్రి సీతక్క మరోసారి స్పష్టం చేశారు.

## కేసీఆర్‌ను సీఎంను చేసుకునే దాకా

# పోరాడుదాం



తెలంగాణ బ్యూరో్ప్రతినిధిః సత్తుపల్లి మున్సిపాలిటీ బీఆర్ఎస్ నేతలతో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత సంవత్సర కాలంగా కాంగ్రెస్ ప్రభుత్వ తీరును దగ్గర నుంచి గమనిస్తున్నాం.. కాంగ్రెస్ ప్రభుత్వ పాలన తీరు ఏమిటో నిన్నటి గ్రామసభలను చూస్తే తెలుస్తుందని అన్నారు. ప్రజలే స్వచ్ఛందంగా ముందుకు వచ్చి గ్రామ సభల్లో ప్రభుత్వాన్ని గ్యారంటీలపై నిలదీస్తున్నారని తెలిపారు. సత్తుపల్లిలో మళ్ళీ ఎగిరేది గులాబీ జెండానేనని కేటీఆర్ పేర్కొన్నారు. మళ్ళీ కేసీఆర్ను సీఎంను చేసుకునే దాకా విశ్రమించకుండా పోరాడుదాం అని తెలిపారు. ఉమ్మడి ఖమ్మంలో మళ్ళీ బీఆర్ఎస్ విజయకేతనం ఎగురవేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. సత్తుపల్లి మున్సిపల్ కౌన్సిలర్లు 23 మంది బీఆర్ఎస్ నుంచి గెలిస్తే 17 మంది ఇంకా పార్టీలోనే కొనసాగుతుండటం పార్టీ పట్ల వారికున్న విధేయతకు నిదర్శనం అని కేటీఆర్ అన్నారు. మరోవైపు.. రైతుల సమస్యలపై అధ్యయన కమిటీ వేశాం.. రానున్న రోజుల్లో ప్రజావ్యతిరేక ప్రభుత్వంపై మరింత గట్టిగా పోరాడదామని పిలుపునిచ్చారు. త్వరలోనే సత్తుపల్లి నేతలతో కేసీఆర్ సమావేశమవుతారని కేటీఆర్ తెలిపారు.




## తెలంగాణ హైకోర్టుకు నలుగురు అదనపు న్యాయమూర్తులు..

తెలంగాణ బ్యూరో్ప్రతినిధిః తెలంగాణ హైకోర్టుకు నలుగురు అదనపు న్యాయమూర్తులు నియామకం కానున్నారు. అదనపు న్యాయమూ ర్తులను నియమిస్తూ రాష్ట్రపతి ఉత్తర్వులు జారీ చేశారు. జస్టిస్ తిరుమల దేవి వచ్చే ఏడాది జూన్ 1 వరకు అదనపు న్యాయమూర్తిగా కొనసా గుతారని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

అలాగే.. జస్టిస్ రేణుకా యార, జస్టిస్ నర్సింగ్రావు నందికొండ, జస్టిస్ మధు సూధన్ రావులు తెలంగాణ హైకోర్టు అదనపు న్యాయమూర్తులుగా రెండేళ్ల పాటు కొనసాగుతారని ఉత్తర్వుల్లో తెలిపారు.

నలుగురు అదనపు న్యాయమూర్తులు శుక్రవారం బాధ్య తలు తీసుకునే అవకాశం ఉంది.

కాగా.. తాజాగా తెలంగాణ హైకోర్ట్ చీఫ్ జస్టిస్గా జస్టిస్ సుజోయ్ పాల్ను నియ మిస్తూ రాష్ట్రపతి ఉత్తర్వులు వెలువరించిన సంగతి తెలిసిందే.

## 50 ఏళ్ళ విప్లవ విద్యార్థి ఉద్యమ ప్రస్థానం

# సదస్సుకు తరలిరండి



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: 50 ఏళ్ళుగా తెలుగునేలపై సాగుతున్న విప్లవ విద్యార్థి ఉద్యమం సమాజంలో అనేక మార్పులు తీసుకవచ్చిందని పౌరహక్కుల నాయకుడు ప్రొఫెసర్ హరగోపాల్ అన్నారు. '50 ఏళ్ళ విప్లవ విద్యార్థి ఉద్యమ ప్రస్థానం' పై ఫిబ్రవరి 20, 21 తేదీల్లో హైదరాబాద్ లోని సుందరయ్య విజాన కేంద్రంలో జరగనున్న సదస్సు నేపథ్యంలో ఈ రోజు సోమాజీ గూడా ప్రెస్ క్లబ్‌లో జరిగిన మీడియా సమావేశంలో హరగోపాల్ మాట్లాడారు. అనేక త్యాగాలతో సాగిన విప్లవ విద్యార్థి ఉద్యమం గురించి నేటి తరానికి తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. విప్లవ విద్యార్థి ఉద్యమం ఒక్క విద్యా వ్యవస్థలోనే కాకుండా సమాజంలోని ప్రతీ వ్యవస్థపై ప్రభావం చూపిందన్నారు. నాటి విద్యార్థులు ప్రతి క్షణం సమాజ మార్పుకోసం ఆలోచించారని, అందుకోసమే కృషి చేశారని హరగోపాల్ తెలిపారు. ఈ సమావేశంలో ప్రసంగించిన తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు అధ్యక్షుడు విరాహత్ మాట్లాడుతూ విద్యార్థులు సమాజం పట్ల బాధ్యతతో ఉండాల్సిన అవసరాన్ని విప్లవ విద్యార్థి ఉద్యమం నిరూపించిందని, సమాజంలోని అన్ని వర్గాల కోసం విప్లవ విద్యార్థులు పోరాడుతున్నారని ఆయన అన్నారు..

ఫిబ్రవరి 20, 21 వ తేదీల్లో హైదరాబాద్ సుందరయ్య విజాన కేంద్రంలో జరగనున్న సదస్సును విజయవంత చేయాలని ఈ సమావేశం విద్యార్థులకు పిలివునిచ్చింది. ఈ మీడియా సమావేశంలో పౌరహక్కుల నేత ప్రొఫెసర్ హరగోపాల్, టీయూ డబ్ల్యూ జే అధ్యక్షుడు విరాహత్ లతో పాటు రచయిత అర్విణి రాజేంధ్ర ప్రసాద్, సామాజిక కార్యకర్త సజయ, పూర్వ విప్లవ విద్యార్థులు డాక్టర్ శ్రీనివాస్, సాంభమూర్తి, అనల, ఝాన్సీ, మల్లారెడ్డి, రవి నర్ల, ఎంపీ రమణ పాల్గొన్నారు.

# ఆర్టీసీ డిపోల ప్రైవేటీకరణ అవాస్తవం

● డిపోల కార్యకాలపాలన్నీ ఆర్టీసీ ఆధీనంలోనే ● డిపోల ప్రైవేటీకరణ దుష్ప్రచారాన్ని ఖండించిన టీజీఎస్ఆర్టీసీ



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: ఎలక్ట్రిక్ బస్సుల పేరిట ఆర్టీసీ డిపోల ప్రైవేటీకరణ ప్రయత్నాలంటూ జరుగుతున్న ప్రచారాన్ని టీజీఎస్ఆర్టీసీ యాజమాన్యం తీవ్రంగా ఖండించింది. ఈ ప్రచారంలో ఏమాత్రం వాస్తవం లేదని స్పష్టం చేసింది. రాష్ట్రంలోని ఆర్టీసీ డిపోలు ప్రైవేట్ సంస్థల పరిధిలోకి వెళ్లిపోతున్నాయనే దుష్ప్రచారం పూర్తి అవాస్తవమని పేర్కొంది. ఎలక్ట్రిక్ బస్సుల మెయిన్టనెన్స్, చార్జింగ్ మినహా ఆపరేషన్స్ అంతా టీజీఎస్ఆర్టీసీ ఆధ్వర్యంలోనే జరుగుతుందని స్పష్టం చేసింది. కేంద్ర ప్రభుత్వ ఈవీ పాలసీ ప్రకారమే పర్యావరణహితమైన ఎలక్ట్రిక్ బస్సులను ప్రజలకు సంస్థ అందుబాటులోకి తీసుకువస్తోందని పేర్కొంది. డిపోల్లో ఎలక్ట్రిక్ బస్సులతో సహా అన్ని బస్సుల ఆపరేషన్స్ నిర్వహణ పూర్తిగా టీజీఎస్ఆర్టీసీ ఆధ్వర్యంలోనే జరుగుతుందని, అందులో ఎలాంటి అనుమానాలు అవసరం లేదని వెల్లడించింది. కేంద్ర ప్రభుత్వ ఈవీ పాలసీ ప్రకారం హైదరాబాద్ తో సహా వరంగల్, కరీంనగర్, నిజామాబాద్, నల్లగొండ, సూర్యాపేట, తదితర ప్రాంతాల్లో ఎలక్ట్రిక్ బస్సులను అందుబాటులోకి తీసుకురావడం జరుగుతోంది. జిల్లా కేంద్రాల నుంచి హైదరాబాద్ రూట్లలో ఎక్కువగా ఎలక్ట్రిక్ బస్సులను సంస్థ తిప్పుతోంది. కేంద్రప్రభుత్వ ఫాస్టర్ అడాప్షన్ అండ్ మ్యానుఫాక్చరింగ్ ఆఫ్ ఎలక్ట్రిక్ వెహికిల్స్(ఫేమ్)-1 స్కీమ్లో భాగంగా 2019 మార్చిలో 40 ఎలక్ట్రిక్ ఏసీ బస్సులను గ్రాస్ కాస్ట్ కాంట్రాక్ట్(జీసీసీ) పద్ధతిన ప్రవేశపెట్టడం జరిగింది. పుష్పక్ పేరుతో హైదరాబాద్ ఎయిర్పోర్ట్ మార్గంలో ఈ బస్సులను సంస్థ నడుపుతోంది. ఆ బస్సుల మెయిన్టనెన్స్, చార్జింగ్ మినహా ఆపరేషన్స్ అంతా టీజీఎస్ఆర్టీసీ ఆధ్వర్యంలోనే జరుగుతోంది. 2023 మార్చిలో కేంద్ర ప్రభుత్వ నేషనల్ ఎలక్ట్రిక్ బస్ ప్రోగ్రాం(ఎన్ఈబీపీ) కింద 550 ఇంటర్ సిటీ ఎలక్ట్రిక్ బస్సులకు మరియు 500 సిటీ బస్సులకు సొంత టెండర్ ద్వారా ఆర్డర్ ఇవ్వడం ఇవ్వడం జరిగింది. వాటిలో 170 సిటీ, 183 జిల్లాల బస్సులు ఇప్పటికే అందుబాటులోకి వచ్చాయి. ప్రైవేట్ సంస్థల జాప్యం వల్ల మిగతా ఎలక్ట్రిక్ బస్సులు రావడంలో ఆలస్యం జరుగుతోంది. మిగిలిన బస్సులు ఈ ఏడాది మే వరకు సంస్థకు అందజేస్తామని ప్రైవేట్ సంస్థలు పేర్కొన్నాయి. ప్రస్తుతం గ్రేటర్ హైదరాబాద్ లోని ఆరు డిపోలతో పాటు వరంగల్-2, కరీంనగర్-2, నిజామాబాద్-2 డిపోల్లో ఈ ఎలక్ట్రిక్ బస్సులు నడుస్తున్నాయి. ఎలక్ట్రిక్ బస్సుల వినియోగంలో దేశవ్యాప్తంగా అవలంభిస్తోన్న ఈవీ పాలసీనే 2019 నుంచి టీజీఎస్ఆర్టీసీ అమలు చేస్తోంది. ఎలక్ట్రిక్ బస్సులను నేరుగా కొనాలంటే వ్యయంతో కూడుకున్న పని. ఈ నేపథ్యంలోనే కేంద్ర ప్రభుత్వ ఈవీ పాలసీ మేరకు గ్రాస్ కాస్ట్ కాంట్రాక్ట్(జీసీసీ) పద్ధతిన అంటే బస్సు తిరిగే కిలోమీటర్ల ప్రకారం కంపెనీలకు చెల్లింపులు చేయడం జరుగుతుంది. ప్రతి డిపో పరిధిలో రూరల్, అర్బన్, తదితర భిన్నమైన రూట్లు ఉంటాయి. ఎలక్ట్రిక్ బస్సులను అన్ని రూట్లలో తిప్పడం సాధ్యపడదు. ఎలక్ట్రిక్ బస్సులు తిరిగే కిలోమీటర్ల సామర్థ్యాన్ని బట్టి రూట్లను సంస్థ గుర్తిస్తుంది. ప్రతి డిపోలోనూ ఎలక్ట్రిక్, డీజిల్ మిశ్రమం ఉంటుంది. ప్రైవేట్ అద్దె బస్సుల మాదిరిగానే ఎలక్ట్రిక్ బస్సులన్నీ టీజీఎస్ఆర్టీసీ ఆధ్వర్యంలోనే నడుస్తాయి. ఆ బస్సుల ద్వారా వచ్చే టికెట్ ఆదాయం నేరుగా సంస్థకే వస్తోంది. ఒప్పందం ప్రకారం తిరిగిన కిలోమీటర్ల లెక్కన కంపెనీలకు నగదును చెల్లిస్తుంది.

సంస్థలో కొత్త బస్సుల కొనుగోలు జరగడం లేదనడంలో వాస్తవం లేదు. ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇప్పటివరకు 2500 కొత్త బస్సులను ప్రజలకు సంస్థ అందుబాటులోకి తెచ్చింది. ఆర్టీసీలో కొత్త ఉద్యోగాల భర్తీ ప్రక్రియ చేపట్టడం లేదనడం అవాస్తవం. సంస్థలో ఖాళీగా ఉన్న 3038 పోస్టుల భర్తీకి రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే అనుమతి ఇచ్చింది. అందులో అధికంగా 2 వేల డ్రైవర్ పోస్టులున్నాయి. పోలీస్ నియామక మండలి, టీజీపీఎస్సీ, తదితర సంస్థల ద్వారా వాటి నియామక ప్రక్రియ కొనసాగుతోంది.ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనంపై అప్పటి రాష్ట్ర ప్రభుత్వం ఉన్నతాధికారులతో ఒక కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. ఆ కమిటీ తన నివేదికను ఇంకా రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించవలిసి ఉంది.కేంద్ర ప్రభుత్వ ఈవీ పాలసీ ప్రకారమే డిపోల్లో ఎలక్ట్రిక్ బస్సులతో సహా అన్ని బస్సుల ఆపరేషన్స్ నిర్వహణ పూర్తిగా టీజీఎస్ఆర్టీసీ ఆధ్వర్యంలోనే జరుగుతుందని, ప్రైవేట్ సంస్థలకు డిపోలను అప్పగించే ప్రసక్తే లేదని మరోసారి టీజీఎస్ఆర్టీసీ యాజమాన్యం స్పష్టం చేస్తోంది. ఎలక్ట్రిక్ బస్సుల పేరిట ఆర్టీసీ డిపోల ప్రైవేటీకరణ ప్రయత్నాలంటూ కొందరు ఉద్దేశపూర్వకంగా చేస్తోన్న ఈ ప్రచారాన్ని నమ్మొద్దని సిబ్బందికి, ప్రజలకు సంస్థ విజ్ఞప్తి చేస్తోంది.

సూర్య

హైదరాబాద్
గురువారం
23 జనవరి 2025

4

# సంపాదకీయం

editpage@suryaa.com


*గత 15 నెలలుగా భీకరంగా సాగుతున్న హమాస్, ఇజ్రాయెల్ పోరు ఖతర్, ఈజిప్ట్ ల సహాయ సహకారాలతో ముగియనున్నది. ఇందుకు ఖతర్ దేశాన్ని అభినందించాల్సిందే. కాల్పుల విరమణ అనేది ఓ శాంతి ప్రక్రియ. ముందు నుంచి ఇరువైపులా బంధీల విడుదలే ఓ అవరోధంగా ఉండింది. ఖతర్ చేసిన కృషి ఫలితంగా ఇరువైపులా బంధీల విడుదలకు మార్గం సుగమమైంది. ఇజ్రాయెల్ కాల్పుల లో దాదాపు 46 వేలకు మంది పైగా హతమైయ్యారు. వీరిలో చిన్నారులు, మహిళలే ఎక్కువ మంది అంటే ఆశ్చర్యం కలిగిస్తుంది. గాజ పూర్తిగా బస్మీపటలం అయింది. ఎక్కడ చూసినా శిదిల శఖలాలే దర్శనమిస్తున్నాయి. అన్నార్తుల ఆకలి కేకలు మాములే. వాటిని చూడలేక ఖతర్ ముందడుగు వేసింది. పలు ధపాలుగా చర్చించి శాంతికి బీజం వేసింది. ఇప్పుడు రెండు కూడా అంటే అటు హమాస్ చెరలో ఉన్న వారిని ఇటు ఇజ్రాయెల్ చెరలో ఉన్న వారిని విడుదల చేయాలి. ఈ దిశలో రెండు కూడా నిబద్ధత చూపాలి. ఇప్పటికే అనుకోని నష్టం జరిగిన దరిమిళ శాంతి మంత్రం ఫలించింది. ఒక ప్రక్క బైడెన్ దీనికి సహకారం అందించిన, ట్రంప్ ప్రకటన గాజా ను బేంబేలెత్తించింది. ఇక కొద్ది రోజులలో ట్రంప్ అధికారం స్వీకరిస్తున్న నేపథ్యంలో కాల్పుల విరమణ జరగటం ముదావహం. హమాస్,*

## ఇక రష్యా, ఉక్రైన్ వంతు

*ఇజ్రాయెల్ శాంతి కి ఒప్పందం కుదుర్చుకున్నాయి. మరి రష్యా, ఉక్రైన్ దేశాలు పరస్పర దాడులతో యుద్ధాన్ని మరో కోణం లోకి తీసుకెళ్లాయి. వీటికి అంతం ఎప్పుడో, ఖతర్ మాదిరి రెండు దేశాలను సమన్వయం చేయాలి అంటే ఏ దేశం ముందుకు వస్తుందో అని విశ్వం ఎదురు చూస్తోంది. అటు జెలెన్ స్కి, ఇటు పుతిన్ మంకు పట్టు వీడటం లేదు. రష్యా కొత్తగా పోలెండ్ సమీపంలో దాడులు చేస్తుండటం తో 'నాటో 'అప్రమత్తమైంది. రష్యా క్షపణులు, డ్రోన్లను కూల్చి వేశామని ఉక్రైన్ ప్రకటిస్తున్నరష్యా బెదరడం లేదు. బ్రిటన్, అమెరికా సరఫరా చేసిన వాటితో ఉక్రైన్ రష్యా పై దాడి చేసింది. ఈ దాడులకు రష్యా లోని కెమికల్ ఫ్యాక్టరీ లు తీవ్రంగా దెబ్బ తిన్నాయి. అంతటితో ఆగక ఉక్రైన్, రష్యా క్షిపణులను, డ్రోన్లను కూల్చి వేశామని ప్రకటించింది. ఇలా దాడి ప్రతి దాడులతో అశాంతి రాజేసుకుంటుంది. ఇక శాంతికి మార్గం ఎక్కడ అనే ప్రశ్న తలెత్తు తుంది. రష్యా, భారత్ కు అత్యంత మిత్ర దేశం కనుక శాంతికి భారత్ ముందుకు రావాలి. ఇక కొద్ది రోజులలో అధికారం చేపట్టే ట్రంప్ కూడా ముందు రష్యా, ఉక్రైన్ దేశాల మధ్య శాంతికి దృష్టి పెట్టాలి. బహుశా ట్రంప్ ఆలోచన కూడా ఈ విధంగానే ఉండవచ్చు. లేకపోతే మోదీ, ట్రంప్ కలసి రెండు దేశాలను శాంతి చర్చలకు పిలుస్తే ఫలితం ఉంటుంది. అందుకు న్యూ ఢిల్లీ వేదిక అయితే బాగుంటుంది. అయితే ట్రంప్ మధ్యవర్తిత్వం పుతిన్ ఒప్పుకుంటాడా అనేది సందేహంగా ఉంది. పుతిన్ ను ఒప్పించే బాధ్యత భారత్ తీసుకోవాలి. అమెరికా మాట ఏలాగూ జెలెన్ స్కి వింటాడు కనుక శాంతి చర్చలకు ముందడుగు పడవచ్చు. ఇక్కడ ఖతర్ దేశాన్ని ఆదర్శ0గా తీసుకోవాలి. భారత్ చెబుతున్న మాటలలో బుద్ధుడు చేసిన బోధనలు జ్ఞప్తికి రావాలి. ఇది యుద్ధాల కాలం కాదు. అభివృద్ధికి బాటలు పడాలి అనే నినాదంతో రష్యాను ఒప్పించాలి. రష్యా, ఉక్రైన్ దేశాలు కూడా దాడులు ఆపి విశ్వ శాంతికి కృషి చేయాలి. ఈ యుద్ధం ఆగి పోవాలి అంటే ట్రంప్ తో జరుగుతుందో, భారత్ తో జరుగుతుందో, లేకపోతే భారత్, అమెరికా రెండింటి సహకారంతో యుద్ధం ఆగిపోతే ప్రపంచం ఊపిరి పీల్చుకుంటుంది. రష్యా, ఉక్రైన్ దేశాలు అభివృద్ధి, దేశ పౌరులను దృష్టిలో ఉంచు కొని అతి త్వరలో యుద్ధం ముగించి శాంతి బాట పడతాయని ఆశీద్దాం.*

# భారత్‌పై ట్రంప్100 శాతం సుంకం షురూ


డాక్టర్. కోలాహలం రామ్ కిశోర్
9849328496


- అమెరికా-భారత సంబంధాల పై కొత్త మలుపు కు చాన్స్
- బ్రిక్స్ లో భారతదేశం కీలక పాత్ర పోషించడం నచ్చని ట్రంప్
- రష్యా, చైనా తో బలమైన సంబంధాలు ఏర్పరచుకోవడంపైనా అమెరికా లో ఆందోళన
- భారత్ ను తన వైపుకు మరింత దగ్గరగా తీసుకురావడానికి అమెరికా హెచ్చరిక లు
- అవసరమైన వస్తువులు, సేవలు మరింత ఖరీదైనవి గా మర్చి దెబ్బదీసే అవకాశం



అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ నిన్న భారతదేశంపై 100 శాతం సుంకం విధించాలని చేసిన ప్రకటన అమెరికా-భారత వాణిజ్య సంబంధాలపై కొత్త చర్చకు దారితీసింది. భారతదేశ వాణిజ్య విధానాలు తాము అనుకున్నట్లు అనుకూలంగా ఉండవని, అవి అమెరికాను అన్యాయం చేస్తున్నాయని ఆయన విమర్శించారు.బ్రిక్స్ (బ్రెజిల్, రష్యా,భారత్, చైనా, దక్షిణాఫ్రికా) వంటి ప్రపంచ మిత్రగణా ల ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని, భారతదేశాన్ని ఆర్థికంగా లక్ష్యంగా చేసుకోవడం ఈ నిర్ణయ వెనుక ఉన్న ఉద్దేశ్యంగా కనిపిస్తోంది.

అమెరికా-భారతదేశ వాణిజ్య సంబంధాలు సహకారం గత కొంత కాలంగా మిశ్రమంగా ఉండేవి. వృద్ధి చెందుతున్న బైలాటరల్ ట్రేడ్ (ద్వైపాక్షిక వాణిజ్యం) సంభంధాలు కింద రెండు దేశాలు ప్రస్తుతానికి %వి%190 బిలియన్ డాలర్లను దాటినప్పటికీ, మార్కెట్ యాక్సెస్, సుంకాలు,మేధోసంపత్తి హక్కుల చుట్టూ వివాదాలు కొనసాగుతు న్నాయి. ట్రంప్ 100 శాతం సుంకాన్ని ప్రతిపాదించడం ఆయన గత పాలనను గుర్తుచేస్తుంది, ఆ సమయంలో భారతదేశంపై ఉన్న అధిక సుంకాలను ఆయన ఎప్పటికప్పుడు విమర్శించారు.

తాజా ప్రకటన మరింత సంక్లిష్టమైన జియోపాలిటికల్ (భౌగోళిక రాజకీయ) పరిస్థితిలో వచ్చింది. ప్రపంచ మిత్రగణాల్లో, ముఖ్యంగా బ్రిక్స్‌లో భారతదేశం కీలక పాత్ర పోషించడం, అలాగే రష్యా, చైనాతో బలమైన సంబంధాలు ఏర్పరచుకోవడం వలన అమెరికాలో ఆందో ళన పెరిగినట్లు కనిపిస్తోంది. ఈవ్యాఖ్యలు, భారతదేశాన్ని అమెరికా వైపుకు మరింత దగ్గరగా తీసుకురావడానికి ఓ హెచ్చరికగా భావించవచ్చు.

100 శాతం సుంకం అమలు చేయబడితే, ఇరు దేశాలపైనా దీని ప్రభావం విస్తృతంగా ఉంటుంది. అమెరికాకు భారతదేశం ఎగుమ తులు, ముఖ్యంగా గార్మెంట్లు, ఔషధాలు,ఐటీ సేవలు భారత ఆర్థిక వ్యవస్థకు చాలా ముఖ్యమైనవి. ఈ సుంకాలు, అమెరికా మార్కెట్లో భారత ఉత్పత్తులు పోటీతత్వం కోల్పోయేలా చేస్తాయి. దీనివల్ల ఎగు మతులు తగ్గే అవకాశముంది. అదేవిధంగా, భారతీయ దిగుమ తులపై ఆధారపడిన అమెరికన్ కంపెనీలు కూడా అధిక వ్యయాలను ఎదుర్కోవాల్సి ఉంటుంది. ఇవి చివరికి వినియోగదా రులపై ప్రభావం చూపిస్తాయి. అమెరికాలో అవసరమైన వస్తువులు, సేవలు మరింత ఖరీదైనవిగా మారతాయి.

ఇరు దేశాల మధ్య వాణిజ్య యుద్ధం ముఖ్యంగా టెక్నాలజీ, ఔషధ రంగాల్లోని గ్లోబల్ సప్లై చైన్లను దెబ్బతీయవచ్చు. ప్రస్తుత గ్లోబల్ ఎకానమీ పరస్పర ఆధారపడిన పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని, ఈ వివాదం ప్రపంచవ్యాప్తంగా ప్రభావం చూపించే అవకాశం ఉంది.

ఆర్థిక ప్రభావాలతో పాటు, ట్రంప్ వ్యాఖ్యలు అమెరికా-భారత దౌత్య సంబంధాల భవిష్యత్తుపై ప్రశ్నలు లేవనెత్తాయి. గత కొన్ని సంవ త్సరాలుగా రక్షణ, పర్యావరణం, తీవ్రవాదం నివారణలో ఇరుదేశాలు సన్నిహితంగా పనిచేస్తున్నాయి. సుంకం వంటి చర్యలు ఈ స్నేహ పూర్వక సంబంధాలపై మచ్చ వేసే అవకాశముంది.


అదేవిధంగా, భారతదేశం గ్లోబల్ సౌత్లో ప్రముఖ స్థానాన్ని పొందు తూ, సమానమైన వాణిజ్య విధానాలు అలాగే అంతర్జాతీయ సంస్థల లో సంస్కరణలను కోరుతోంది. అమెరికా శిక్షా రూపంలో ఆర్థిక చర్యలు తీసుకుంటే, భారతదేశంతో పాటు అభివృద్ధి చెందుతున్న ఇతర దేశాలు కూడా అసంతృప్తికి లోనవుతాయి. విమర్శకులు ట్రంప్ విధానాన్ని ఆర్థిక వ్యవస్థ సంక్లిష్టతను మరిచి పోవడం అని అభివర్ణిస్తున్నారు. భారతదేశం కొన్ని అమెరికన్ ఉత్ప త్తులపై అధిక సుంకాలు విధించినప్పటికీ, ఐటీ రంగంలో అమె రికాకు ఉన్న సేవల మిగులు వాణిజ్యం చాలా మందికి తెలియని వాస్తవం. సుంకాల కన్నా, సరైన సంభాషణలు, చర్చలు పరస్పర ఒప్పందాల ద్వారా సమస్యలను పరిష్కరించవచ్చు అని నిపుణులు సూచిస్తున్నారు.

కొందరు ఈ వ్యాఖ్యలను అమెరికా అధ్యక్షుడు గా తీసుకోబోయే చర్యగా చూస్తున్నారు. విదేశీ వాణిజ్యంపై కఠినమైన వైఖరిని స్వీకరిం చడం ద్వారా, ట్రంప్ గ్లోబలైజేషన్ వల్ల నష్టపోయిన కార్మిక వర్గానికి సంకేతాలను పంపిస్తున్నారు.

ట్రంప్ వ్యాఖ్యలు ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న ఆర్థిక జాతీయతను ప్రతిబింబిస్తున్నాయి. గ్లోబలైజేషన్ నుండి ఉద్యోగు నష్టం, సరఫరా శృంఖలల భద్రత వంటి సమస్యలతో బాధపడుతున్న దేశాలు, తమ దేశీయ పరిశ్రమలకు ప్రాధాన్యం ఇస్తున్నాయి. కానీ, ఇటువంటి విధానాలు అంతర్జాతీయ సహకారానికి ఆటంకంగా మారుతున్నాయి. భారతదేశం ఈ పరిణామాలను వాణిజ్య భాగస్వా మ్యాలను పెంచుకోవడంలో ముమ్ముందు తెలివైన ముందడుగు వేయాల్సిన అవసరాన్ని తెలియజేస్తున్నాయి. అమెరికా కీలక మిత్రదేశంగా ఉన్నప్పటికీ, బ్రిక్స్ తోనూ ఇతర స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాల ద్వారా ఇతర ఆర్థిక వ్యవస్థలతో సాన్నిహిత్యం పెంచడం ద్వారా మనసత్తా ఏమిటో అమెరికా కూ ఇతర ఐరోపా దేశాలకూ చూపాల్సిన తీరుణం వచ్చింది.

భారతదేశంపై 100 శాతం సుంకం విధించాలని ట్రంప్ చేసిన సూచన అమెరికా-భారత సంబంధాల్లో సున్నితమైన సమతుల్యాన్ని దెబ్బ తీస్తుంది. ఆర్థిక విభేదాలు కొత్తవి కాకపోయినా, ప్రస్తుత జియోపొలిటికల్ వాతావరణంలో మరింత పెరిగాయి. ఇరు దేశాలు ఈ సవాలును జాగ్రత్తగా ఎదుర్కొనాలి.తమ దేశ ప్రయోజనాలు అలాగే అంతర్జాతీయ సహకారాన్ని సమతుల్యంగా నిర్వహించాలి. సంక్లిష్టంగా ఉన్న ఆర్థిక పరస్పర సంబంధాల కాలంలో, ఇలాంటి శిక్షారూపమైన చర్యలు మేలు చేయకపోవచ్చనే ఆందోళనలు వ్యక్తమ వుతున్నాయి. పరస్పర గౌరవం, సంభాషణతో నిర్మితమైన నిర్మాణా త్మక దృక్పథమే రెండు దేశాలకు లాభదాయకంగా ఉంటుంది.

# ఇగోలతో కూటమికి బీటలు....పదవుల కోసం అర్రులు-ఆక్రందనలు!




ఆర్కే డి నాయుడు
8247896830


- హామీలు అమలు చేయకపోతే పవన్ కే నష్టం.. టిడిపి కి నష్టం అంతంతే...
- 135 సీట్లొచ్చినా బానిస బతుకేనా అంటూ తమ్ముళ్ల ఆక్రందన
- అందుకే లోకేష్ కి పెత్తనం ఇవ్వాల్సిందే నంటూ డిమాండ్
- పవన్ లేకుంటే తండ్రీ కొడుకులకు అధికారమెక్కడిదంటు న్న జన సైనికుల

నోటితో నవ్వి నొసటితో వెక్కిరించే చేష్టలు ఏపి కూటమి ప్రభుత్వంలో నిత్యకృత్యంగా మారుతున్నాయి.కూటమి భాగస్వామ్య పక్షాలైన బీజెపి,జనసేన,టిడిపిలు ఒకరిని మించి మరొకరు పెర్ఫార్మెన్స్ లో దిట్టనిపించుకుంటున్నారు .కూటమిలో రాజకీయ క్రమశిక్షణ పూర్తిగా లోపించింది.బాధ్యతగా ఉండాల్సిన నాయకులు కూటమి ప్రతిష్టను మరింత దిగజార్చుతున్నారు.దీనికి చంద్రబాబు, పవన్ కళ్యాణ్, లోకేష్, ఇతర ప్రజాప్రతినిధులు ఇలా ఎవరూ అతీతులు కారనపి స్తుంది. తాను లేకపోతే అసలు కూటమికి అధికారమే లేదనే భావన లో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ఆయన అభిమానులు ఉండగా... 135 సీట్లు సాధించి కూడా ఇంకా పార్టీలో బానిసత్వం చేయాల్సిన దుస్థితి దాపురించిందని టిడిపి సీనియర్లు బాహాటంగానే గగ్గోలు పెడుతున్నారు. 21 సీట్లు వచ్చిన వారే డిప్యూటీ సీఎం ..డిప్యూటీ సీఎం అంటూ రాజకీయ హాహాకారాలు చేసుకుంటూ విజయగర్వం తో ఉప్పొంగిపోయి సోషల్ మీడియాలో దమ్ము ప్రదర్శిస్తుంటే.. సీట్ల సాధనలో చరిత్ర సృష్టించిన తమకెంతుండాలని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుల నుంచి టిడిపి మంత్రుల వరకు అదే ఆక్రోశభావనలో ఉన్నారు. పవన్ కళ్యాణ్ వల్లే కూటమి కుదిరిందని,దాని వల్ల అధి కార సాధన సాధ్యమైందని సీఎంగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వా త జరిగిన సభలో ఒప్పుకున్న చంద్రబాబు.. విజన్ 2047 నినాద రాగాన్ని అందుకుని ఇప్పట్లో సీఎం సీటుని ఎవరు ఆశించ వద్దని పరోక్షంగా హెచ్చరిస్తున్నారు.పవన్ కళ్యాణ్ మనసులో మాట అన్నారో లేదా రాజకీయ వ్యూహంతో అన్నారో తెలీదు గానీ...మరో 10 ఏళ్ల పాటు చంద్రబాబే సీఎంగా ఉంటారని,ఆయన నాయకత్వం లోనే రాష్ట్రం పురోగమిస్తుందని అసెంబ్లీ సమావేశాల్లో ఉద్ఘాటిం చారు. ఇలా అసెంబ్లీలో వ్యాఖ్యానించి పట్టుమని పది రోజులు అవుతుందో లేదో...అప్పుడే బాంబు పేల్చారు పవన్ కళ్యాణ్. తాము బయట కాలు పెడితే చాలు ప్రజలు తమని తిడుతున్నారని, ఇంటెలిజెన్స్ అధికారులకు కూడా తాను గట్టిగా చెప్తున్నానని వ్యాఖ్యా నిం చారు.చంద్రబాబు నాయకత్వం బలంగా ఉంటుందనే ఆయనకు మద్దతు ఇచ్చానని,ఆయనే పదేళ్ల పాటు సీఎం గా ఉండాలని కోరు కునే వ్యక్తి...ఇంతటి బలహీన ఆలోచనలతో,వ్యాఖ్యలతో స్వపక్షంలోనే ప్రతిపక్ష పాత్ర పోషించడం దేనికి సంకేతమో పవనే చెప్పాలి.

మరో వైపు మా అన్న పవన్ కళ్యాణ్ అంటూ సభలపై సంబోధి స్తూనే... తమ పార్టీ నాయకుల చేత నొప్పి తెలియకుండా పవన్ కళ్యాణ్ కి మంట పెట్టిస్తున్నారు లోకేష్ .లోకేష్ని డిప్యూటీ సీఎం చేయాలని ఒకరంటే...ఇంకొకరు ఏకంగా సీఎంనే చేయాలంటూ పెద్ద పెద్ద సభలపై మాట్లాడుతున్నారు.ఇది ముమ్మాటికి కూటమిలోని క్రమశిక్షణా రాహిత్యాన్ని తేటతెల్లం చేస్తుంది. ఈ విషయాలను అంతర్గతంగా చంద్రబాబు నాయుడు ఖండిస్తున్నట్లు వార్తలు వస్తున్నప్పటికీ ఆయన బహిరంగంగా వ్యాఖ్యానించిన సందర్భాలు లేవనే చెప్పాలి. కుప్పం పర్యటన సందర్భంగా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఇంచార్జిని బహిరంగంగా గదమాయించారు చంద్రబాబు.అదేవిధంగా తిరుమల తొక్కిసలాట సమయంలో అధికా రులను సైతం మీడియా ముఖంగా హెచ్చరిస్తారు.కానీ కూటమి చీలిపోయేలా మాట్లాడే వారిపై ఎందుకు పెదవి విప్పడం లేదు.అంతే స్థాయిలో చంద్రబాబు నాయుడు బహిరంగంగా మాట్లా డాలి కదా? అలా ఎందుకు మాట్లాడకుండా మౌనంగా ఉంటూ.... అంతర్గతంగా ఏదో వార్నింగ్ లు ఇచ్చినట్లు వార్తలు వండివారిస్తే సరిపోతుందా? నలుగురున్న కుటుంబంలో నాలుగు అభిప్రాయ లుం టాయని అంతా చెప్తుంటారు.మరి 4కోట్ల మందిని పరిపాలించేటప్పుడు అభిప్రాయ బేధాలు లేకుండా వ్యవహరించాలని ఎందుకు ఆలోచిం చడం లేదు? పవన్కి ప్రాధ్యాన్యతనిచ్చి పార్టీని విస్మరిస్తే లోకేష్కి,పార్టీకి ఇద్దరికి భవిష్యత్ ఉండదనే ఇలా అంటున్నారా,లేదా అనిపిస్తున్నారా అనేది సందేహాస్పదంగా మారింది. ఇలా పవన్,లోకేష్,చంద్రబాబు ముగ్గురు ఎవరికి వారే...నోటితో నవ్వి నొసటితో వెక్కిరించేలా వ్యవహరిస్తున్నారనేది నిర్వివాదాంశం.

బీజెపి తన ఆపరేషన్ ఏపి కోసం పవన్ కళ్యాణ్ని ఎలిమెంట్ గా వాడుకునేందుకు శతథా ప్రయత్నిస్తుంది.ఆయనతో పాటు చిరం జీవిని సైతం అక్కున చేర్చుకునేందుకు 3ఏళ్ల నుంచి ఆరాటపడుతూనే ఉంది. వైసీపి హాయాంలో 4 జులై 2022న అల్లూరి సీతారామరాజు 125వ జయంత్యుత్సవాల సందర్భంగా అల్లూరి విగ్రహావిష్కరణకు హాజరైన మోదీ.. ఆ సభలో సీఎం జగన్ కంటే చిరంజీవికే ప్రాధా న్యత ఇస్తున్నట్లు ప్రవర్తించడం ఆలోచించాల్సిన విషయమే. రాజ్యాం గబద్ధమైన ఎలాంటి పదవుల్లో లేని వ్యక్తికి మోదీ లాంటి అగ్రగణ్యులు ఇలాంటి వేదికలపై ఆ స్థాయి గౌరవ మర్యాదలిచ్చారు అంటే అది భవిష్యత్ వ్యూహాత్మక ప్రణాళికే అని నొక్కి చెప్పక తప్పదు.తాజగా సంక్రాంతి సందర్భంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఢిల్లీలో తన నివాసంలో ఏర్పాటు చేసిన సంక్రాంతి వేడుకలకు మోదీతో పాటు చిరంజీవినీ ఆహ్వానించడం వెనుక బీజేపి ప్లాన్ లేకపోలేదు.ఏపిని కాషాయీకరణం చేయాలంటే ఇప్పుడు బీజేపికి ఉన్న ఏకైక ప్రత్యామ్నాయం మెగా ఫ్యామిలీయే.

అది కూడా హిదూత్వ భావనలు మెండుగా ఉన్న కుటుంబం. ఆంజనేయ స్వామిని నిత్యం ఆరాధించే కుటుంబం కావడమే బీజేపి దృష్టిలో ప్రధాన అర్హగా మారింది. హిందూ భావజాలిక కుటుం బాని కి ఏపిలో విశేష ఆదరణ ఉండటమూ పవన్ కళ్యాణ్,చిరంజీవికి కలిసొచ్చే అంశం గా మారింది.అందుకే బీజేపి పెద్ద వలే వేసినట్లు కనిపిస్తుంది. ఎన్డీయే కూటమి మూడో సారి అధికారంలోకి వచ్చాక వైజాగ్ స్టీల్ ప్లాంట్కి రూ.11,400 కోట్ల ప్యాకేజి ఇచ్చింది. ఇది వ్యూహాత్మకవే. వాస్తవానికి ప్రవేటీకరణ చేయాలన్న తలంపుతో ఉన్న కమలనాథులకు ఉన్న ఫళంగా వైజాగ్ స్టీల్ ప్లాంట్ ఎందుకు గుర్తొచ్చిందో చాలా మందికి అంతు చిక్కని ప్రశ్నలా మారింది.బీజేపికి ప్రస్తు త బలం ఏపిలో 8. దాన్ని 28 అంతకు మించి పెంచుకోవా లంటే నిధులు మంజూరు చేయక తప్పని పరిస్థితి నెలకొంది. రాయల సీమలో తిరుపతి మినహా బీజెపికి ఎక్కడా బలం లేదు.సో ఈ ప్రాంతంలో పెట్టుబడులు పెట్టినా వ్యర్థం.కోస్తాంధ్రాలో మెగా కుటుంబం అండతో సీట్లని మరిన్ని పెంచుకోవచ్చన్న ఆలోచన బీజెపి బలంగా ఉంది.దాని కారణంగా గత 6 ఏళ్ల వ్యవధిలో 4 సార్లు కోస్తాంధ్రా పర్యటనకొచ్చారు మోదీ. రానున్న ఎన్నికల్లో బీజెపి 30,జనసేన 60కు మించి స్థానాలు వచ్చి నా ఆశ్చర్యపడాల్సిన పనిలేదు.ఎందుకంటే లక్ష కోట్ల పెట్టుబడులు, విశాఖ రైల్వే జోన్, గోపాలపట్నం-విశాఖ మౌలికాభివృద్ధి, స్టీల్ ప్లాంట్కి రూ.11,400 కోట్ల కేటాయింపు, కొత్త ఎయిర్ పోర్టుల మంజూరు,సనాతన ధర్మం అంశాల ద్వారానే తమకు ఇన్ని సీట్లొ చ్చాయని చెప్పుకునే వెసులుబాటు కలుగుతుంది .బీజెపి పాలిత రాష్ట్రాల్లోని డిప్యూటీ సీఎంలకు ఇదే తరహా గౌరవం ఇస్తుంటే ఇక్కడ కూడా తప్పు పట్టే వాళ్లం కాదు.కానీ ఏపిలోని డిప్యూటీ సీఎంకే అంత ప్రాధాన్యత బీజెపి ఎందుకు ఇస్తుందనేది టిడిపి వాళ్లు ఆలోచించు కోవాలి. అంతే కాదు లోకేష్ రెడ్ బుక్ రాజ్యాంగం కారణంగానే టిడిపిని ప్రజలు విశ్వసించలేదనే వాదనను కూడా బీజెపి,జనసేనలు భవిష్యత్లో బలంగా తెరపైకి తీసుకొచ్చినా తీసుకొస్తాయి.

ఏపిలో 6 నెలల పాటు ప్రతిపక్ష పార్టీ నాయకులకు చెందిన వారిని కేసులు,అరెస్టులు,దాడుల పేరిట నిత్యం వార్తల్లో నిలిచేలా పాలిం చారని వైసీపి చేస్తున్న ఆరోపణలకు బలం చేకూరేలా రానున్న ఎన్నికల్లో టిడిపికి సీట్లు తగ్గి,బీజెపి-జనసేకు పెరిగే అవకాశం కూడా లేకపోలేదు.వాస్తవానికి లోకేష్ రెడ్ బుక్ రాజ్యాంగంపై బీజెపి, జనసేన పల్లెత్తు మాట అనడం లేదు.దీనికి కూడా పెద్ద ప్లాన్ లేకపో లేదు.లోకేష్ వల్లే టిడిపి నిర్వీర్యం అయిపోయిందని భవిష్యత్లో బీజెపి- జనసేన ఉమ్మడిగా వాదించే అవకాశం కోసమే వారిద్దరూ ఎదురు చూస్తున్నారు.ఇలాంటి చిల్లర పనులేవో బిజెపి చేస్తుందని ఊహించే చంద్రబాబు నాయుడు ...హామీలను నెరవేర్చడంలో నాన్చి వేత ధోరణి అవలంభిస్తున్నారు.2024 ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీలను నెరవేరిస్తే దానివల్ల కూటమి పక్షాలైన టిడిపి,బిజెపి కంటే జనసేనకే అధిక లాభం ఉంటుంది.పవన్ కళ్యాణ్ కూటమి లో ఉ ండటం మూలానే ఇన్ని హామీలు నెరవేరాయనే ప్రచారం జనసేన బలాన్ని ముమ్మాటికి ప్రేరేపిస్తుంది. ఫలితంగా రానున్న ఎన్నికల్లో జనసేన బలపడే అవకాశాలున్నాయి.

హామీలను అమలు చేయకపోవడం వల్ల వాటిల్లే నష్టం టిడిపి కి తక్కువే. కానీ అది జనసేనను తీవ్రంగా ప్రభావం చూపుతుంది. ఆ కారణంతోనే సూపర్ సిక్స్ని చంద్రబాబు సంపూర్ణంగా అమలు చేయడం లేదనేది అర్థమౌతుంది. వాస్తవానికి పవన్ కళ్యాణ్ 3గంటల నిడివి ఉన్న సినిమా తీస్తేనే ఆయన అభిమానులకు పండగే పండగ.కానీ ఇప్పుడున్న కూటమి సినిమాలో ఆయన డిప్యూటీ సీఎం .ఇది ఐదేళ్ల పాటు ఆడే సినిమా.6 నెలలుగా డిప్యూటీ సీఎం హోదా లో ఆయన తన అభిమానుల నీరాజనాలను ఆకాశం అంత ఎత్తులో అందుకుంటున్నారు.అదే సీఎం పదవి ఇస్తే....ఇక జనసైనికులను ఆపడం కష్టతరం.ఇదే ఇప్పుడు టిడిపి క్యాడర్కి మింగుడు పడని అంశంగా మారింది.అందుకే పసుపు సైనికులు స్వరం మార్చారు. పవన్ కళ్యాణ్ని సీఎం చేయాలని సైనికులు కోరుతుంటే...లోకేష్ని డిప్యూటీ సీఎం చేయాలని పసుపు సైనికులు ఉబలాటపడుతున్నారు. ఇలాంటి విషయాలపై చంద్రబాబు ఆర్డర్...ఆర్డర్ అన్నట్లు సొంత మీడియాలో వార్తలొస్తున్నప్పటికీ ....ఆయన లోలోన నవ్వుకుంటూ ఉంటారనేది జగద్వితం.ఏదిఏమైనప్పటికీ కూటమిలో పదవుల కుంపటి రాజేసి అంతిమంగా వైజాగ్ స్టీల్ అంత ఉక్కుగా మారబోతుంది బీజెపి.

# ఆచరణీయం భారత రాజ్యాంగం

1950 జనవరి 26 న అమలులోకి వచ్చిన మన రాజ్యాంగం నేడు ఇతర దేశాలకు ఆదర్శమవుతోంది. రాజ్యాంగం లోని ప్రతి పదం ఎంతో ఉన్నతమైనవి. ముఖ్యంగా భారత దేశాన్ని లౌకిక రాజ్యంగా ప్రకటించడం అనేది అపూర్వం. నేడు మన పొరుగు రాజ్యాలు మత రాజ్యం గా ఉంటున్న తరుణంలో భారత్ లో మత సామరస్యం వెల్లి విరియుట చూస్తున్నదే. అందుకే భారత దేశం లో అనేక మతాలు పుట్టుకొచ్చాయి. మతాలకు పుట్టినిల్లు భారత్.సోదర భావం భారత్ లో మిక్కుటం. అన్ని మతాల వారు ఎంతో సఖ్యతగా మసలుకుంటారు. అందుకే భారత్ ను ప్రతి దేశం కొనియాడుతూ ఉంటాయి. రాజ్యాంగంలో కూడా భారత్ ను సర్వసత్తాక,సామ్య వాద, ప్రజాసామ్య, లౌకిక, గణ త్రంత రాజ్యంగా కీర్తించారు. ఇందులో ఒక్కో పదం ఒక్కో అర్థం ను సూచిస్తుంది. సర్వసత్తాక అంటే... సొంత బలం కలిగి ఉండి ఇతర దేశాలపై ఆధార పడుకుండ ఉ ండటం.ఏ ఇతర దేశాల అజమా యుషి లేకుండా స్వతంత్ర 0గా మసలుకోవడం, ఏ దేశ నియంత్రణకు లోనుకకుండా ఉండటం. సొంత విదేశీ విధానం అనుసరించటం ముఖ్యం.సామ్య వాదం అనగా.. దోపిడీ వ్యవస్థ లేని రాజ్యం, ప్రతి వారు సొంత పని కలిగి ఉండటం. ప్రజా స్వామ్యం అనగా.. ప్రజలే పాలకులుగా ఉండి ప్రభుత్వానికి తొడ్పాటు నందించటం, భారత్ ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య దేశంగా పేరు గడించటం. ఇక లౌకిక అంటే ఇంతకు ముందు చెప్పినట్లు మత ప్రమేయం లేని రాజ్యం. మతం చాలా సున్ని తమైన విషయం. మత సామరస్యం మనకు కావాలి కాని మత మౌఢ్య0 ఉండరాదు. గణత్రంత అనగా.. దేశాధినేత అయినా రాజు ప్రజలచేత పరోక్షంగా ఎన్నిక కావడం. వంశపారాంపర్య విధానం భారత్ లో లేదు. ఏ రాజకీయ పదవి అయినా ఎన్నిక ద్వారా అధికారం చేపట్టవలసిందే. అందుకే భారత్ గణత్రంత దేశం అయింది. ఈ అంశాలన్నీ 42 వ రాజ్యాంగ సవరణ ద్వారా చేర్చడం జరిగింది. (42 వ రాజ్యాంగ సవరణనే మినీ రాజ్యాంగ సవరణ అంటారు )రాజ్యంగా పిత డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ నేతృత్వం లో ఏర్పడిన రాజ్యంగా ముసా యుదా కమిటీ వివిధ దేశాల రాజ్యాంగ అమలు తీరు పరిశీలించి, పరిశోధించి ఏ అంశాలు అయితే భారత్ దేశానికి అనుగుణంగా ఉంటాయో, ఏవి పరిపాలనకు అనువుగా ఉంటాయో కూలంకషంగా చర్చించి రాజ్యాంగంలో పొందుపరచటం జరిగింది.నేడు ప్రతి అంశం రాజ్యాంగానికి అనుగుణంగానే కొనసాగుతావుంది.అయితే భారత రాజ్యాంగాన్ని పూర్తిగా ప్రక్షాళన చేయాలని, సమూలంగా మార్చాలని కేంద్రం లోని భారతీయ జనతా పార్టీ భావిస్తోంది.రాజ్యాంగాన్ని మార్చాలి అంటే పెద్ద కస రత్తే చేయాలి. రాజ్యాంగ మూలం దెబ్బ తినకుండా సవరణ చేయాలి. అప్పుడే అందరూ హర్షిస్తారు. కొన్ని అంశాలు రాజ్యాంగానికి విరుద్ధంగా ఉన్నాయనే విమర్శ ఉంది. ఉదాహరణకు మణి పూర్ లో హింస రాజ్యాంగ వ్యతి రేకం అనే ధోరణి కనిపిస్తావుంది. సామ్య వాద సూత్రాలు అసలు ఏ కోశానా అమలులో లేవు. అవినీతి, నిరుద్యోగం పెరిగిపోతావుంది.అయినా భారత్ లో పరిపాలన వ్యవస్థ పటిష్టంగా ఉంది. కొన్నిటిని అమలు చేయాలి అంటే వయ్య ప్రయాసలు ఉంటాయి. సువిశాల భారతవని లో వనరులు ఉన్నా అలసత్వం బాగా పెరిగింది. అయితే ఒక్కటి మాత్రం చెప్పవచ్చు. భారత్ శాంతికాముక దేశం స్వాతహగ దాడి చేయదు. మరో దేశాన్ని ఆక్రమించదు. రాజ్యాంగం ప్రకారమే నడచుకుంటుంది. ఇతర దేశాలు అవి పొరుగున ఉన్నవి కావొచ్చు, ఇతర ఖండ దేశాలు కావొచ్చు తీవ్ర ఇబ్బందులు పడుతుంటే చూస్తూ ఊరుకోదు. మానవతా దృక్పథం తో ఆదుకుంటుంది. ఇది భారత రాజ్యాంగంలో ఇతర దేశాల పట్ల ఉన్న గౌరవభావం.ప్రతి ఏడాది గణ తంత్ర వేడుకలకు విదేశీ నేతలను భారత్ కు ఆహ్వా నించడం అన వాయుతి. ఎప్పటిలా ఈ సారి ఇండోనేషియా అధ్యక్షుడు ప్రబోవ్ సుబియం భారత్ కు రాబోతున్నారు. ఒక ఘనతంత్రం వేడుకలకు విదేశీ నేలను పిలువడం భారత్ లోనే మొదలు. అది భారత్ కు విదేశాల తో ఉన్న సంబంధం. ప్రతి దేశాన్ని గౌరవ భావంగా చూస్తుంది.మంచి సంభంధాలు నెరపుతుంది.రష్యా, ఉక్రైన్ యుద్ధం, గాజ లో ఇజ్రాయెల్ కాల్పుల విరమణ ఆగి పోవాలని మనసారా కోరుకుంటుంది. విశ్వం శాంతిగా ఉ ండటమే భారత్ కోరుకునేది. కొన్ని అంశాలు రాజ్యాంగం ప్రకారం కాక పోయినా, చాలా వరకు రాజ్యాంగం కు అనుకూలంగానే భారత్ నడచుకుంటుంది.అందుకే భారత రాజ్యాంగం ఆచరణీయం అని ప్రతి దేశం విశ్వషిస్తూవుంటాయి.మనది చాలా పెద్ద రాజ్యాంగం. దీని గుర్తు ఇంద్రుని వాహనం అయిన ఐరావతం. ఐరావతం అనగా ఏనుగు అని అర్థం. భారత్ రాజ్యాంగం దృఢమైనది కాబట్టి ఐరావతం తో పోల్చారు. భారత్ వంటి రాజ్యాంగం విశ్వం లో ఎక్కడా లేదు.నేడు ప్రపంచ దేశాలకు స్ఫూర్తి భారత దేశమే.

**........ కనుమ ఎల్లారెడ్డి,93915 23027.**


పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.


సూర్య
హైదరాబాద్
గురువారం
23 జనవరి 2025



# మోసాలకు మారు పేరు ఆప్

**'శీష్ మహల్' ఓ ఉదాహరణ మాత్రమే**
**ఢిల్లీ ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోడీ**
**కాంగ్రెస్, ఆప్ లపై తీవ్ర విమర్శలు**

డిల్లీ: దేశ రాజధాని డిల్లీలో అసెంబ్లీ ఎన్నికలకు సమయం సమీపిస్తోంది. ఈ నేపథ్యంలోనే భాజపా ఏర్పాటు చేసిన ఎన్నికల ప్రచారంలో ప్రధాని నరేంద్ర మోదీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమ్ ఆద్మీ పార్టీపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు.
"దిల్లీలో ఆప్‌కు ఓటమి తప్పదు. అది తెలిసే రోజుకో హామీ ఇస్తోంది. ఆ పార్టీ గతంలో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైంది. దీనిపై అధికార పార్టీని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఆప్ మోసాలకు శీష్ మహల్ ఒక ఉదాహరణ. దిల్లీ ఎన్నికల్లో కార్యకర్తల వల్లే భాజపాకు విజయం దక్కుతుంది. ప్రతి పోలింగ్ కేంద్రంలో 50 శాతం ఓట్లు భాజపాకే పడేలా కార్యకర్తలు ప్రచారం నిర్వహించాలి" అని ప్రధాని మోదీ సూచించారు.
ఎన్నికల సమయం దగ్గర పడుతున్న కొద్దీ ఆప్, భాజపా మధ్య మాటల యుద్ధం జరుగుతోంది. దీంతో దిల్లీ రాజకీయ వాతావరణం వేడెక్కింది. దిల్లీ ప్రజలు అనేక సమస్యలతో బాధపడుతుంటే కేజ్రీవాల్ తన కోసం 'శీష్ మహల్' (అద్దాల మేడ) నిర్మించుకున్నారని కొద్ది రోజులుగా భాజపా ఆరోపిస్తున్న విషయం తెలిసిందే.



# 'బేటీ బచావో, బేటీ పఢావో' పథకానికి పదేళ్లు

- ఆడపిల్లల లింగ నిష్పత్తి, సాధికారతను సాధించడమే లక్ష్యం
- గత పదేళ్ల కాలంలో గణనీయమైన పురోగతి సాధించాం
- ప్రజలందరి సహకారం వల్లనే ఇది సాధ్యమైందని ప్రధాని కృతజ్ఞతలు
- ఉద్వేగభరితంగా ప్రధాని మోడీ ట్వీట్

న్యూఢిల్లీ, జనవరి 22: ప్రధాని నరేంద్రమోదీ ప్రారంభించిన 'బేటీ బచావో, బేటీ పఢావో' కార్యక్రమం నేటితో పదేళ్లు పూర్తి చేసుకుంది. ఈ విషయాన్ని గుర్తు చేస్తూ ప్రధాని నరేంద్ర మోడీ బుధవారం సోషల్ మీడియా వేదికగా కృతజ్ఞతలు తెలిపారు. 'నేటితో బేటీ బచావో, బేటీ పఢావో ఉద్యమానికి పదేళ్లు పూర్తవుతాయి. గత దశాబ్ద కాలంలో ఇది ఒక కీలక పరివర్తన, ప్రజల-ఆధారిత చొరవగా మారింది. అన్ని వర్గాల భాగస్వామ్యాన్ని పొందిందని' ప్రధాని మోడీ ఎక్స్ వేదికగా పోస్ట్ చేస్తూ ఆనందం వ్యక్తం చేశారు.
లింగ అడ్డంకులు, పక్షపాతాలను అధిగమించడంపై ఈ ఉద్యమం దృష్టి సారించిందని, ఆడపిల్లలకు విద్య, అవకాశాలు ఉండేలా చూసేందుకు ఈ కార్యక్రమం మార్గం సుగమం చేసిందని ప్రధాని మోదీ అన్నారు. ఆడ పిల్లల లింగ నిష్పత్తులను సమతుల్యం చేయడం కోసం ప్రజలతోపాటు వివిధ కమ్యూనిటీ సంస్థలు చేపట్టిన ప్రయత్నాలకు, అంకిత భావానికి ప్రధాని మోదీ కృతజ్ఞతలు తెలిపారు.
ప్రస్తుతం పిల్లల లింగ నిష్పత్తి తక్కువగా ఉన్న జిల్లాలు గణనీయమైన మెరుగుదలను సాధించాయని, అవగాహన ప్రచారాలు లింగ సమానత్వం, ప్రాముఖ్యతను తెలియజేయడంలో హితోదికంగా తోడ్పడ్డాయన్నారు. దేశంలోని మహిళల హక్కులను కాపాడేందుకు, వారి విద్యకు భరోసా కల్పించేందుకు ఈ ఉద్యమాన్ని కొనసాగించాల్సిన అవసరం ఉందని ప్రధాని మోదీ పిలుపునిచ్చారు. 'ఈ ఉద్యమాన్ని కింది స్థాయి నుంచి ఉధృతం చేసిన భాగస్వాములందరినీ అభినందిస్తున్నానన్నారు. మన కుమార్తెల హక్కులను పరిరక్షించడాన్ని కొనసాగిద్దాం, వారి విద్యను నిర్ధారిద్దాం. కలిసికట్టుగా వారి కోసం ఎటువంటి వివక్ష లేకుండా అభివృద్ధి చెందగల సమాజాన్ని సృష్టిద్దాం. రాబోయే రోజుల్లో మన దేశ కుమార్తెలకు గొప్ప పురోగతిని, అవకాశాలను వస్తాయ్' అని మోదీ అన్నారు. కాగా ప్రధాని మోదీ 2015 జనవరి 22న హర్యానాలోని పానిపట్లో ప్రారంభించిన బేటీ బచావో బేటీ పఢావో (%దీదీదీూ%) పథకం అమలులోకి వచ్చింది. క్షీణిస్తున్న పిల్లల లింగ నిష్పత్తి , లింగ-పక్షపాతం, ఆడపిల్లల మనుగడ, రక్షణ, విద్యను ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ పథకం కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన అత్యంత ప్రభావవంతమైన సామాజిక కార్యక్రమాలలో ఒకటిగా పేరుగాంచింది. లింగ సమానత్వం, సాధికారత వైపు నిరంతర పురోగతిని సాధించడమేనని వ్యాఖ్యానించారు.



# 'జాతీయ ఆరోగ్య మిషన్' మరో ఐదేళ్లు పొడిగింపు

**ముడి జనుము ఎంఎస్పీ 6 శాతం పెంపు**
**ప్రధాని మోదీ సారథ్యంలో కేంద్ర కేబినెట్ భేటీలో ఆమోదం**



న్యూఢిల్లీ: జాతీయ ఆరోగ్య మిషన్ను మరో ఐదేళ్లపాటు పొడిగించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకు ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన బుధవారం జరిగిన మంత్రి వర్గ సమావేశంలో ఈమేరకు ఆమోదం లభించింది. మరోవైపు ముడి జనపనార కనీస మద్దతు ధరను క్వింటాకు రూ. 315 మేర కేంద్ర మంత్రివర్గం పెంచింది. ఈ విషయాన్ని కేబినెట్ సమావేశం తర్వాత కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూశ్ గోయల్ వెల్లడించారు. జాతీయ ఆరోగ్య మిషన్ వల్ల గత పదేళ్లలో దేశవ్యాప్తంగా కోట్లాది మంది ప్రజలు ప్రయోజనం పొందారని పీయూశ్ గోయల్ అన్నారు. 2021-2022 మధ్యకాలంలో దేశవ్యాప్తంగా దాదాపు 12 లక్షల మంది ఆరోగ్య కార్యకర్తలు ఎన్హెచ్ఎంలో చేరారని తెలిపారు. జాతీయ ఆరోగ్య మిషన్ ద్వారా కరోనా మహమ్మారిపై తిరుగులేని పోరాటం చేశామని కేంద్ర మంత్రి పేర్కొన్నారు. వచ్చే ఆర్థిక సంవత్సరం (2025-26) కోసం ముడి జనపనారకు కనీస మద్దతు ధర(ఎంఎస్పీ)ను 6 శాతం (రూ. 315) మేర పెంచే ప్రతిపాదనను కేబినెట్ సమావేశంలో ఆమోదించినట్లు పీయూశ్ గోయల్ వెల్లడించారు. దీంతో ముడి జనపనారకు క్వింటా ధర రూ. 5,650కు చేరుతుందన్నారు. 2014-15 ఆర్థిక సంవత్సరం నాటికి ముడి జనుము ధర క్వింటాలుకు రూ. 2,400 మాత్రమే ఉండేదని మంత్రి పీయూష్ గోయల్ ఈ సందర్భంగా గుర్తు చేశారు. గత పదేళ్లలో ముడి జనుము ధర దాదాపు 2.35 రెట్లు పెరిగిందన్నారు. తాజాగా ఎంఎస్పీ పెంపుతో దేశవ్యాప్తంగా ఎంతోమంది జనుము రైతులకు లబ్ధి చేకూరుతుందన్నారు. జనుము రైతులకు ఉత్పత్తి వ్యయంపై సగటున 66.8 శాతం మేర లాభం వస్తుందని కేంద్ర మంత్రి తెలిపారు.






# ఆప్ 'మిడిల్ క్లాస్ మేనిఫెస్టో' రిలీజ్

- బీజేపీ టార్గెట్ గా ఏడు డిమాండ్లు
- విడుదల చేసిన అరవింద్ కేజ్రీవాల్
- ఆర్థిక వ్యవస్థ కు సిసలైన సూపర్ పవర్ మిడిల్ క్లాస్ అని వ్యాఖ్య

న్యూఢిల్లీ : దేశంలోని మధ్యతరగతి ప్రజల శ్రేయస్సు కోసం ఏడు పాయింట్ల మేనిఫెస్టోను ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ బుధవారం విడుదల చేశారు. పన్ను ఉగ్రవాదం వల్ల మధ్యతరగతి ప్రజల బతుకులు చితికిపోయాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. భారత ఆర్థిక వ్యవస్థకు సిసలైన సూపర్ పవర్ లాంటి మధ్యతరగతి ప్రజానీకాన్ని కేంద్రంలోని ప్రభుత్వాలు విస్మరిస్తున్నాయని కేజ్రీవాల్ మండిపడ్డారు. దేశాన్ని పాలించిన పార్టీలన్నీ పన్ను బాదుడుతో మిడిల్ క్లాస్ను వేధించాయని విమర్శించారు. తాము విడుదల చేసిన ఏడు పాయింట్ల మేనిఫెస్టో మధ్యతరగతి ప్రజానీకం సమస్యలకు పరిష్కారాన్ని చూపిస్తుందని ఆప్ అధినేత పేర్కొన్నారు.
**ప్రభుత్వాలకు ఏటీఎంలా మధ్యతరగతి వాళ్లే :** 'దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి మధ్యతరగతి ప్రజలంటే కేంద్రంలోని అధికార పార్టీలకు లెక్కే లేదు. మిడిల్ క్లాస్ తరపున మేం మాట్లాడతాం. కొన్ని పార్టీలు మతం పేరుతో ఓటు బ్యాంకును తయారు చేసుకున్నాయి. ఇంకొన్ని పార్టీలు పారిశ్రామికవేత్తల పేరుతో నోటుబ్యాంకును తయారు చేసుకున్నాయి. ఆ రెండింటి నడుమ ఎక్కడా మధ్యతర గతి ప్రజలు కనిపించరు. ఓటు బ్యాంకు, నోటు బ్యాంకు నడుమ మిడిల్ క్లాస్ నలిగి పోతోంది. ప్రభుత్వాలకు ఏటీఎంలా మధ్యతరగతి మారిపోయారు. ఈసారి కేంద్ర బడ్జెట్లోనైనా మధ్యతరగతి ప్రజల సంక్షేమానికి పెద్దపీట వేయాలి' అని కేంద్ర ప్రభుత్వాన్ని కేజ్రీవాల్ కోరారు.
**మేనిఫెస్టోలోని డిమాండ్లు :** .దేశంలో విద్యా బడ్జెట్కు కేటాయింపులను ప్రస్తుతమున్న 2 శాతం నుంచి 10 శాతానికి పెంచాలి. 2ప్రైవేటు విద్యాసంస్థల్లో ఫీజులపై పరిమితి విధించాలి. 3 ఉన్నత విద్య చదివే వారికి ఫీజుల్లో రాయితీలతో పాటు ఉపకారవేతనాలు అందించాలి. 4 దేశ జీడీపీలో 10 శాతానికి సమానమయ్యేలా వైద్యసేవల రంగానికి కేటాయింపులను పెంచాలి. 5 ఆరోగ్య బీమా ప్రీమియంలపై పన్నులు తొలగించాలి. 6మధ్యతరగతికి ఊరటనిచ్చేలా ఆదాయపు పన్ను మినహాయింపు పరిమితిని రూ. 7 లక్షల నుంచి రూ. 10 లక్షలకు పెంచాలి. 7నిత్యావసరాలపై జీఎస్టీని తొలగించాలి. దీనివల్ల మధ్యతరగతి కుటుంబాలపై ఆర్థికభారం చాలా తగ్గిపోతుంది. 8 రిటైరయ్యే ఉద్యోగులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలి. 9సీనియర్ సిటిజెన్లకు ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రుల్లో ఉచిత వైద్యానికి ఏర్పాట్లు చేయాలి. 10సీనియర్ సిటిజెన్ల రైల్వే టికెట్లలో 50 శాతం రాయితీని ఇచ్చే నిబంధనలను తిరిగి అమల్లోకి తేవాలి.

# ఒకే వేదికపై ముగ్గురు సిఎంలు

- దావోస్ పర్యటన లో అరుదైన దృశ్యం
- వేదిక పంచుకున్న చంద్ర బాబు, రేవంత్ రెడ్డి, దేవేంద్ర ఫడ్నవీస్..
- దేశం ఒక యూనిట్ గా పెట్టుబడులు రాబట్టే లా ప్లాన్..
- కేంద్ర వాణిజ్య మంత్రిత్వశాఖ ఆధ్వర్యం లో కార్యక్రమం..



దావోస్: తమ రాష్ట్రాల్లో పెట్టుబడులే లక్ష్యంగా దావోస్లో పర్యటిస్తున్నారు భారత్లోని వివిధ రాష్ట్రాలకు చెందిన ముఖ్యమంత్రులు.. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, మహారాష్ట్రలో పెట్టుబడులు ఆకర్షించేందుకు ఆయా రాష్ట్రాల ముఖ్యమంత్రులు దావోస్ వెళ్లి.. వివిధ సంస్థల అధినేతలు, ప్రతినిధులతో సమావేశమై.. తమ రాష్ట్రంలో ఉన్న అవకాశాలు.. తమ ప్రభుత్వం కల్పిస్తున్న మౌలికసదుపాయాలు వివరిస్తూ.. పెట్టుబడులు పెట్టాల్సిందిగా కోరుతున్నారు.. అయితే, దావోస్లో జరిగిన కంట్రీ స్ట్రాటజిక్ డైలాగ్ సమావేశంలో ముగ్గురు సీఎంలు పాల్గొన్నారు.. దేశం ఒక యూనిట్గా పెట్టుబడులు రాబట్టేలా కేంద్ర వాణిజ్య మంత్రిత్వశాఖ ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ పాల్గొన్నారు.. గ్రీన్ ఎనర్జీ, ఏఐ, రక్షణ రంగంలో పెట్టుబడులకు సంబంధించిన అంశాలు చర్చకు రాగా.. గ్లోబల్ కంపెనీలు భారత్లో పెట్టుబడులు పెట్టడం.. రాష్ట్రాల ఆకాంక్ష ఏ విధంగా ఉంది అనే అంశాలపై చర్చించారు..


## గణతంత్ర వేడుకలకు ముఖ్య అతిథిగా ఇండోనేషియా అధ్యక్షుడు



ఢిల్లీ: గణతంత్ర దినోత్సవానికి ముఖ్య అతిథిగా ఇండోనేషియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంటో హాజరవ్వన ఎన్న ట్లు అధికారిక వర్గాలు వెల్లడించాయి. గణతంత్ర దినోత్సవ పరేడ్లో ఇండోనేషియా పాల్గొననుంది. జనవరి 26న కర్తవ్యపథ్లో నిర్వహించే 76వ గణతంత్ర దినోత్సవ పరేడ్లో ఇండోనేషియాకు చెందిన 160 మంది సభ్యుల కవాతు బృందం, 190 మంది సభ్యుల బ్యాండ్ బృందం భారత సైనికులతో కలిసి కవాతు నిర్వహించనుందని భారత రక్షణ మంత్రిత్వ శాఖ వెల్లడించింది. పరేడ్లో సాయుధ దళాలు, పారామిలిటరీ బలగాలు, సహాయక పౌర బలగాలు, ఎన్సీసీ, ఎన్ఎస్ఎస్ బృందాలు పాల్గొంటాయి. స్వదేశీ వాయిద్యాలతో కళాకారులు దేశభక్తి గీతాలను ఆలపించనున్నట్లు అధికారులు పేర్కొన్నారు.

# కేజ్రీవాల్ సర్కారులో రూ. 382 కోట్ల కుంభకోణం

- ఆరోగ్య శాఖ లో భారీగా నిధుల దుర్వినియోగం
- కాంగ్రెస్ జాతీయ కోశాధికారి అజయ్ మాకెన్ ఆరోపణలు
- కాగ్ నివేదిక లో వెల్లడైందని సంచలన ప్రకటన



న్యూఢిల్లీ : ఆమ్ ఆద్మీ పార్టీ రూ. 382 కోట్ల కొత్త కుంభకోణానికి పాల్పడిందని కాంగ్రెస్ జాతీయ కోశాధికారి అజయ్ మాకెన్ ఆరోపించారు. బుధవారం రాష్ట్ర కాంగ్రెస్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. అవినీతికి వ్యతిరేకంగా ఢిల్లీలో పార్టీని ఏర్పాటు చేశామన్నారు. అప్పట్లో ఓ నాయకుడు కాగ్ రిపోర్టు తెచ్చి కాంగ్రెస్ పై ధ్వజమెత్తేవాడని, ఇప్పుడు అదే కాగ్ రిపోర్టులే వారి అవినీతిని చెబుతున్నాయన్నారు. 14 కాగ్ నివేదికలు వచ్చాయని అజయ్ మాకెన్ తెలిపారు. దేశ రాజధాని ఢిల్లీలో రూ. 382 కోట్ల ఆరోగ్య కుంభకోణం జరిగినట్లు ఈ కాగ్ నివేదిక తెలియజేస్తోందన్నారు.
బురారీలోని ఇందిరాగాంధీ హాస్పిటల్, మౌలానా ఆజాద్ డెంటల్ హాస్పిటల్ నిర్మాణంలో అవినీతి జరిగిందని అజయ్ మాకెన్ అన్నారు. ఈ మూడు ఆసుపత్రుల నిర్మాణ పనులు కాంగ్రెస్ హయాంలోనే ప్రారంభమయ్యాయని, అయితే కేజ్రీవాల్ ప్రభుత్వంలో దాని నిర్మాణం నిరంతరం జాప్యమైందని అజయ్ మాకెన్ అన్నారు. దీంతో టెండర్ డబ్బులు పెరుగుతూ వచ్చాయని తెలిపారు. వీటిలో ఇందిరాగాంధీ ఆస్పత్రి నిర్మాణానికి అత్యధికంగా రూ. 314 కోట్లు ఖర్చు చేశారని చెప్పారు. ఈ అవినీతి ఎలా జరిగిందో కేజ్రీవాల్ ప్రభుత్వం చెప్పాలి? అని ప్రశ్నించారు.
"మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ప్రభుత్వం కాగ్ నివేదికలను అసెంబ్లీలో ప్రవేశపెట్టలేదు. దీంతో ఆయన ఉద్దేశం స్పష్టమైంది. అరవింద్ కేజ్రీవాల్ కూడా దేశ వ్యతిరేకి. 2007-15 మధ్య 15 ప్లాట్లను ఢిల్లీ ప్రభుత్వం స్వాధీనం చేసుకున్నట్లు కాగ్ నివేదిక చెబుతోంది. అయితే ఎక్కడా పనులు ప్రారంభం కాలేదు. 2016-17 నుంచి 2021-22 వరకు మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల కోసం వచ్చిన డబ్బులో రూ. 2,623 కోట్లు ఖర్చు చేయలేకపోయింది." అని వ్యాఖ్యానించారు.

# ప్రాణాలు తీసిన పుకార్లు

- మహారాష్ట్రలో ఘోర రైలు ప్రమాదం
- . పుష్పక్ ఎక్స్ ప్రెస్ రైలు లో మంటలు వ్యాపించి నట్టు వదందతు లు
- రైలు ఆగటం తో వడి వడిగా దిగిన పలువురు ప్రయాణీకు లు
- పట్టాలు దాటుతుండగా ప్రయాణికులను ఢీకొన్న కర్ణాటక ఎక్స్ ప్రెస్
- 12 మందికి పైగా మృతి- పలువురుకి తీవ్రగాయాలు



ముంబై : మహారాష్ట్రలోని జల్గావ్‌లో ఘోర రైలు ప్రమాదం సంభవించింది. కర్ణాటక ఎక్స్ ప్రెస్ రైలు ఢీకొని 10 నుంచి 12 మంది ప్రయాణికులు మృతి చెందినట్లు తెలుస్తోంది. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. పుష్పక్ ఎక్స్ ప్రెస్ రైలులో మంటలు వ్యాపించి నట్లు వదంతులు వ్యాపించగా.. భయంతో ప్రయాణికులు చైన్ లాగారు. అనంతరం కిందకు దిగి పట్టాలు దాటుతున్న క్రమంలో పచోరా రైల్వే స్టేషన్ సమీపంలో కర్ణాటక ఎక్స్ ప్రెస్ రైలు వీరిపైకి దూసుకొచ్చి ఈ దుర్ఘటన జరిగింది. సమాచారం అందుకున్న రైల్వే సిబ్బంది, పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. మృతుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉంది.

**'అందుకే పుష్పక్ ఆగింది'**

:అటు, ఈ ఘటనపై సెంట్రల్ రైల్వే స్పందించింది. 'ప్రయాణికులు చైన్ లాగితే లఖ్‌నవూ - ముంబయి ఎక్స్‌ప్రెస్ (పుష్పక్ రైలు) ఆగింది. రైలు ఆగాక ఒక బోగీ నుంచి కొందరు ప్రయాణికులు దిగారు. వారిని మరో ట్రాక్‌లో వెళ్తోన్న బెంగుళూరు - కర్ణాటక రైలు ఢీకొట్టింది. గాయపడిన వారిని ఆస్పత్రులకు తరలించేందుకు అంబులెన్సులు పంపాం.' అని పేర్కొంది.
పుష్పక్ ఎక్స్‌ప్రెస్ రైలులోని ఒక కోచ్‌లో హాట్ యాక్సిల్ లేదా బ్రేక్ బైండింగ్ కారణంగా నిప్పురవ్వలు చెలరేగాయని అధికారి ఒకరు తెలిపారు. దీంతో ప్రయాణికులు భయాందోళనకు గురై చైన్ లాగారని.. కొందరు ట్రాక్‌లపై దూకేసిన సమయంలో కర్ణాటక ఎక్స్‌ప్రెస్ రావడంతో ఈ దుర్ఘటన జరిగినట్లు తమకు సమాచారం అందిందని పేర్కొన్నారు.

**సీఎం దిగ్భ్రాంతి :**

రైలు ప్రమాద ఘటనపై సీఎం ఫడణవీస్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ విషాద ఘటన తనను తీవ్రంగా కలిచివేసిందని అన్నారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. 'నా మంత్రివర్గ సహచరుడు గిరీశ్ మహాజన్, జిల్లా ఎస్పీ ఘటనా స్థలానికి చేరుకున్నారు. జిల్లా అధికార యంత్రాంగం మొత్తం రైల్వే అధికారులతో సమన్వయం చేస్తూ పనిచేస్తోంది. క్షతగాత్రులకు వెంటనే చికిత్స అందించేలా ఏర్పాట్లు చేస్తున్నారు. అవసరమైన సహాయాన్ని వెంటనే అందిస్తున్నాం.' అని పేర్కొన్నారు

# ఫిబ్రవరి 2న వరంగల్‌లో బీసీల యుద్ధభేరి

- బీసీ రాజకీయ యుద్ధ భేరి కాకతీయ యూనివర్సిటీ లో సన్నాహక సమావేశం
- మహాత్మ జ్యోతి రావు పూలే, అంబేద్కర్ విగ్రహాలకు నివాళులు
- కాకతీయ యూనివర్సిటీ విద్యార్థులు పెద్ద సంఖ్యలో తరలి రావాలని పిలుపు
- విద్యార్థులతో ఈడబ్ల్యూఎస్ ద్వారా నష్టపోతున్న పరిస్థితి ఉందని ఆవేదన
- పట్టభద్రుల ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న
- మల్లన్న వెంటే బీసీ సమాజ్ అధ్యక్షుడు సంగెం సూర్యారావు




తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ఫిబ్రవరి రెండవ తేదీన వరంగల్ లో నిర్వహించ తలపెట్టిన బీసీల యుద్ధభేరి బహిరంగ సభను జయప్రదం చేయాలని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పిలుపునిచ్చారు. గత నాలుగు రోజులుగా వరంగల్, హనుమకొండ ప్రాంతాల్లో తీన్మార్ మల్లన్న బీసీల యుద్ధభేరి విజయవంతం కోసం సన్నాక సమావేశాలు నిర్వహిస్తున్నారు. బీసీ రాజకీయ యుద్ధ భేరి కాకతీయ యూనివర్సిటీలో సన్నాహక సమావేశం నిర్వహించారు.
మహాత్మ జ్యోతిరావు పూలే, బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలవేసి నివాళులర్పించిన ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న బీసీ సంఘం నాయకులు, హనుమకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ మైదానంలో ఫిబ్రవరి 2న బీసీల భారీ బహిరంగ సభ -బీసీల యుద్ధభేరి హన్మకొండ పబ్లిక్ గార్డెన్ లో మార్నింగ్ వాక్ లో ప్రజల్ని ఎమ్మెల్సీ మల్లన్న కలుస్తున్నారు. అదేవిధంగా కాకతీయ యూనివర్సిటీ విద్యార్థులతో భేటీ, ఈడబ్ల్యూఎస్ తో నష్టపోతున్న విధానాన్ని విద్యార్థులకు వివరించారు. కాకతీయ యూనివర్సిటీ హాస్టల్ లో విద్యార్థులతో మమేకమై వాళ్ల సమస్యలు తెలుసుకొని మనమందరం ఒకటే మనం బీసీల మనమందరం ఫిబ్రవరి రెండో తేదీన జరిగే బిసి యుద్ధభేరికి పోదాం హలో బీసీ చలో వరంగల్కార్యక్రమానికి సహకరించాలని కోరారు. బుధవారం ఖిలా వరంగల్ వాకర్స్ గ్రౌండ్ లో వాకర్స్ తో మాట ముచ్చట జరిపారు. సీకేఎం కాలేజ్ గ్రౌండ్ లో వాకార్స్ తో భేటీ అయ్యారు. మాజీ మత్రి బసవరాజు సారయ్య తో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా తీన్మార్ మల్లన్న విజ్ఞప్తి చేస్తూ ఫిబ్రవరి 2న బీసీ యుద్ధ బేరికి ప్రతి బీసీ రావాలని కోరారు. అదేవిధంగా 2 న ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ మైదానంలో జరగబోయే సభ స్థలాన్ని తీన్మార్ మల్లన్న పరిశీలించారు. మాజీ చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్ సైతం ఆయనతో ఉన్నారు. బీసీ రాజకీయ యుద్ధభేరి హలో బీసీ చలో వరంగల్ పోస్టర్ ను ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఆవిష్కరించారు. అదేవిధంగా హన్మకొండ లోని హోటల్ అశోకా లో రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో మేధావులు ప్రొఫెసర్లు టీఎన్జీవో సంఘ నాయకులు టీచర్ యూనియన్ సంఘం నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు మూలంగా బిసి యువతకు తీరని నష్టం జరిగే అవకాశం ఉందన్నారు.
ఈడబ్ల్యూఎస్ అమలు చేస్తూ ఉద్యోగాలు కల్పించడం మూలంగా 30 సంవత్సరాల పాటు వారు ఉద్యోగాల్లో ఉంటూ పాలసీ మేకలుగా మారుతారని తద్వారా బీసీలకు తీరని అన్యాయం జరుగుతుందన్నారు. మనిషి ఎంత కాలం బతకడం ముఖ్యం కాదు బతికినంత కాలం ఎలా బతకాడు అన్న విధంగా ఉంటూ చనిపోయిన తర్వాత కూడా బతికున్న విధంగా ప్రజల్లో పేరు ప్రతిష్ట తెలుసుకోవాలని అన్నారు. గత నాలుగు రోజులుగా నిర్వహిస్తున్న కార్యక్రమాలలో బీసీ సమాజ్ అధ్యక్షుడు సంగెం సూర్యారావు, తీన్మార్ మల్లన్న టీం రాష్ట్ర అధ్యక్షులు మాదం రజిని కుమార్, వట్టే జనయ్య, అర్జున్,
కలివేముల మధుబాబు, నిరుద్యోగ జేఏసీ అధ్యక్షులు మేదారం సుధాకర్, తిరుమణి నాగరాజ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మణిపూర్ సర్కార్‌కు జెడియు హ్యాండ్ ?

# అంతలోనే తూఛ్

- బీజేపీ కి మద్దతు ఉపసంహ రి స్తున్నట్లు ప్రకటించి న జేడీయూ నేత
- మణి పూర్ జేడీయూ పార్టీ నేత కు నితీష్ ఉద్వాసన
- బీజేపీ ప్రభుత్వాని కి జేడీయూ మద్దతు కొనసాగుతుంద న్న కేంద్ర నాయకత్వం

మణిపూర్: బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ నేతృత్వంలోని జనతాదళ్ (యునైటెడ్) బుధవారం (జనవరి 22) మణిపూర్ ప్రభుత్వానికి తన మద్దతును ఉపసంహరించుకుంది. మణిపూర్లో సీఎం ఎన్ బీరెన్సింగ్ నేతృత్వంలో బీజేపీ ప్రభుత్వం కొనసాగుతోంది. ఈ మేరకు %జీణఖ% ఒక లేఖ విడుదల చేసింది. మణిపూర్ ప్రభుత్వం నుండి మద్దతు ఉపసంహరించుకుంటున్నట్లు అధికారికంగా ప్రకటించింది. జేడీయూ 2022 నుంచి బీజేపీతో పొత్తు పెట్టుకుంది. కానీ ఇప్పుడు అధికార ప్రభుత్వానికి దూరమైంది. 2022లో ఆరుగురిలో ఐదుగురు %జీణఖ% ఎమ్మెల్యేలు బీజేపీ కి మద్దతు ఇచ్చారు. దీంతో మణిపూర్ రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చింది. ఇప్పుడు జెడియు భారతీయ జనతా పార్టీ ప్రభుత్వానికి మద్దతు ఉపసంహరించుకుంటూ గవర్నర్కు అధికారిక లేఖను సమర్పించింది.
జేడీయూ మద్దతు ఉపసంహరించుకున్నప్పటికీ, ముఖ్యమంత్రి బీరెన్ సింగ్ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వ సుస్థిరతపై ఎలాంటి ప్రభావం ఉండదు. రాష్ట్ర అసెంబ్లీలో బీజేపీకి ఉన్న మెజారిటీ ఏ మాత్రం రాజకీయ జోక్యం లేకుండానే అధికారంలో కొనసాగడం మణిపూర్ రాజకీయాల్లో మార్పుకు సంకేతం. అయితే, బీజేపీ ప్రభుత్వ చర్యలు, నిర్ణయాలపై దీని ప్రభావం ఇప్పట్లో కనిపించదు. అయితే ఇంతలోనే మణిపూర్లోని జనతాదళ్ (యునైటెడ్) బిజెపి ప్రభుత్వానికి మద్దతు ఉపసంహరించుకుంటున్నట్లు ప్రకటించిన తర్వాత, పార్టీ డ్యామేజ్ కంట్రోల్లోకి వెళ్లింది. మణిపూర్ యూనిట్ జేడీయూ అధ్యక్షుడు క్షేత్రమయుమ్ బీరెన్ సింగ్ను పార్టీ నుంచి తొలగించింది. దీంతో పాటు, మణిపూర్లో ఎన్ బీరెన్ సింగ్ నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వానికి మద్దతు కొనసాగిస్తామని పార్టీ ప్రకటించింది. మద్దతు ఉపసంహరణ వాదనలు నిరాధారమైనవి అని పార్టీ విడుదల చేసిన ప్రకటనలో పేర్కొంది. కేంద్ర నాయకత్వాన్ని సంప్రదించకుండానే మద్దతు ఉపసంహరించుకోవాలనే నిర్ణయాన్ని పునరుద్ఘాటిస్తూ సింగ్ ఒక లేఖ రాశారని ఆ ప్రకటన పేర్కొంది. %జీణఖ% తన బహిష్కరణకు క్రమశిక్షణా రాహిత్యమే కారణమని పేర్కొంది. రాష్ట్రంలో



జాతీయ స్థాయిలో భారతీయ జనతా పార్టీతో పొత్తు కొనసాగుతుందని జేడీయే నాయకత్వం స్పష్టం చేసింది. 2013లో తొలిసారిగా నరేంద్ర మోదీ ప్రధాని అభ్యర్థి అయిన తర్వాత బీజేపీతో జేడీయూ పొత్తును తెంచుకున్న సంగతి తెలిసిందే. నితీష్ కుమార్ ఈ నిర్ణయం మతతత్వానికి వ్యతిరేకంగా పోరాటం అని పేర్కొన్నారు. దీని తర్వాత బీహార్లో జేడీయూ భిన్నమైన మార్గాన్ని అవలంబించింది. ఆర్జేడీతో మహాకూటమిని ఏర్పాటు చేసింది. ఆ తర్వాత 2017లో ఆర్జేడీ, కాంగ్రెస్తో మహాకూటమిని నితీష్ కుమార్ విడదీసి మళ్లీ బీజేపీతో చేతులు కలపడం బీహార్ రాజకీయాల్లో పెద్ద పరిణామంగా భావించారు. బీజేపీ, జేడీయూ కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి నితీశ్ కుమార్ ముఖ్యమంత్రి అయ్యారు. ఆగస్టు 2022లో జేడీయూ మరోసారి బీజేపీతో పొత్తును తెంచుకుంది. నితీష్ కుమార్ దీనిని బీజేపీ కుట్ర, ఒత్తిడి రాజకీయం అని అభివర్ణించారు. దీని తర్వాత జేడీయూ ఆర్జేడీ, కాంగ్రెస్ తదితర పార్టీలతో కలిసి మహాకూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. బీహార్ రాజకీయాల్లో బీజేపీ, జేడీయూల కూటమి ఏర్పడి చాలాసార్లు తెగిపోయింది. అయితే, ప్రస్తుతం బీహార్లో భారతీయ జనతా పార్టీ, జనతాదళ్ యునైటెడ్ సంకీర్ణ ప్రభుత్వం నడుస్తోంది.




# జువైనల్ హెూమ్‌లో బాలికలకు మత్తు మందు?

విశాఖపట్నం : విశాఖలో బాలికల జువైనల్ హోమ్ దగ్గర బుధవారం ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. జువైనల్ హోమ్ గోడలు దూకి బయటకు వచ్చిన కొందరు బాలికలు రోడ్డుపై ఆందోళనలకు దిగారు. పెద్ద, పెద్దగా కేకలు వేస్తూ గొడవ సృష్టించారు. దీంతో.. ఆ వైపుకు వెళ్లే వాళ్లతో పాటు మీడియా సిబ్బంది బాలికల ఆందోళనలకు కారణాలపై ఆరా తీస్తున్నారు.

దీంతో.. ఆ ప్రాంతంలో ఉద్రిక్తత వాతావరణం ఏర్పడింది. వాళ్లు ఎందుకు ఆందోళనలకు దిగారనే విషయమై అనేక చర్చలు జరుతున్నాయి.బాలికలు జువైనల్ హోమ్ నుంచి బయటకు వచ్చి గోడవకు దిగిన విషయం తెలిసిన పోలీసులు వెంటనే స్పందించారు. సంఘటనా స్థలానికి చేరుకుని బాలికల్ని హోమ్ లోపలికి పంపించారు. ఈ క్రమంలోనే పెద్దగా కేకలు వేసిన బాలికలు.. హోం లోపల తమను సిబ్బంది వేధిస్తున్నారని, తీవ్రంగా కొడుతున్నారంటూ ఆరోపణలు చేశారు. తమను లోపల రక్షణ లేదని, తమకు కాపాడాలి అంటూ ఏడుస్తూ విన్నవించుకున్నారు. తమకు.. జువైనల్ హోం లోపల మత్తు మందు ఇచ్చి హింసిస్తున్నారంటూ.. సంచలన ఆరోపణలు చేశారు. దాంతో.. ఈ వ్యవహారం క్రమంగా తీవ్రమవుతోంది.బాలికలు ఆందోళనల విషయం తెలుసుకున్న రాష్ట్ర హోంశాఖ మంత్రి అనిత స్పందించారు. జువైనల్ హోం లోపల బాలికలకు ఎలాంటి వసతులు కల్పించారు.

వారి ఇబ్బందులు ఏంటో తెలుసుకోవాలని అధికారుల్ని ఆదేశించారు. మత్తు మందులు ఇచ్చి హింసిస్తున్నారన్న ఆరోపణలపై నిజానిజాలు నిగ్గు తేల్చాలని ఆదేశించిన రాష్ట్ర హోం మంత్రి.. బాలికల ఆరోపణలపై విశాఖ జిల్లా పోలీస్ కమిషనర్, కలెక్టర్తో ఫోన్లో మాట్లాడారు.ప్రభుత్వ ఉన్నతాధికారులు ఈ విషయాన్ని సీరియస్ గా తీసుకోవాలని ఆదేశించిన హోం మంత్రి.. మహిళా పోలీసు, తహసీల్దార్ నేతృత్వంలోని అధికారులు బాలికలతో మాట్లాడాలని ఆదేశించారు. తీవ్ర ఆరోపణలు వ్యక్తం అవుతున్న ఈ వ్యవహారంపై తక్షణమే విచారణ చేపట్టి సమగ్ర నివేదిక ఇవ్వాలని.. బాలికలు చేసిన ఆరోపణల్లో ఏమైనా వాస్తవాలు ఉంటే తక్షణమే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌ని ఆదేశించారు.

# ఏపీలో వరల్డ్ ట్రేడ్ సెంటర్లను ఏర్పాటు చేయండి



దావోస్: వరల్డ్ ట్రేడ్ సెంటర్స్ అసోసియేషన్ గ్లోబల్ చైర్ జాన్ డ్రూతో రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ దావోస్ బెల్వేడేర్ లో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్ లో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న విశాఖ, విజయవాడ, తిరుపతి నగరాల్లో వరల్డ్ ట్రేడ్ సెంటర్లను ఏర్పాటుచేయండి. ఆగ్నేయాసియా, మిడిల్ ఈస్ట్ ఆసియాతో భారత మార్కెట్ ను అనుసంధానించడానికి వీలుగా ఎపిలో ట్రేడ్ హబ్ ను ఏర్పాటు చేయండి. నెట్వర్క్ , ట్రేడ్ ఈవెంట్ల ద్వారా చిన్నతరహా పరిశ్రమలకు గ్లోబల్ మార్కెట్ యాక్సెస్ను అందించడానికి సహకారం అందించాలని కోరారు. జాన్ డ్రూ మాట్లాడుతూ.... వాణిజ్యం, పెట్టుబడుల ప్రోత్సాహానికి గ్లోబల్ నెట్ వర్క్ ఏర్పాటులో భాగంగా ప్రపంచవ్యాప్తంగా ప్రధాన నగరాల్లో 300 వరల్డ్ ట్రేడ్ సెంటర్లను నిర్వహిస్తున్నాం. ప్రస్తుతం భారత్ లో 13 డబ్ల్యుటిసి సెంటర్లు పనిచేస్తుండగా, 7 నిర్మాణంలో ఉన్నారు. మరో 9చోట్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు ఉన్నాయి. ఆఫ్రికా, ఆగ్నేయాసియా, లాటిన్ అమెరికా వంటి అభివృద్ధి చెందుతున్న మార్కెట్లపై దృష్టి సారించి ప్రపంచ వాణిజ్య నెట్వర్కుల్లో భారతదేశ మార్కెట్ ను సులభతరం చేయాలని భావిస్తున్నాం. భారతీయ వ్యాపారాలు, అంతర్జాతీయ మార్కెట్ల మధ్య భాగస్వామ్యాన్ని బలోపేతం చేయడం, ఇండియా బెస్ట్ ట్రేడ్ హబ్ లను ప్రాంతీయ మార్కెట్ లకు అనుసంధానించాలని తాము భావిస్తున్నట్లు చెప్పారు. ఎపిలో వరల్డ్ ట్రేడ్ సెంటర్లు ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలిస్తామని జాన్ డ్రూ చెప్పారు.

**ఎపిలో మెడిసిన్ ఫ్రం ద స్కై సేవలను ప్రారంభించండి!**

వరల్డ్ ఎకనమిక్ ఫోరం హెల్త్ కేర్ హెడ్ శ్యామ్ బిషన్ తో రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ దావోస్ కాంగ్రెస్ సెంటర్ లో భేటీ అయ్యారు. విజనరీ లీడర్, ఎపి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రూపొందించిన స్వర్ణాంధ్ర 2047 విజన్ డాక్యుమెంట్ లక్ష్యాలకు అనుగుణంగా అధునాతన సాంకేతికతతో అనుసంధానించి గ్లోబల్ స్టాండర్డ్స్ తో అందరికీ ఆరోగ్యం, పోషకాహారం, సంరక్షణ కల్పించాలన్నది మా లక్ష్యం. హెల్త్ కేర్ డెలివరీలో ప్రపంచ ప్రమాణాలను సాధించడం, అన్ని ఎఐ ఎనేబుల్ మెడికల్ హబ్ లను ఏర్పాటు చేయడం, యూనివర్సల్ వాల్యూ బేస్డ్ హెల్త్ కేర్ అందించడం, పౌరులందరికీ డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ రూపొదించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ప్రపంచంలో బెస్ట్ హెల్త్ కేర్ ప్రొవైడర్ గా ఎపిని నిలిపేందుకు స్థూల లక్ష్యాలతో బెంచి మార్కులను నిర్ణయించాం. ఆంధ్రప్రదేశ్ ను హెల్త్ కేర్ టెక్నాలజీ హబ్ గా మార్చేందుకు డబ్ల్యుఈఎఫ్ తరవున సహకారం అందించండి. స్వర్ణాంధ్ర 2047 లక్ష్యాలను సాధించేందుకు ఆంధ్రప్రదేశ్ కు సహకరించండి. ప్రపంచస్థాయి ఆరోగ్య ప్రమాణాలకు అవసరమైన శిక్షణా కార్యక్రమాలు చేపట్టేందుకు మద్దతునివ్వండి. క్యాన్సర్, డయాబిటిక్ రెటినోపతి వంటి వ్యాధుల నిర్ధారణ కోసం రోగనిర్ధారణ అల్గారిథమ్ లలో ఎఐ వినియోగానికి భారత్ చేస్తున్న ప్రయత్నాలకు మద్దతు ఇవ్వండి. ఆంధ్రప్రదేశ్ లో మెడిసిన్ ఫ్రం ద స్కై సేవలను ప్రారంభించాలని మంత్రి లోకేష్ విజ్ఞప్తిచేశారు. శ్యామ్ బిషన్ మాట్లాడుతూ... భారత్ లో మెడిసిన్ ఫ్రం ద స్కై కార్యక్రమాన్ని చేపట్టాలని భావిస్తున్నాం. ఆరోగ్య సంరకణ రంగంలో ఎఐ, ఇతర అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలను వినియోగించాలని యోచిస్తున్నాం, ఎపి ప్రభుత్వ ప్రతిపాదనలను పరిశీలిస్తామని చెప్పారు.

**ఇండస్ట్రియల్ పార్కులు, డాటా సెంటర్లలో పెట్టుబడులు పెట్టండి**

:టెమాసెక్ హోల్డింగ్స్ భారత స్టాటజిక్ ఇనిషియేటివ్ హెడ్ రవి లాంబాతో రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ దావోస్ బెల్వేడేర్ లో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ... శరగవేగంగా అభివృద్ధి చెందుతున్న ఆంధ్రప్రదేశ్ లో టెమాసెక్ గ్రూవు అనుబంధ సంస్థ క్యాపిటా ల్యాండ్ ద్వారా ఇండస్ట్రియల్ పార్కులు, డాటా సెంటర్లలో పెట్టుబడులు పెట్టండి. ఎపి ఇండస్ట్రియల్ క్లస్టర్లలో మోడల్ లో మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయండి. వైజాగ్, తిరుపతి నగరాల్లో కమర్షియల్ స్పేస్ ఏర్పాటు చేయండి. అనుబంధ సంస్థ సెంబ్ కార్ప్ తో కలసి రెన్యువబుల్ ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్ రంగాల్లో పెట్టుబడులు పెట్టండి. వైజాగ్, తిరుపతిలో సెమా టెక్ టెలీమీడియా ద్వారా డేటా సెంటర్లు, డాటా సెంటర్ పార్కుల ఏర్పాటుకు సహకరించండి. ఎపిలో మూడు అతిపెద్ద ఇండస్ట్రియల్ కారిడార్లు, 20 ఇండస్ట్రియల్ క్లస్టర్లు ఉన్నాయి. పవర్ ట్రాన్స్ మిషన్ ను బలోపేతం చేయడం, గ్రిడ్ స్థిరత్వాన్ని మెరుగుపర్చడం, బ్యాకప్ కోసం సెంబ్ కార్ప్ ఇండియా ద్వారా పెట్టుబడులు పెట్టాలని మంత్రి నారా లోకేష్ కోరారు. రవి లాంబా మాట్లాడుతూ... రాబోయే మూడేళ్లలో భారత ఫైనాన్షియల్ సర్వీసెస్, హెల్త్ కేర్ రంగాల్లో 10 బిలియన్ డాలర్ల పెట్టుబడులు పెట్టాలని భావిస్తున్నాం. 2028 నాటికి క్యాపిటా ల్యాండ్ ద్వారా భారత రియల్ ఎస్టేట్ రంగంలో పెట్టుబడులను రెట్టింపు చేయాలని అనుకుంటున్నాం. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రతిపాదనలపై సహచర ఎగ్జిక్యూటివ్ లతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని చెప్పారు.

**పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా నవీన ఆవిష్కరణలు జరగాలి**

ప్రపంచవ్యాప్తంగా వేగవంతంగా మార్పు చెందుతున్న సాంకేతికల నేపథ్యంలో పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా పాఠ్యాంశాలు ఉండేలా నవీన ఆవిష్కరణలు కోసం విద్యాసంస్థలు, కార్పొరేట్ ల భాగస్వామ్యంతో పనిచేయాల్సి ఉందని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. దావోస్ కుర్ పార్కు విలేజ్ లో జరిగిన ఎడ్యుకేషన్ గవర్నర్ల సమావేశంలో రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పాల్గొన్నారు. సమావేశంలో గ్లోబిస్ యూనివర్సిటీ ఫౌండర్, ప్రెసిడెంట్ యోషితో హోరి, మాంటెర్రీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ హయ్యర్ ఎడ్యుకేషన్ ప్రెసిడెంట్ డేవిడ్ గార్జా (మెక్సికో), పియర్సన్ సిఇఓ ఒమర్ అబోష్ (యుకె), యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ లండన్ ప్రెసిడెంట్ మిచైల్ స్పెన్స్ (యుకె), నెట్ వర్క్ ఫర్ టీచింగ్ ఎంటర్ ప్రెన్యూర్ షిప్ ప్రెసిడెంట్ జీన్ డానియేల్ లారోక్ (యుఎస్ఎ), కార్నర్ స్టోన్ ఆన్ డిమాండ్ సిఇఓ హిమాన్షు పల్సులే (యుఎస్ఎ), ఈటిఎస్ సిఇఓ అమిక్ సేవక్ (యుఎస్ఎ), ర్వాండా విద్యాశాఖ మంత్రి జోసెఫ్ సెంగిమన, యుఎఇ విద్యాశాఖ మంత్రి సారా ఆల్ అమిరి పాల్గొన్నారు. ప్రపంచవ్యాప్తంగా సాంకేతికతలో వేగవంతమైన మార్పులు చోటు చేసుకుంటున్న నేపథ్యంలో విద్యారంగం తీవ్రమైన సవాళ్లను ఎదుర్కొంటోంది. ఈ నేపథ్యంలో విద్యారంగంలో కీలకమైన ప్రాధాన్యతలు, సవాళ్లపై చర్చించడానికి వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ ఆధ్వర్యాన ఎడ్యుకేషన్ ఇండస్ట్రీకి చెందిన సిఇఓలు, విద్యారంగ నిపుణులతో సమావేశం ఏర్పాటు చేశారు.

# చదువుతోనే సంస్కారం

- ఆ చదువు మనకు ఎంత సంస్కారం నేర్పింది అన్నదే ముఖ్యం
- పదవ తరగతి అవగాహన సదస్సులో శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ట్రస్మా ప్రజ్ఞ సంయుక్తంగా నిర్వహించిన పదవ తరగతి అవగాహన సదస్సు కు ముఖ్య అతిథి శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ చిన్న చిన్న మెలకువలు నేర్చుకుంటే విజయం మనసంతామని అన్నారు కంటెంట్ లేని విద్య నేర్చుకున్న ప్రయోజనం లేదని అన్నారు విద్యను అభ్యసించేవారు దాని పూర్వ ఫలాలు కూడా తెలుసుకునే వారని ఇప్పుడు బట్టి పట్టడం తప్ప దాని పూర్వపదాల గురించి ఎవరు అధ్యయనం చేయడం లేదని దాని గురించిన పూర్తి సమాచారం తెలుసుకున్నప్పుడు మనకు ఈజీగా ఉంటదని అన్నారు విషయ పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని ప్రతి విషయం నేర్చుకోవాలని జిజ్ఞాస ఉంటే చదువులో రానివ్వవచ్చని అన్నారు విద్య నేర్చుకోవడమే కాదు విలువలతో కూడిన విద్యను అభ్యసించుడు అలవర్చుకోవాలని అన్నారు మంచి గుణగణాలు మంచి ప్రవర్తన సమాజం పట్ల సేవాభావంతో ఉంటే జీవితంలో రాణిస్తారని మనను ఇంకొకరు అన్వయించేలా మన ఎదగాలని అన్నారు విద్యార్థులు సమాజంలో సంస్కారం గౌరవంగా బ్రతికేలా ఉండాలని మనను కన్న తల్లిదండ్రులను తలవంపులు తెచ్చేలా ఉండకూడదని సమాజంలో తలెత్తి జీవించేలా చేయడమే వారికి మనమిచ్చే పెద్ద గిఫ్ట్ అని అన్నారు. ప్రజ్ఞ రాష్ట్ర అధ్యక్షులు యాదగిరి శేఖర్ రావు పదవ తరగతి పరీక్షలకు సమయం తక్కువ ఉన్నందున ఎటువంటి ఒత్తిడికి గురికాకుండా శ్రద్ధగా చదివి మంచి మార్కులు సాధించాలని విద్యతోపాటు నైతిక విలువలను సామాజంపట్ల సేవా భావంతో ఉంటూ దేశం మనకేమిచ్చిందనే కాకుండా రేవు దేశానికి నేనేమీ ఇవ్వాలి అనే విధంగా ఎదగాలని ఇప్పుడు ఒత్తిడిని జయించి విజయం సాధిస్తే భవిష్యత్తు మనదేనని ఆయన అన్నారు ప్రకృతి పట్ల ప్రజల పట్ల సమాజం పట్ల సేవా భావంతో ఉండాలని ఆయన పేర్కొన్నారు పదవ తరగతిలో వచ్చే మార్కులే ప్రతిదానికి కొలమానంగా తీసుకుంటారు కాబట్టి ప్రణాళికబద్ధంగా చదివి మంచి మార్కులు సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు శివరాత్రి యాదగిరి వరంగల్ జిల్లా ట్రస్మా అధ్యక్షులు వీరస్వామి, వరంగల్ జిల్లా ట్రెజరరీ జ్ఞానేశ్వర్ సింగ్ ,వర్కింగ్ ప్రెసిడెంట్ ఆడెపు శ్యామ్ ,ట్రస్మా రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీధర్, ట్రస్మా రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ ఎన్.వెంకటేశ్వరరావు, హైదరాబాద్ సెక్రటరీ రామకృష్ణ, మేడ్చల్ జిల్లా ట్రస్మా అధ్యక్షులు నాగరాజు, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ బాలరాజు, మేడ్చల్ జిల్లా కోశాధికారి పరుశురాం గౌడ్ ,రాష్ట్ర ఉపాధ్యక్షులు డానియల్ రాజ్, ట్రస్మా బాధ్యులు 2000మంది పైగా పదవ తరగతి విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఖబడ్దార్... గూండాల్లారా...

- ప్రజల స్థలాలు కబ్జా చేస్తే భరతం పడతాం
- ఎంపీ ఈటల రాజేందర్




తెలంగాణ బ్యూరో ప్రతినిధి: ప్రజలు వాళ్లకు సంబంధించిన జాగాల్లో ఇల్లు కట్టుకుంటే వాళ్లపై దౌర్జన్యం చేస్తే గూండాలు, భూ అక్రమార్కుల భరతం పడుతాం. చీల్చి చెండాడుతాం అని ఎంపీ ఈటెల రాజేంద్ర హెచ్చరించారు. బుధవారం బిజెపి తెలంగాణ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మల్కాజ్ గిరి ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడారు. మేడ్చల్ జిల్లా పోచారం మున్సిపాలిటీలోని 149 ఎకరాల్లో ఉన్న ఏకశిలా నగర్ లో నిన్న జరిగిన సంఘటన మీద తెలంగాణ వ్యాప్తంగా చర్చోపచర్చలు జరిగాయని అన్నారు.అంతిమన్యాయ నిర్ణేతలు ప్రజలే కాబట్టి వందల మంది బాధితులతో కలిసి ప్రజలకు నిన్న జరిగిన సంఘటన విషయంలో వాస్తవాలు తెలియజేస్తున్నాను.పార్లమెంటు సభ్యుడిగా గెలిచిన తర్వాత ప్రతినిత్యం హైదరాబాద్ తో పాటు మల్కాజ్ గిరి పార్లమెంటు పరిధిలో జరిగిన అనేక దుర్మార్గాలు, పేదల సమస్యలపై పోరాటం పోరాటం చేస్తున్నానన్నారు. రేవంత్ ప్రభుత్వం హైడ్రా అనే ఒక సంస్థను ఏర్పాటు చేసి అకారణంగా, దుర్మార్గంగా వ్యవహరిస్తోంది. 40-50 ఏళ్ల క్రితం ఆనాటి ప్రభుత్వాలు చెరువుల పక్కన, లే-అవుట్లలో పట్టాలు ఇస్తే ఇండ్లు కట్టుకున్నారు. ఆనాడు హైదరాబాద్ కు వలస వచ్చే పేద ప్రజానీకానికి టైగర్ నరేంద్ర గారు నుంచి మొదలు బద్దం బాల్ రెడ్డి గారు, దత్తాత్రేయ గారి లాంటి బీజేపీ నాయకులు పేదలకు అండగా ఉండి ప్రభుత్వ భూముల్లో గుడిసెలు నిర్మించారు. ఈ చరిత్ర ప్రజలకు తెలుసు.గతంలో బాలాజీ నగర్, జవహర్ నగర్ లలో కట్టుకున్న ఇండ్లను కూల్చే ప్రయత్నం చేస్తే కాపాడుకునేలా బిజెపి పోరాటం చేసింది. పేదలకు జాగలు ఇచ్చి, ఇండ్లు కట్టించిన పార్టీ బిజెపి. ఇప్పుడు అవే ప్రాంతాల్లో మళ్లీ హైడ్రా పేరుతో కట్టుకున్న ఇండ్లను నేలమట్టం చేస్తుంటే, అనేక ఒత్తిళ్లను ఎదుర్కొని బిజెపి పక్షాన బాధితులకు అండగా నిలిచాం అని అన్నారు..మూసీనది ప్రక్షాళన జరగాలంటే మూసీకి ఇరువైపులా 300 మీటర్లలో ఇండ్లన్నీ కూలగొట్టి భూములు గుంజుకొని మల్టీనేషనల్ కంపెనీలకు అప్పగించాల్సిన అవసరం లేదు. మూసీకి రెండు దిక్కులా ఇండ్లు కూల్చే సమయంలో బిజెపి ఎంపీగా పార్టీ తరవున బాధితులకు అండగా నిలబడ్డం. బాధితుల నుంచి వందల కొలది దరఖాస్తులు వచ్చాయి. దీనిపై మల్కాజ్ గిరి కలెక్టర్ గారికి ప్రతినిత్యం ఫోన్ లో సంప్రదించి పరిష్కరించాలని కోరాం.నగరంలో గుండాలు, రియల్ ఎస్టేట్ వ్యాపారుల ప్రభావం ఉంటుంది. రియల్టర్ల పేరిట భూముల ఆక్రమణలతో దౌర్జన్యం చేశారు. దీనిపై రాచకొండ సీపీ గారికి ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా పరిష్కారం చూప లేదన్నారు. భూ ఆక్రమణల విషయంలో పోలీసు అధికారులకు ఫోన్ చేసి వివరించినా, పై అధికారుల ఒత్తిళ్లతో చర్యలు తీసుకోలేదు. పోలీసులు, రెవెన్యూ అధికారులు న్యాయం చేయకపోవడంతో.. బాధితులకు న్యాయం చేసేందుకు మేం అండగా నిలిచాం అని స్పష్టం చేశారు.

# ఏడాదిలోగా నారాయణపూర్ ప్రాజెక్టు పూర్తి

- ప్రజాపాలన గ్రామసభ కార్యక్రమంకు హాజరైన మంత్రులు
- కార్యక్రమంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పలు కీలక ప్రకటనలు



తెలంగాణ బ్యూరోప్రతినిధి: చొప్పదండి నియోజకవర్గం నారాయణపూర్ గ్రామంలో జరిగిన ప్రజాపాలన గ్రామసభ కార్యక్రమంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పలు కీలక ప్రకటనలు చేశారు. నారాయణపూర్ ప్రాజెక్టు పనులను త్వరగా పూర్తి చేస్తామని హామీ ఇచ్చిన ఆయన, ప్రాజెక్టు నిర్మాణానికి కేవలం రూ. 80 కోట్లు ఖర్చు చేసి, నీటిని ఆయకట్టుకు అందజేయాలని ప్రభుత్వ ప్రణాళిక ఉందన్నారు. నారాయణపూర్ ప్రాజెక్టు పూర్తయిన తరువాత దాదావు 70,000 ఎకరాల భూమి సాగులోకి వస్తుందని మంత్రి పేర్కొన్నారు. నారాయణపూర్ గ్రామాన్ని ముంపు గ్రామంగా ప్రకటించి, నిర్వాసితులకు న్యాయం చేయడం కూడా తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని చెప్పారు. గతంలో బీఆర్ఎస్ పాలనలో కేవలం 40,000 మందికే రేషన్ కార్డులు అందినప్పటికీ, తమ ప్రభుత్వం ఈ సంఖ్యను విస్తరిస్తుందని మంత్రి చెప్పారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు అందిస్తామని, రేషన్ ద్వారా 6 కిలోల సన్నబియ్యం ఉచితంగా అందజేయనున్నట్లు తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. వ్యవసాయ భూములు కలిగిన రైతులకు ఏడాదికి రూ. 12,000 ఆర్థిక సహాయం అందించనున్నట్లు చెప్పారు. భూమిలేని రైతు కూలీలకూ ఇదే విధంగా ఆర్థిక సహాయం అందజేయ నున్నట్లు ఆయన ప్రకటించారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభాలు చేకూర్చడమే తమ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రజల సంక్షేమం కోసం తమ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని, ప్రతి ఒక్కరి జీవితాల్లో మార్పు తీసుకురావడం తమ ప్రధాన లక్ష్యమని ఆయన అన్నారు.

## భూమి లేని పేదలందరికీ

# ఇందిరమ్మ ఆత్మీయ భరోసా

- 12,000 అందుకునే వారిని ఎంపిక చేయండి
- ఉపాధి జాబ్ కార్డు, 20 రోజుల పని దినాల నిబంధనలు ఎత్తివేయాలని గ్రామసభల్లో నిరసన
- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ డిమాండ్





తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ఇందిరమ్మ భరోసా లబ్ధిదారులకు కచ్చితంగా ఉపాధి జాబ్ కార్డు , 20 రోజులు పని దినాలు ఉండాలి అనే నిబంధనలను తొలగించాలని, భూమి లేని పేదలందరిని అర్హులుగా గ్రామసభల్లో ప్రకటించాలని రాష్ట్రవ్యాప్తంగా గ్రామ సభల్లో నిరసనలను తెలియజేసి దరఖాస్తులు ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ పిలువునిస్తున్నది . ప్రభుత్వం ఆర్భాటంగా తీసుకున్న ప్రజా పాలన దరఖాస్తులలో భూమిలేని వ్యవసాయ కార్మికులు ఎంతమంది ఉన్నారో ప్రభుత్వం బహిరంగ ప్రకటన చేయాలని కోరుతున్నాం, కాంగ్రెస్ పార్టీ గత ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్నట్లు భూమి లేని పేదలందరికీ ఇందిరమ్మ భరోసా ఇస్తామన్న వాగ్దానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నాం. గ్రామ సభల్లో 20 మంది 30 మందిని మాత్రమే లబ్ధిదారులుగా ప్రకటించే చర్యలకు స్వస్తి పలకాలని కోరారు. మన రాష్ట్రంలో ప్రభుత్వ లెక్కల ప్రకారం 52.78 లక్షల జాబ్ కార్డులలో 1, 11, 31, 284 మంది కూలీలు పని కోసం పేర్లు నమోదు చేసుకొని ఉన్నారు . వీరిలో గత సంవత్సరం 56, 78, 097 మంది కూలీలకు మాత్రమే పనిని కల్పించారు . పని చేయడానికి సిద్ధంగా ఉన్న సగం మందికి పైగా ప్రభుత్వం పని చూపలేకపోయింది. ఇప్పుడు ప్రభుత్వం ఉపాధి కార్డు , పని దినాలను లబ్ధిదారులకు క్రైటీరియాగా తీసుకోవడం అంటే లబ్ధిదారుల సంఖ్యను కుదించటం తోపాటు నిజమైన వ్యవసాయ కూలీలుగా ఉన్న అనేకమందిని ఈ పథకానికి దూరం చేయడమే అవుతుంది. తెలంగాణ ఏర్పడిన తర్వాత ఈ పది ఏండ్ల కాలంలో ఒక్క జాబు కార్డు కూడా ప్రభుత్వం ఇవ్వలేదు. పాత కార్డులలో కొత్తగా ఏది వచ్చిన పిల్లల పేర్లను యాడ్ చేసే అవకాశం కూడా కల్పించలేదు. బిజెపి కేంద్రంలో అధికారంలోకి వచ్చిన దగ్గర నుండి ఉపాధి హామీ పనిని పేదలకు దూరం చేయడానికి అనేక విధాన పరమైన చర్యలు చేపట్టింది. ఉపాధి జాబ్ కార్డు ఆధార్ కార్డు బ్యాంక్ అకౌంట్ లో నంబర్ల లింకు పేరుతో ఈ కాలంలో 7.5 కోట్ల జాబ్కారులను తొలగించారు. మన తెలంగాణ రాష్ట్రంలో కొత్తగా నగర పంచాయతీలు , మండల కేంద్రాలు , మున్సిపల్ కార్పొరేషన్ లు ఏర్పాటు పేరుతో అనేక గ్రామాలను విలీనం చేయడం వలన లక్షలాది మంది జాబ్ కార్డులు , పనిని కోల్పోయారు . పని ప్రదేశంలో ఉదయం సాయంత్రం ఫోటోల అప్లోడింగ్ పేరుతో ఆన్లైన్ మస్టర్ పద్ధతి అమలు చేశారు. ఫలితంగా పనిచేసిన కూలీల ఫోటోలు ఆన్లైన్లో అప్లోడ్ కాకపోవడంతో జాబ్ కార్డులలో పని దినాలు నమోదు కాని వారు లక్షల మంది ఉన్నారు. పని కోసం దరఖాస్తు పెట్టుకున్న వారిలో ఒంటరి మహిళలు, ముసలివారు, వికలాంగుల ఉన్నారనే నెపంతో అనేకమందికి ప్రభుత్వ అధికారులు పని చూపలేదు. పట్టణ పేదలకు ఉపాధి పని పెడతామన్న గత టిఆర్ఎస్ పాలకుల మాటలు నేటి కాంగ్రెస్ ప్రభుత్వం వాగ్దానం నీటి మూటలుగానే మిగిలాయి తక్షణమే ప్రభుత్వం వునరాలోచన చేసి పట్టణ పేదలను కూడా ఈ పథకానికి లబ్దారులుగా ఎంపిక చేయాలని డిమాండ్ చేశారు.

## ఎంతమందికి రుణమాఫీ చేశారో

# శ్వేతపత్రం విడుదల చేయాలి

- కాంగ్రెస్ పార్టీపై తీవ్ర విమర్శలు చేసిన ఎమ్మెల్యే హరీష్ రావు
- సీఎం రేవంత్ మాటలను నమ్మి రైతులు ఆగం అయ్యారంటూ వ్యాఖ్యలు



తెలంగాణ బ్యూరోప్రతినిధిః సిద్దిపేటలో బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు కాంగ్రెస్ పార్టీపై తీవ్ర విమర్శలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పనుల కోసం ప్రజలు ఎన్ని సార్లు దరఖాస్తులు పెట్టాలని ప్రశ్నించారు. దరఖాస్తు పెట్టినప్పుడల్లా 40 రూపాయల వరకు ఖర్చు అవుతుందని, దరఖాస్తుల పేరుతో కాలయాపన చేస్తున్నారని ఆయన అన్నారు. ఇదిలా ఉంటే, గతంలో ఇచ్చిన దరఖాస్తులను ఆన్లైన్లో నమోదు చేయకుండా మూలకు పడేశారని, దరఖాస్తుల పేరుతో ప్రజలను మోసం చేస్తున్నారని ఆయన విమర్శించారు. అబద్ధాల వునాదులపై కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని ఆయన ఆరోపించారు. అదేవిధంగా, ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ తమ మోసం విధానాలను ప్రకటించిందని అన్నారు/ రుణమాఫీ అయిపోయిందని సీఎం రేవంత్ హైదరాబాద్ లో మాట్లాడుతున్నారని.. కానీ, ప్రజాపాలనలో రుణమాఫీ కాలేదని, దరఖాస్తులు వస్తున్నాయని హరీష్ రావు అన్నారు. సీఎం రేవంత్ మాటలను నమ్మి రైతులు ఆగం అయ్యారని, పూర్తి రుణమాఫీ చేస్తానని చెప్పారు కానీ, పాక్షిక రుణమాఫీ చేస్తున్నారని ఆయన వ్యాఖ్యానించారు. సీఎం రేవంత్ సిద్దిపేటకి వస్తారా? లేకపోతే ఆయన గ్రామం కొండారెడ్డిపల్లికి పోదామా చెప్పాలి అంటూ హరీష్ రావు ఎద్దేవా చేశారు. సీఎం రేవంత్ ఇంతవరకు గ్రామ సభలు నిర్వహించే సమయంలో పోలీసులను అడ్డంగా పెట్టుకున్నారని, దమ్మంటే సీఎం రేవంత్ గ్రామ సభలకు రావాలని ఆయన అన్నారు. మహబూబ్ నగర్ లో నవంబర్ 30 నాడు 2750 కోట్లు ఇస్తున్నానని చెప్పారని.. కానీ, సీఎం రేవంత్ డమ్మీ చెక్ ఇచ్చారా? అని హరీష్ రావు ప్రశ్నించారు.మోసాలు తప్ప నీతి, నిజాయితీ లేనిది ఈ కాంగ్రెస్ ప్రభుత్వం.. ఎన్ని రుణమాఫీలు, ఎంతమందికి చేశారో శ్వేతపత్రం విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. మరిన్ని సంఘటనలను గుర్తు చేస్తూ, వానాకాలం రైతుభరోసా ఎప్పుడు ఇస్తారో రేవంత్ చెప్పాలని హరీష్ రావు అన్నారు. నిన్న ముగ్గురు రైతులు ఆత్మహత్య చేసుకున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

# గర్జిస్తున్న బీసీలు

- చట్ట సభల్లో 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్
- రాజ్యాధికారంలో వాటా ఇవ్వాల్సిందే!
- కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలి
- ఏ వర్గాలకు లేని క్రిమిలేయర్ బీసీలకే ఎందుకు
- పార్లమెంటులో బీసీ బిల్లు పెట్టి ఆమోదింప జేయాలి
- అగ్రకులాలకు అడగకుండానే 10 శాతం రిజర్వేషన్లు
- గత 50 ఏళ్లుగా చేస్తున్న బీసీల పోరాటాలను పట్టించుకోరా?
- దేశ వ్యాప్తంగా ఉద్యమిస్తాం..కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తెస్తాం
- జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య



తెలంగాణ బ్యూరోప్రతినిధిః రాజ్యాధికారంలో వాటా ఇవ్వాలని బీసీలు డిమాండ్ చేస్తున్నారు. రాజ్యాధికారంలో వాటా ఇవ్వకుండా ఇంకెంత కాలం మోసం చేస్తారని ప్రశ్నిస్తున్నారు. గత 50 ఏళ్లుగా బీసీల డిమాండ్లు, హక్కుల కోసం జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను నిలదీస్తున్నారు. తెలుగు రాష్ట్రాల్లోని బీసీల్లో చైతన్యం నింపిన కృష్ణయ్య బీసీల హక్కులకై తెగించి పోరాటం చేయాలని పిలువునిచ్చారు. అడగకుండానే అగ్రకులాలకు ఆగమేఘాల మీద 10 శాతం రిజర్వేషన్లు కల్పించిన కేంద్ర ప్రభుత్వం ఒక్క రోజులోనే బిల్లు పాస్ చేయించడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పార్లమెంటులో బీసీ బిల్లును పెట్టి, బీసీలకు చట్ట సభల్లో 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు. అందుకోసం బీసీ కుల, ఉద్యోగ, విద్యార్థి సంఘాలను సంఘటితం చేస్తున్నారు. వచ్చే నెల 6., 7 తేదీల్లో ఢిల్లీలో బీసీల డిమాండ్ల పై దీక్ష చేస్తున్నట్లు ప్రకటించారు. స్వాతంత్రం వచ్చి ఏడు దశాబ్దాలు గడిచిపోయినా..బీసీలకు రాజ్యాధికారంలో వాటా ఎందుకు కల్పించడం లేదని ప్రశ్నించారు. దేశంలో 70 కోట్లకు పైగా ఉన్న బీసీలకు ఒక ప్రత్యేక మంత్రిత్వ శాఖ లేకపోవడం మన దౌర్భాగ్యం అన్నారు. బీసీలను కేవలం ఓటు బ్యాంకుగానే పరిగణిస్తున్న రాజకీయ పార్టీలకు త్వరలో గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. బి.సి లకు అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలలో 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలి డిమాండ్ చేస్తూ ఓబీసీ జాతీయ సెమినార్లు జరపాలని ఫిబ్రవరి 6 మరియు 7న చలో ఢిల్లీ కార్యక్రమం ఏర్పాటు చేసి చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి కార్యక్రమానికి ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ, కర్నాటక, ఒరిస్సా రాష్ట్రాల నుండి పెద్ద యెత్తున పోల్గొంటారని తెలిపారు. అన్ని రాజకీయ పార్టీలు బి సి లను ఓటు బ్యాంకు గా వాడుకుంటున్నారు. రాజ్యాధికారంలో వాట ఇవ్వకుండా 75 సం.లుగా అన్యాయం చేస్తున్నారు. జెండాలు మోసుకుంటు, జిందాబాద్ ల నినాదాలు ఇస్తూ బిసిలను వాడుకుంటున్నారని అన్నారు. బిజెపి పార్టీ బీసీ వర్గానికి చెందిన నరేంద్ర మోడీని ప్రధానమంత్రిగా చేశారు. ఇటీవల నలుగురు గవర్నర్లు బి.సి వర్గానికి చెందిన వారిని నియమించారు. జాతీయ బీసీ కమిషన్ కు రాజ్యాంగ బద్ధమైన హోదా ఇచ్చారు. కేంద్రంలో బి.సి రిజర్వేషన్లను వర్గీకరించడానికి కమిషన్ ను నియమించాలి. ఇంకా మిగిలింది బీసీలకు చట్టసభల్లో 50 శాతం రిజర్వేషన్లు కల్పించి బీసీలకు సామాజిక న్యాయం కల్పించామన్నారు. కేంద్రంలో బి.సి.లకు ప్రత్యక మంత్రిత్వ శాఖ పెట్టాలి అని డిమాండ్ చేశారు. మనది ప్రజాస్వామ్య దేశం. ఈ దేశం లో ని ప్రతి కులానికి, సామాజిక వర్గానికి వారి వారి జనాభా ప్రకారం విద్య ఉద్యోగ రాజకీయ రంగాలలో ప్రాతినిధ్యం కల్పించడం ప్రజాస్వామ్య మౌలిక లక్షణం. బీసీలకు విద్య ఉద్యోగాలలో రిజర్వేషన్లు కల్పించారు. కానీ రాజకీయ రంగంలో బీసీలకు రిజర్వేషన్లు కల్పించలేదు. రాజ్యాంగ రచన సమయంలోనే బి.సి లకు రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలి. కానీ కల్పించలకుండ అన్యాయ చేశారు. 75 సంవత్సరాల కాలంలో 121 సార్లు రాజ్యాంగ సవరణ బిల్లును పార్లమెంటులో పెట్టారు కానీ బీసీలకు రాజ్యాధికారం లో వాటా కల్పించడానికి పార్లమెంటులో బీసీ బిల్లు పెట్టలేదన్నారు. ఇప్పటికైనా బీసీలకు రాజ్యాంగబద్దమైన హక్కులు కల్పించాలని డిమాండ్ చేశారు.

# ప్రపంచానికి దడ పుట్టిస్తున్న పెద్దన్న నిర్ణయాలు



## అక్రమ వలసదారులను వెనక్కి పంపునున్న అమెరికా
## జన్మతః పౌరసత్వ హక్కును రద్దుచేసిన డొనాల్డ్ ట్రంప్

**అమెరికా అధ్యక్షుడిగా బాధ్యతల చేపట్టిన వెంటనే అక్రమ వలసలపై డొనాల్డ్ ట్రంప్ చేసిన ప్రకటన లక్షల మంది విదేశీయులను ఆందోళనకు గురిచేస్తోంది. అమెరికాకు అక్రమంగా వచ్చినవారిని వెనక్కి పంపడం ఖాయమని ట్రంప్ చేసిన ప్రకటన వణికిస్తోంది. తాత్కాలిక వీసాలపై వచ్చినవారిదీ ఇదే పరిస్థితి. సరైన పత్రాల్లేకుండా అమెరికాలో నివసిస్తున్న విదేశీ పౌరుల సంఖ్య దాదాపు 1.40 కోట్లు ఉంటుందని అంచనా. వీరిలో సుమారు 7.25 లక్షల మంది భారతీయులే. మెక్సికో, ఎల్ సాల్వెడార్ పౌరుల తర్వాతి స్థానం మనోళ్లదే. యరిన్ని వివరాలలోకి వెళితే...**

అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ పదవి చేపట్టగానే.. తనదైన స్టైల్లో పాలన మొదలుపెట్టారు. ఏకంగా డజన్ల కొద్దీ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్లపై ఆయన సంతకం చేశారు. తొలి ఎనిమిది ఆదేశాలపై సంతకం చేసిన అనంతరం పెన్నును జనంలోకి విసిరేసి ఉత్సాహపర్చారు. దీంతోపాటు మాజీ అధ్యక్షుడు బైడెన్ జారీ చేసిన 78 ఆదేశాలను ట్రంప్ వెనక్కి తీసుకొన్నారు. ప్యారిస్ పర్యావరణ ఒప్పందం నుంచి వైదొలగడం, ప్రభుత్వాన్ని ఆయుధంలా ప్రత్యర్థులపై వాడటం, వాక్ స్వేచ్ఛకు రక్షణ, దీంతోపాటు జీవన వ్యయాల సంక్షోభంపై దృష్టిపెట్టాలని అన్ని ఏజెన్సీలకు మార్గదర్శకాలు, ప్రభుత్వ ఉద్యోగులు కచ్చితంగా కార్యాలయాలకు వచ్చి విధుల్లో హాజరుకావాలన్న ఆదేశాలు ఉన్నాయి. అంతేకాదు.. కెనడా, మెక్సికోలపై ఫిబ్రవరి 1వ తేదీ నుంచి 25శాతం అదనపు సుంకాలు విధించనున్నట్లు ట్రంప్ అల్టిమేటమ్ జారీ చేశారు.

### లక్షలాది భారతీయులు ఇంటికే

అక్రమ వలసలను అడ్డుకునేందుకు సరిహద్దుల్లో ఎమర్జెన్సీ విధించి.. మరిన్ని బలగాలను మోహరిస్తామని ట్రంప్ ప్రకటించారు. చట్టవిరుద్ధంగా నివసిస్తున్న విదేశీ పౌరులను అందర్నీ గుర్తించి.. వారిని తిరిగి వారి వారి దేశాలకు పంపించేందుకు ట్రంప్ యంత్రాంగం చర్యలు మొదలుపెట్టింది. అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన వెంటనే దీనిపై స్పష్టమైన అధికారిక ఆదేశాలు వెలువరించారు. జో బైడెన్ హయాంలో గత ఏడాది 1,529 మంది భారతీయుల సహా వివిధ దేశాలకు చెందిన పౌరులను ఈ కారణాలతోనే స్వదేశానికి పంపారు. ట్రంప్ రాకతో ఈ పరిస్థితి ఇంకా తీవ్రమవుతుందనే ఆందోళన వ్యక్తమవుతోంది. ఇప్పటి వరకూ ఒక యాప్ ద్వారా దరఖాస్తు చేసుకుని, సరిహద్దులు దాటి అమెరికాలోకి వచ్చేందుకు అవకాశం ఉండేది. కానీ, ట్రంప్ దీనికి చెల్లుచీటీ రాశారు. కాగా ట్రంప్ ఇచ్చిన హామీలకు కట్టు బడి ఉండాలని మోదీ ప్రభుత్వం భావిస్తోందని.. తత్ఫలితంగా వాణిజ్య యుద్ధాన్ని నివారించేందుకు, ట్రంప్నకు సహకరించేందుకు ఇది ముందస్తు ఆలోచన అని అంతర్జాతీయ నిపుణులు విశ్లేషిస్తున్నారు.

### మస్కుకు షాక్..

విద్యుత్తు వాహనాలపై ట్రంప్ నిర్ణయం ఎలక్ట్రికల్ కార్ల కంపెనీ టెస్లా యజమాని మస్కు కొంత షాక్కు గురిచేసింది. 2030 నుంచి విక్రయించే కొత్త కార్లలో కనీసం 50శాతం విద్యుత్తు వాహనాలు ఉండాలంటూ బైడెన్ తీసుకొన్న నిర్ణయాన్ని ట్రంప్ తొలగించారు

### లేఆఫ్‌లు ఇచ్చేందుకు సిద్ధం

ఫెడరల్ డైవర్సిటీ, ఈక్విటీ, ఇన్క్లూజన్ సిబ్బంది అందరికీ లేఆఫ్ లు ఇచ్చేందుకు సిద్ధమయ్యారు. ఈ మేరకు వారందరినీ సెలవులో ఉంచాలని ఆదేశిస్తూ ట్రంప్ కార్యవర్గం ఓ మెమో జారీ చేసింది. అమెరికా ) ఫెడరల్ ప్రభుత్వానికి చెందిన డైవర్సిటీ, ఇన్క్లూజన్ ప్రోగ్రామ్లను నిర్వీర్యం చేస్తూ ట్రంప్ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్పై సంతకం చేశారు. ఈ నేపథ్యంలోనే సిబ్బంది నిర్వహణ కార్యాలయం మెమో విడుదల చేసింది. దాని ప్రకారం.. డైవర్సిటీ, ఈక్విటీ, ఇన్క్లూజన్ (డీఈఐ) సిబ్బంది అందరినీ బుధవారం సాయంత్రం 5 గంటల్లోగా (అమెరికా కాలమానం ప్రకారం) వేతనంతో కూడిన సెలవుపై పంపించాలని సంబంధిత ఏజెన్సీలకు ఆదేశాలు అందాయి. ఈ విభాగాలకు చెందిన అన్ని వెబ్ పేజీలను కూడా ఈ గడు వులోగా తొలగించాలని ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు. డీఈఐ సంబంధిత శిక్షణ కార్యక్రమాలను తక్షణమే ముగించాలని ఏజెన్సీలకు సూచించారు. ఈ విభాగాలు చేసుకున్న ఒప్పందాలను కూడా రద్దు చేయాలని ఆదేశించారు. ఇప్పటికే కొన్ని వెబ్ సైట్లను తొలగించారు. వచ్చే శుక్రవారం నాటికి వీరికి లేఆఫ్లు ఇచ్చి ఫెడరల్ సిబ్బంది సంఖ్యలో కోత విధించాలని ట్రంప్ సర్కారు భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఉద్యోగాల కోతపై నూతన అధ్యక్షుడి యంత్రాంగం నుంచి ఇంకా ప్రకటన వెలువడలేదు. అయితే, తాజా నిర్ణయం ఎంతమందిపై ప్రభావం చూపనుందనేదానిపై ఇంకా స్పష్టత లేదు.

### ఇకపై పాఠశాలలు, చర్చిలలోనూ అక్రమ వలసదారుల అరెస్టు..

చర్చిలు, పాఠశాలల్లో అక్రమ వలసదారులు ఉంటే అరెస్టు చేయకూడదనే గత నిబంధనను తాజాగా ట్రంప్ (%ఱతీబఎజూ%) ప్రభుత్వం తొలగించింది. దాంతో ఇకపై పాఠశాలలు, చర్చిలలోనూ అక్రమ వలసదారుల అరెస్టుకు వీలు కలుగుతుంది. ఈ తొలగింపు వల్ల ఇమ్మిగ్రేషన్ అండ్ కస్టమ్స్ ఎన్ఫోర్స్మెంట్, కస్టమ్స్ అండ్ బోర్డర్ ప్రొటెక్షన్ అధికారులు అరెస్టులను వేగవంతం చేసేందుకు అనుమతి లభించినట్లయింది. హంతకులు, రేపిస్టులను పట్టుకోవడానికి తాజా ఉత్తర్వులు దోహదపడతాయని డిపార్ట్మెంట్ ఆఫ్ హోమ్లాండ్ సెక్యూరిటీ ఈ నిర్ణయాన్ని సమర్థించింది.

### క్యాపిటల్పై దాడి కేసులు రద్దు

యూఎస్ క్యాపిటల్పై దాడి చేసిన తన మద్దతుదారులకు ఉప శమనం కల్పించారు. ఈమేరకు ఆయన ఎగ్జిక్యూటివ్ ఆర్డర్లపై సంతకాలు చేశారు. 2021 జనవరి 6 నాటి దాడుల్లో పాల్గొన్న 1500 మందికి ట్రంప్ క్షమాభిక్ష కల్పించారు. వారిపై పెండింగ్లో ఉన్న కేసులు కొట్టివేయాలని అటార్నీ జర్నల్కు ఆదేశాలు జారీ చేశారు. అధ్యక్ష బాధ్యతలు చేపట్టాక తన మద్దతుదారులకు క్షమాభిక్ష ప్రసాదిస్తానని ట్రంప్ ఎన్నికల సమయంలోనే హామీ ఇచ్చారు. తాజాగా ఆ హామీ మేరకు నిర్ణయం తీసుకున్నారు.

### సుంకాల విషయంలో తగ్గేదేలే


. ఇప్పటికే కెనడా, మెక్సికోలపై అదనపు టారీఫ్లు విధించేలా ఆదేశాలను ఇస్తానని ప్రకటించిన ఆయన.. తాజాగా చైనా పైనా గురిపెట్టారు. త్వరలోనే దానిపై సుంకాలకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వనున్నట్లు వెల్లడించారు. డ్రాగన్కు ఇప్పుడు ఫిబ్రవరి భయం పట్టుకుంది. “ఫెంటనిల్ డ్రగ్స్ చైనా వివిధ మార్గాల్లో మెక్సికో, కెనడాకు తరలిస్తోందన్నది వాస్తవం. దాని ఆధారంగానే ఆ దేశంపై 10శాతం అదనపు సుంకాలు విధించే అంశాన్ని పరిశీలిస్తున్నాం. ఈ విషయంపై మా బృందంతో చర్చలు జరిపాం. ఫిబ్రవరి 1వ తేదీ నుంచి వీటిని అమలు చేయాలని భావిస్తున్నాం” అని ట్రంప్ ప్రకటించారు. ఓపెన్ ఏఐ సీఈఓ శామ్ ఆల్ట్మన్, ఒరాకిల్ సీటీవో ల్యారీ ఎల్లిసన్, సాఫ్ట్బ్యాంక్ సీఈఓ మసయోషి సన్తో కలిసి వైట్హౌస్లో నిర్వహించిన సంయుక్త మీడియా సమావేశంలో కొత్త అధ్యక్షుడు ఈ విషయాన్ని వెల్లడించారు.

## జో బైడెన్ ఇచ్చిన 78 ఆదేశాల రద్దు

అగ్రరాజ్యానికి రెండోసారి అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన డొనాల్డ్ ట్రంప్ పాలనలో దూకుడు పెంచారు. ఇప్పటికే గత అధ్యక్షుడు జో బైడెన్ ఇచ్చిన 78 ఆదేశాలను రద్దు చేస్తూ డజన్ల కొద్దీ కార్యనిర్వాహక ఆదేశాలను (ఎగ్జిక్యూటివ్ ఆర్డర్లు) జారీ చేశారు.



## జన్మతః పౌరసత్వంకు మంగళం



అమెరికాలో ఉంటున్న అక్రమ వలసదారులకు నూతన అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పెద్ద షాక్ ఇచ్చారు. జన్మతః పౌరసత్వం దక్కే విధానానికి మంగళం పాడేశారు. అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన వెంటనే ట్రంప్ సంచలన నిర్ణయాలకు తెరతీశారు. అంతా ఊహించినట్లుగానే తనకున్న అసాధారణ అధికారాలు ఉపయోగించుకొని పదుల సంఖ్యలో ఎగ్జిక్యూటివ్ ఆర్డర్లు జారీ చేశారు. దీనివల్ల కూడా ఎక్కువ మంది భారతీయులకే. అమెరికా జనాభాలో దాదాపు 50 లక్షల (1.47 శాతం) మంది భారతీయులు ఉండగా... వీరిలో మూడోవంతు మంది అక్కడ పుట్టినవారు. మిగతా వారంతా వలసదారులు. తాత్కాలిక వీసాపై అగ్రరాజ్యానికి వెళ్లి.. గ్రీన్‌కార్డుకోసం వేచిచూస్తున్నవారిక పుట్టిన పిల్లలకు ఇకపై అమెరికా పౌరసత్వం లభించదు.

## డ్రగ్ డీలర్ రాస్ విలియంకు క్షమాభిక్ష



పలు కేసుల్లో దోషులను ట్రంప్ విడుదల చేస్తున్నారు. ఈ క్రమంలో సిల్క్రోడ్ డార్క్వెబ్ వ్యవస్థాపకుడు రాస్ విలియం ఉల్బ్రిచ్ట్ ను క్షమించారు. ఇంటర్నెట్ వేదికగా విస్తృతస్థాయిలో నేర సామ్రాజ్యాన్ని ఏర్పాటు చేశారన్న అభియోగాలపై అమెరికా న్యాయస్థానం రాస్ విలియంకు 2015లో జీవితఖైదు విధించింది. సిల్క్రోడ్ ఇ-కామర్స్ వెబ్సైట్ను ఏర్పాటుచేసి.. మనీలాండరింగ్, మాదకద్రవ్యాల అక్రమ రవాణా, కంప్యూటర్ హ్యాకింగ్కు పాల్పడ్డారని విలియంపై అభియోగాలు నమోదుకాగా.. 2013లో ఎఫ్బీఐ ఆ వెబ్సైట్ను మూసివేసింది. “అతడొక డ్రగ్ డీలర్. ప్రజల వ్యసనాల నుంచి లబ్ధిపొందాడు. ఆరుగురు ప్రాణాలు పోవడానికి కారకుడయ్యాడు” అని జీవితఖైదు శిక్ష వేసిన సందర్భంగా మాన్హటన్ అటార్నీ పేర్కొన్నారు. కాగా.. తాను అధికారంలోకి వస్తే రాస్ విలియంకు క్షమాభిక్ష పెడతానని గత మే నెలలో ట్రంప్ హామీ ఇచ్చారు. అతడు ఇప్పటికే 11 సంవత్సరాల శిక్ష అనుభవించాడని వ్యాఖ్యానించారు. అతడికి విధించిన శిక్ష హాస్యాస్పదమంటూ తాజాగా అభివర్ణించారు.

## కీలక ఆదేశాలలో కొన్ని

- ప్రపంచ ఆరోగ్య సంస్థ నుంచి అమెరికా వైదొలగింది. ఈమేరకు ట్రంప్ నిర్ణయం తీసుకొన్నారు. కొవిడ్ వ్యాప్తి సమయంలో ఈ సంస్థ బాధ్యతారాహిత్య తీరుతో ఆగ్రహంగా ఉన్న ట్రంప్ ఈమేరకు నిర్ణయం తీసుకొన్నారు.
- కృత్రిమ మేధ విస్తరణను నియంత్రిస్తూ బైడెన్ జారీ చేసిన ఆదేశాలను ట్రంప్ తొలగించారు. గత అధ్యక్షుడి ఆదేశాల మేరకు ఏఐ అభివృద్ధి , ప్రయోగాలపై నియంత్రణలు ఉండేవి.
- సరిహద్దు గోడ సామగ్రిని విక్రయించాలన్న బైడెన్ ఆదేశాలను ట్రంప్ వెనక్కి తీసుకొన్నారు. అమెరికాలోని కొన్ని రాష్ట్రాల్లో కొన్నాళ్లుగా ఈ గోడ సామగ్రిని వేలంలో విక్రయిస్తున్నారు.
- చైనా కంపెనీ టిక్టాక్ అమెరికా విభాగాన్ని విక్రయించేందుకు ట్రంప్ సర్కారు 75 రోజుల సమయం ఇస్తూ నిర్ణయం తీసుకొంది. అమెరికాకు ఆ యాప్లో 50శాతం వాటా ఉండాలని ట్రంప్ ఈసందర్భంగా వ్యాఖ్యానించారు. వాస్తవానికి టిక్టాక్ పేరెంట్ కంపెనీకి దీనిని విక్రయించేందుకు జనవరి 19 వరకు గడువు ఇచ్చిన విషయం తెలిసిందే.
- బైడెన్ కార్యవర్గం వాక్ స్వేచ్ఛపై నియంత్రణ విధించడాన్ని ట్రంప్ సీరియస్గా తీసుకొన్నారు. దీంతో డిపార్ట్మెంట్ ఆఫ్ జస్టిస్, డైరెక్టరేట్ ఆఫ్ నేషనల్ ఇంటెలిజెన్స్ విస్తృతంగా దర్యాప్తు చేయాలని ఆదేశాలు జారీ చేశారు.



## కాళీ మాతను దర్శించుకున్న టీమిండియా హెడ్ కోచ్

భారత క్రికెట్ జట్టు, ఆస్ట్రేలియాతో జరిగిన బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ ఓటమి తర్వాత, ఇంగ్లాండ్‌తో సిరీస్ ద్వారా కొత్త సంవత్సరానికి శుభారంభం చేయాలని చూస్తోంది. ఈడెన్ గార్డెన్స్‌లో కోల్‌కతా వేదికగా జరిగే తొలి టి20 మ్యాచ్ ముందు, భారత ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ తన జట్టు విజయం కోసం కాళీఘాట్ ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

**ప్రత్యేకమైన కాళీఘాట్ ఆలయం :** కోల్‌కతాలోని ప్రసిద్ధ కాళీఘాట్ కాళీ ఆలయం భారతదేశంలోని 51 శక్తి పీఠాలలో ఒకటి. ఇది అత్యంత పవిత్రమైన దేవాలయంగా పరిగణించబడుతుంది, ఇక్కడ సతి దేవి కుడి పాదం వేళ్లు పడిపోయాయని పురాణాలు చెబుతున్నాయి. ఆలయంలో గంభీర్ ప్రార్థనలు చేస్తూ కనిపించడంతో, ఈ సిరీస్ ప్రారంభానికి ముందు ఆటగాళ్లలో ఆత్మవిశ్వాసాన్ని నింపాలని ఆయన ఆశించినట్లు కనిపిస్తోంది. భారత జట్టు సూర్యకుమార్ యాదవ్ నేతృత్వంలో బలంగా కనిపిస్తోంది. ప్రత్యేకంగా, పేస్ వెటరన్ మహమ్మద్ షమీ గాయం తర్వాత తిరిగి రావడం జట్టుకు మరింత బలాన్ని అందిస్తోంది. నవంబర్ 2023లో జరిగిన ఓడిఐ వరల్డ్ కప్ ఫైనల్



తర్వాత షమీ మళ్లీ జట్టులోకి చేరడం అభిమానుల కోసం సంతోషకరమైన విషయం. ఇంగ్లాండ్ తరఫున, పేసర్ మార్క్ వుడ్ సుదీర్ఘ విరామం తర్వాత తిరిగి రావడం, జోఫ్రా ఆర్చర్, జామీ ఓవర్‌టన్‌తో కలిసి ఇంగ్లాండ్ పేస్ దళాన్ని మరింత శక్తివంతం చేస్తుంది. భారతదేశం చిరస్మరణీయ విజయాన్ని నమోదు చేసింది. ఈ సిరీస్ ఆ విజయాన్ని మరింత కీర్తించడానికి అవకాశం ఇస్తోంది. ఈ సిరీస్ మొదటి మ్యాచ్ కోల్‌కతాలో ప్రారంభమై, తదుపరి మ్యాచ్‌లు చెన్నై, రాజ్‌కోట్, పూణె, ముంబై వంటి నగరాలకు మారుతాయి. చివరి మ్యాచ్ ఫిబ్రవరి 2న ముంబైలో జరగనుంది. టి20 ఎల్ సిరీస్ అనంతరం, రెండు జట్లు ఫిబ్రవరి 6న ప్రారంభమయ్యే మూడు-మ్యాచ్‌ల సిరీస్‌లో తలపడతాయి.

# 7 వికెట్ల తేడాతో
# టీమ్ ఇండియా ఘన విజయం



**వరుసగా ఫోర్లు, సిక్సర్లతో అభిషేక్ శర్మ 71 పరుగులు**
**నిప్పులు చెరిగిన టీమిండియా బౌలర్లు..**
**కేవలం 132 పరుగులకే ఇంగ్లాండ్.. ఆలౌట్**



బ్యాటింగ్ దిగిన భారత్ ఆటగాడు సంజు శాంసన్.. ఒకే ఓవర్లో 22 రన్స్ చేసాడు. 26 పరుగులు చేసిన సంజే ఆర్చర్ వేసిన 4.5 ఓవర్కు వికెట్కీపర్ ఫిల్ సాల్టుకు క్యాచ్ ఇచ్చి భారత్ ఫస్ట్ వికెట్ డౌన్ అనిపించుకున్నాడు. టీమ్ఇండియా 41 పరుగుల వద్ద తొలి వికెట్ కోల్పోయింది. ఈ క్రమంలో టీమ్ఇండియా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ డకౌట్ అయ్యి గట్టి షాక్ ఇచ్చారు. కేవలం 10 ఓ వర్లకే రెండు వికెట్లను కోల్లోయిన. భారత్ స్కోరు ను ఇంగ్లాండ్ బౌలర్లకు చుక్కలు చూపిస్తూ... అభిషేక్ శర్మ ఆదిల్ రషీద్ వేసిన 11.5 ఓవర్కు భారీ షాట్ ఆడి బ్రూక్కు చిక్కాడు. దీంతో మూడో వికెట్ సమర్పించుఉకున్నా హార్దిక్ పాండ్య (2), తిలక్ వర్మ (15) దూకుడుతో 12 ఓవర్లకు స్కోరు 127/3తో విజయపథం వైపు నడిచింది. దీంతో ఇంగ్లాండ్తో జరిగిన తొలి టీ20లో టీమ్ఇండియా 7 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించిందని చెప్పాలి.

అంతకుముందు మొదటి ఇన్నింగ్స్ 20 ఓవర్లలో ఇండియా ఇగ్లాండ్ ను 132 పరుగులకే కట్టడి చేసింది. సూర్యకుమార్ యాదవ్ టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకోవడం మ్యాచ్లో కీలక నిర్ణయమైంది. ఇంగ్లాండ్ ఇన్నింగ్స్ 132 పరుగులకే ఆలౌట్ అయ్యింది. రషీద్ 8 పరుగులతో నాటౌట్గా నిలిచాడు. ఇంగ్లాండ్ ఇన్నింగ్స్ లో జోస్ బట్లర్ తప్ప ఆ ఇన్నింగ్స్లో ఎవ్వరూ పెద్దగా రాణించలేదు. 44 బంతుల్లో 68 పరుగులతో బట్లర్ మాత్రమే ప్రభావం చూపించాడు. కెప్టెన్ బట్లర్, హ్యారీ బ్రూక్తో కలిసి ఓమోస్తరమైన భాగస్వామ్యం నెలకొల్పాడు. కాని బ్రూక్ అవుట్ అవడంతో ఇంగ్లాండ్ ఇన్నింగ్స్ లో క్రమం తప్పకుండా వికెట్లు పడ్డాయి. బ్రూక్ 17 పరుగులతో రెండో అత్యధిక స్కోరర్గా నిలిచాడు. ఇంగ్లాండ్ వంటి ప్రమాదకరమైన జట్టును కేవలం 132 పరుగుల సాధారణ లక్ష్యానికి పరిమితం చేస్తూ భారత బౌలర్లు చక్కని ప్రదర్శన చేశారు. టాస్ గెలిచి సూర్యకుమార్ యాదవ్ బౌలింగ్ ఎంచుకోగా..అర్ష్దీప్ సింగ్ ఇంగ్లండ్ ఓపెనర్లు సాల్ట్, డకెట్ లను ప్రారంభంలోనే తొలగిస్తూ మ్యాచ్పై భారత ఆధిపత్యానికి పునాదులు వేశాడు. ఈ క్రమంలో, అతను భారతదేశం తరఫున అత్యధిక వికెట్లు సాధించిన బౌలర్గా నిలిచాడు. అనంతరం, వరుణ్ చక్రవర్తి తన మ్యాజిక్ చూపించి, అదే ఓవర్లో బ్రూక్, లివింగ్స్టోన్లను క్లీన్ బౌల్డ్ చేశాడు. జోస్ బట్లర్ పోరాడుతూ అర్ధసెంచరీ చేశాడు, కానీ వరుణ్ తన స్పెల్లో మళ్ళీ వచ్చి ఇంగ్లాండ్ కెప్టెన్ను కూడా పెవిలియన్కు పంపాడు. అక్షర్ పటేల్ తన తొలి ఓవర్లో 15 పరుగులు ఇచ్చి ఖరీదైన బౌలింగ్ చేశాడు, కానీ తానూ బౌన్స్బ్యాక్ చేసి తన 4 ఓవర్లలో 22/2 గణాంకాలతో ముగించాడు.

కెప్టెన్ జోస్ బట్లర్ తన ఫిఫ్టీతో ఇంగ్లండ్ ఆశలను సజీవంగా ఉంచాడు, అయితే వరుణ్ మరోసారి దాడికి ఎగబడుతూ బట్లర్ను అవుట్ చేసి కీలకమైన వికెట్ సాధిం చాడు. అక్షర్ పటేల్ తన మొదటి ఓవర్లో 15 పరుగులు ఇచ్చి ఖరీదైన ఆరంభం చేసినా, చివరికి తన 4 ఓవర్లలో 22/2తో మంచి ఫినిష్ చేశాడు. హార్దిక్ పాండ్య కూడా జాకబ్ ని అవుట్ చేసి తన ఖాతాలో ఒక వికెట్ చేర్చుకున్నాడు. హార్దిక్ వేసిన ఆఖరి ఓవర్లో ఇంగ్లండ్ ఇన్నింగ్స్ ముగిసింది, అయితే అతను జోఫ్రా ఆర్చర్ను 12 పరుగుల వద్ద తొలగించాడు. చివరి బంతికి మార్క్ వుడ్ (1) రనౌట్ అయ్యాడు.

# ఆత్మవిశ్వాసమే కీలకం..

**టీ20 సిరీస్తో మహ్మద్ షమీ పునరాగమనం**

**. గాయం కారణంగా ఏడాదికిపైగా జాతీయ జట్టుకు దూరం**



దాదాపు 14 నెలలపాటు అంతర్జాతీయ క్రికెట్కు దూరంగా ఉన్న ఓ క్రికెటర్ మళ్లీ జట్టులోకి రావడమంటే తేలికైన విషయం కాదు. ఫామ్తోపాటు ఫిట్నెస్ ప్రమాణాలను అందుకోవాల్సి ఉంటుంది. ఈ అద్భుతాన్ని చేసిన భారత ఆటగాడు మహ్మద్ షమీ గత వన్డే ప్రపంచ కప్ అనంతరం మోకాలికి శస్త్రచికిత్స చేయించుకున్న అతడు ఎనిమిది నెలలు ఆటకు దూరంగా ఉన్నాడు. ఆ తర్వాత దేశవాళీ బరిలోకి దిగాడు. బౌలింగ్లో లయను అందుకొని జాతీయ జట్టులోకి వచ్చాడు. ఇంగ్లండ్తో సిరీస్లకు ఎంపికైన అతడు.. ఛాంపియన్స్ ట్రోఫీలో టీమ్ ఇండియాకు కీలకంగా మారతాడని అంతా భావిస్తున్నారు. ఐసీసీ టోర్నీల్లో షమీకి మంచి రికార్డు ఉంది. గత వన్డే ప్రపంచకప్లో నాలుగు మ్యాచుల తర్వాత జట్టులోకి వచ్చిన అతడు అత్యధిక వికెట్లు తీసిన బౌలర్గా నిలిచాడు. ఇప్పుడు ఇంగ్లండ్తో టీ20 సిరీస్లో అందరి దృష్టి షమీపైనే ఉంది.“గాలి పటం ఎగరేయడం లేదా బౌలింగ్ లేదా కారు డ్రైవింగ్ .. ఇలా ఏదైనా సరే చేయాలంటే మానసికంగా బలం గా ఉండాలి. ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలి. అప్పుడే ఎలాంటి ఇబ్బంది లేకుండా ఉంటుంది. ఇప్పుడు చూడం డి నేను 15 ఏళ్ల తర్వాత కూడా గాలిపటం చక్కగా ఎగరేయగలుగుతున్నా. ఏ పనిలోనైనా ఆత్మవిశ్వాసం చాలా కీలకం. పరుగులు చేస్తూ.. వికెట్లు తీస్తూ ఉన్నప్పుడు ప్రతి ఒక్కరూ మనతోనే ఉంటారు. అయితే, అసలైన పరీక్ష మాత్రం ఇది కాదు. క్లిష్ట సమయాల్లో ఎవరు ఉంటారనేది తెలుసుకోగలుగుతాం. దాదాపు ఏడాదిపాటు నేను వేచి చూశా. చాలా కష్టపడ్డా. పరుగెడుతున్నప్పుడు కూడా భయంగానే ఉండేది. మంచి ఫామ్లో ఉన్నప్పుడు గాయం కార ణంగా ఎన్సీఏకి వెళ్లి విశ్రాంతి తీసుకోవాలంటే ఎవరికైనా చాలా కష్టంగా అనిపిస్తుంది. గాయాలు ఎదురైనప్పుడే ఇంకా స్ట్రాంగ్గా మారేందుకు ప్రయత్నించాలి. మానసికంగా దృఢంగా ఉంటే ఏదైనా సాధించేందుకు అవకాశం ఉం ది. ఇప్పుడు నేను ఆ దశను దాటేశాను. కఠినంగా శ్రమిస్తే.. ఫలితాలు గొప్పగా వస్తాయి. ఆ సూత్రాన్నే నేను నమ్ముతా”షమీ వెల్లడించాడు.

**మరో రెండు వికెట్లు తీస్తే..** అంతర్జాతీయ క్రికెట్లో మరో రెండు వికెట్లు తీస్తే మహ్మద్ షమీ 450 వికెట్ల క్లబ్లో చేరతాడు. ప్రస్తుతం మూడు ఫార్మాట్లలో కలిపి 448 వికెట్లతో ఉన్నాడు. ఇప్పుడు ఈ ఘనత సాధిస్తే.. అత్యధిక వికెట్లు తీసిన నాలుగో పేస్ బౌలర్గా మారతాడు. అతడి కంటే ముందు కపిల్ దేవ్ (687), జహీర్ ఖాన్ (597), జవగళ్ శ్రీనాథ్ (551) ఉన్నారు. ఓవరాల్గా భారత్ తరఫున అనిల్ కుంబ్లే (401 మ్యాచుల్లో 953 వికెట్లు) టాప్ పొజిషన్లో ఉన్నాడు.

**కాళీ ఘాట్ ఆలయంలో గౌతమ్ గంభీర్** ఇంగ్లండ్తో టీ20 సిరీస్ ప్రారంభానికి ముందు భారత ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ కాళీఘాట్ ఆలయంలో ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. కోల్కతాలోని ఈడెన్ గార్డెన్స్ వేదికగా భారత్-ఇంగ్లండ్ జట్ల మధ్య తొలి మ్యాచ్ జరగనున్న సంగతి తెలిసిందే. సూర్యకుమార్ యాదవ్ నాయకత్వంలో టీమ్ఇండియా బరిలోకి దిగనుంది.

## ఛాంపియన్స్ ట్రోఫీలో కొత్త విరాట్ కోహ్లీని చూస్తాం

**భారత మాజీ క్రికెటర్ మహ్మద్ కైఫ్ వ్యాఖ్యలు**



భారత మాజీ కెప్టెన్, స్టార్ ఆటగాడు విరాట్ కోహ్లీ దూకుడైన ఆటతీరుతో మొన్నటి వరకు అభిమాను లను అలరించాడు. కానీ, న్యూజిలాండ్, ఆస్ట్రేలియాతో టెస్టు సిరీసుల్లో మాత్రం విఫలమై నిరాశపరిచాడు. అటు పేలవ ఫామ్ అని చెప్పలేని పరిస్థితి. అలాగని గొప్పగానూ ఆటతీరు ప్రదర్శించలేకపోయాడు. ఆఫ్సైడ్ బంతిని వెంటాడి ఔటయ్యే బలహీనతతో వికెట్ను సమర్పించాడు. టెస్టుల్లో అతడు విఫలమైనప్పటికీ.. వన్డేల్లో మాత్రం పరిస్థితి విభిన్నంగా ఉంటుందని మాజీ క్రికెటర్ మహ్మద్ కైఫ్ (%ఖుఱఅట%) వ్యాఖ్యానించాడు. విరాట్ ఓటమిని ఓ పట్టాన అంగీకరించే క్రికెటర్ కాదని పేర్కొన్నాడు. అందుకు 50 ఓవర్ల క్రికెట్లో కోహ్లీ గణాంకాలే సాక్ష్యమని కైఫ్ వెల్లడించాడు.“విరాట్ కోహ్లీ ఎప్పుడూ ఓటమిని అస్సలు అంగీకరించడు. మళ్లీ ఘనంగా పునరాగమనం చేస్తాడు. పరిమిత ఓవర్ల క్రికెట్లో అతడిని తక్కువగా అంచనా వేయకూడదు. అందుకు అతడి గణాంకాలే నిదర్శనం. వన్డేల్లో 50 సెంచరీలు ఉన్నాయి. దాదాపు 14 వేలకు పరుగులకు చేరువగా ఉన్నాడు. అందుకే, గత టెస్టు ప్రదర్శనను మరిచిపోవాలి. పరిమిత ఓవర్ల క్రికెట్లో అతడు విభిన్నంగా ఆడతాడు. దుబాయ్లో అతడికి మంచి రికార్డే ఉంది. అఫ్గానిస్థాన్పై కేవలం 61 బంతుల్లోనే 122 పరుగులు చేశాడు. ఛాంపియన్స్ ట్రోఫీ లో విరాట్ నుంచి అద్భుతమైన ఇన్నింగ్స్లు వస్తాయని ఆశిస్తున్నా. ఈ ఐసీసీ టోర్నీలో తొలి మ్యాచ్ బంగ్లాదేశ్తో భారత్ ఆడనుంది. మొదటి మ్యాచ్లోనే కోహ్లీ బాగా పరుగులు చేస్తే మాత్రం అతడిని ఆపడం ఎవరి తరమూ కాదు. రన్స్ చేస్తూనే ఉంటాడు. దానికి నేను గ్యారంటీ. కోహ్లీ పరిమిత ఓవర్ల క్రికెట్లో మకుటం లేని మహారాజు. అతడి అత్యుత్తమ దశ ముగియలేదు. కొనసాగుతూనే ఉంటుంది ” అని కైఫ్ వెల్లడించాడు.

**పదమూడేళ్ల తర్వాత..** టెస్టుల్లో ఇబ్బంది పడుతోన్న విరాట్ కోహ్లీ ఫామ్ను అందుకోవడానికి మళ్లీ దేశవాళీ బరిలోకి దిగబోతున్నాడు. పదమూడేళ్ల తర్వాత దేశీవాళీ మ్యాచ్ ఆడనున్నాడు. చివరిసారిగా 2012లో అతడు రంజీ మ్యాచ్ ఆడాడు. ఇప్పుడు దిల్లీ జట్టు తరఫున సిద్ధమయ్యాడు. గురువారం నుంచి రంజీ ట్రోఫీ గ్రూప్ స్టేజ్ మొదలు కానుంది. తొలుత మెడ నొప్పి కారణంగా కోహ్లీ ఆడే అవకాశాలు తక్కువని వార్తలు వచ్చాయి. సౌరాష్ట్రతో మ్యాచ్లో కోహ్లీ ఆడతాడని దిల్లీ సంఘం కూడా వెల్లడించింది. ఇంగ్లండ్తో వన్డే సిరీస్కు ముందు కోహ్లీ ఫామ్ అందుకోవడానికి ఇది ఉపయోగపడనుంది.

# ఏబి డివిలియర్స్ రీఎంట్రీ



ప్రపంచ క్రికెట్ లో పరిచయం అక్కర్లేని పేరు.. ఏబి డివిలియర్స్. ఈ దక్షిణాఫ్రికా మాజీ క్రికెటర్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ఏబి డివిలియర్స్ తన 360 డిగ్రీ ఆటతో దశాబ్దానికి పైగా ప్రేక్షకులను విశేషంగా అలరించాడు. మైదానానికి నలువైపులా షాట్లు ఆడే ఆటగాడిగా తనదైన విధ్వంసకర బ్యాటింగ్ తో ప్రపంచవ్యాప్తంగా ఎంతో మంది అభిమానులను సొంతం చేసుకున్నాడు. ఇక ఇండియన్ ప్రీమియర్ లీగ్ ఐపీఎల్ లో (ఏబిడి) విన్యాసాల గురించి ఎంత చెప్పినా తక్కువే అవుతుంది. అతడి అభిమానులు ముద్దుగా “మిస్టర్ 360” అని పిలుచుకుంటారు. రాయల్ చాలెంజర్స్ బెంగళూరు జట్టుకు ఎన్నో ఏళ్లు సేవలు అందించాడు ఎబి డివిలియర్స్. 2004 సంవత్సరంలో సౌత్ ఆఫ్రికా తరఫున డెబ్యూ చేసిన ఏబిడి.. 2018 మే లో అంతర్జాతీయ క్రికెట్ కి రిటైర్మెంట్ ప్రకటించాడు. ఆ తర్వాత రెండు సంవత్సరాల పాటు తన క్రికెట్ కెరీర్ ని కొనసాగించాడు. ఐపీఎల్ లో రాయల్ చాలెంజర్స్ బెంగళూరు, బిగ్ బాష్ లీగ్, కరేబియన్ ప్రీమియర్ లీగ్ లో కూడా ఆడాడు. అయితే కెరీర్ మంచి ఊపులో ఉన్న సమయంలో రిటైర్మెంట్ ప్రకటించి అందరినీ ఆశ్చర్యపరిచాడు ఏబీడీ.ముఖ్యంగా అతడు ఒక్క ప్రపంచ కప్ టోర్నీ కూడా గెలవకుండానే రిటైర్మెంట్ ప్రకటించాడని ఫ్యాన్స్ ఎంతగానో బాధపడ్డారు. అయితే రిటైర్మెంట్ ప్రకటించే సమయంలో కుటుంబంతో గడిపేందుకు సమయం కోసమే ఆటకు దూరమైనట్లు వెల్లడించాడు. కానీ ఆ తర్వాత కొంతకాలానికి తన చిన్న కొడుకు కాలు తన ఎడమ కంటికి బలంగా తగలడంతో దృష్టి లోపించిందని.. ఆ తర్వాత ఆపరేషన్ చేయించుకున్నానని వెల్లడించాడు. ఆటకి దూరంగా ఉండమని డాక్టర్లు సజెస్ట్ చేయడంతోనే రిటైర్మెంట్ ప్రకటించానని తెలియజేశాడు.

అయితే తాజాగా మరోసారి తన మనసులోని మాటని బయటపెట్టాడు ఏబీడీ. తాను ఇంకా క్రికెట్ ఆడవచ్చేమో అనే అనుభూతి తనకు కలుగుతున్నట్లు పేర్కొన్నాడు. “నా కళ్ళు ఇంకా పనిచేస్తున్నాయి. గ్రౌండ్ కి వెళ్లి బంతులను కొడుతూ మళ్లీ క్రికెట్ ని ఎంజాయ్ చేస్తున్నట్లు ఫీల్ అవుతున్నాను” అని పేర్కొన్నాడు. దీంతో బంతిని ఊచకోత కోసే ఏబీడీ మళ్లీ గ్రౌండ్ లోకి అడుగు పెట్టాలనే నిర్ణయంతోనే ఇలా హింట్ ఇచ్చినట్లు నెటిజెన్స్ కామెంట్స్ చేస్తున్నారు. అంతేకాదు త్వరగా రీఎంట్రీ ఇవ్వాలని కోరుకుంటున్నారు.ఏబిడీ తన కెరీర్ లో సౌత్ ఆఫ్రికా జట్టు తరఫున 114 టెస్టులు, 228 వన్డేలు, 78 టీ-20 మ్యాచ్ లు ఆడాడు. 114 టెస్టుల్లో 50.7 సగటుతో 8,765 పరుగులు చేశాడు. ఇందులో 22 సెంచరీలు, 46 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. 228 వన్డేలలో 53.5 సగటుతో 9,577 పరుగులు చేశాడు. ఇందులో 25 సెంచరీలు, 53 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. ఇక 78 టీ-20 మ్యాచ్ లలో 26.1 సగటుతో 1,672 పరుగులు చేశాడు. ఇందులో 10 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. ఇక ఏబీడీ ఐపీఎల్ లో 5 వేలకు పైగా పరుగులు చేయడం విశేషం. ఐపీఎల్ లో 184 మ్యాచ్ లు ఆడిన ఏబీడీ.. 170 ఇన్నింగ్స్ లలో 5,162 పరుగులు చేశాడు. ఇందులో 3 సెంచరీలు, 40 హాఫ్ సెంచరీలు ఉన్నాయి.

# జెర్సీ పంచాయితీ
# బిసిసిపై ఐసిసి గరం... గరం...




ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ సందర్భంగా టీమ్ ఇండియా కిట్లపై ‘పాకిస్థాన్’ పేరు ముద్రించడాన్ని భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) తిరస్కరించిందని ఇటీవల వెలువడిన వార్తలు చర్చనీయాంశమయ్యాయి. టోర్నమెంట్ లోగోలో భాగంగా, ఆతిథ్య దేశమైన పాకిస్థాన్ పేరును జెర్సీలపై ప్రదర్శించాల్సిందిగా ఐసీసీ అన్ని జట్లను ఆదేశించింది. అయితే, బీసీసీఐ దీనిపై అభ్యంతరం వ్యక్తం చేసింది. నియమాలకు కట్టుబడి ఉండాలనే విజ్ఞప్తి ఈ వ్యవహారంపై ఐసీసీ తమ విధానాన్ని స్పష్టంగా తెలియజేసింది.

టోర్నమెంట్లో పాల్గొనే ప్రతి జట్టు, ఆతిథ్య దేశం పేరుతో కూడిన లోగోను తమ కిట్లపై ప్రదర్శించడం కచ్చితమని ఐసీసీ స్పష్టం చేసింది. “మ్యాచ్లు ఎక్కడ జరుగుతున్నాయనే దానితో సంబంధం లేకుండా, ఆతిథ్య దేశం పేరును జెర్సీలపై ముద్రించాల్సిన బాధ్యత ప్రతి జట్టుపై ఉంది,” అని ఐసీసీ అధికారి ఒక ప్రకటనలో తెలిపారు.

వివాదం వెనుక కారణాలు భారత జట్టు తమ ఛాంపియన్స్ ట్రోఫీ మ్యాచ్లను దుబాయ్లో ఆడుతుందని భావించినప్పటికీ, పాకిస్థాన్ అధికారిక ఆతిథ్య దేశం కావడంతో జెర్సీలపై ఆ దేశం పేరును ప్రదర్శించడం ఐసీసీ నిబంధనల ప్రకారం తప్పనిసరి. బీసీసీఐ దీనికి ఆసక్తి చూపకపోవడం వివాదానికి దారితీసింది.

**బీసీసీఐ-పీసీబీ మధ్య ఉద్రిక్తతలు** గత కొన్ని నెలలుగా వివిధ కారణాల వల్ల సంబంధాలు ఆందోళనకరంగా ఉన్నాయి. ముఖ్యంగా, భారత జట్టును పాకిస్థాన్కు పంపే విషయంపై బీసీసీఐ నిరాకరించిన తరువాత, ఈ వివాదం మరింత వేడెక్కింది. అయితే, కొన్ని రాజీ ఒప్పందాల ద్వారా ఈ వివాదం కొంతమేరకు సద్దుమణిగింది. ఐసీసీ కర్టెన్ రైజర్ ఈవెంట్కు సంబంధించిన మరొక ముఖ్యమైన అంశం, టీమ్ ఇండియా కెప్టెన్ రోహిత్ శర్మ పాకిస్థాన్కి వెళ్లే అవకాశంపై ఇంకా అనుమానాలు ఉన్నాయి. సరిహద్దు దాటి వెళ్లేందుకు బీసీసీఐ అనుమతి ఇస్తుందా లేదా అన్నది తెలియరాలేదు.

ఈ వివాదం కేవలం కిట్లపై ఆతిథ్య దేశం పేరు ముద్రించడానికే పరిమితం కాకుండా, క్రికెట్కు మించి ఉన్న ఉద్రిక్త రాజకీయ, ఆర్థిక, క్రీడా సంబంధాలన్నింటిని ప్రతిబింబిస్తుంది. ఐసీసీ, బీసీసీఐ, పీసీబీ మధ్య సమన్వయం ఈ సమస్యకు పరిష్కారం చూపే కీలకం కానుంది.

**ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ:** అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ నిర్వహించే ప్రతిష్టాత్మక టోర్నమెంట్. ఇది వన్డే క్రికెట్ ఫార్మాట్లో ఐసీసీ వరల్డ్ కప్ తరువాత రెండవ ముఖ్యమైన టోర్నమెంట్గా పేరు పొందింది. క్రికెట్ అభిమానులు ప్రపంచవ్యాప్తంగా ఈ టోర్నీ కోసం ఆసక్తిగా ఎదురుచూస్తారు, ఎందుకంటే ఇది కేవలం క్రికెట్ నైపుణ్యాలకు మాత్రమే కాదు జట్ల నైపుణ్యాలు, ఆత్మవిశ్వాసం, ప్రణాళికలను పరీక్షించే వేదికగా కూడా నిలుస్తుంది. ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 1998లో “మినీ వరల్డ్ కప్”గా ప్రారంభమైంది. మొదటి టోర్నమెంట్ బంగ్లాదేశ్లో జరిగింది. ఆ తర్వాత టోర్నమెంట్ వివిధ దేశాల్లో జరిగి, వన్డే క్రికెట్లోని అత్యుత్తమ జట్ల మధ్య కఠిన పోటీని అందించింది. 2017లో చివరిసారిగా ఇంగ్లాండ్ ఆతిథ్యమివ్వగా, పాకిస్థాన్ జట్టు విజేతగా నిలిచింది. 2025లో పాకిస్థాన్ ఆతిథ్యమివ్వబోతున్న ఈ టోర్నమెంట్ పట్ల అంచనాలు ఇప్పటికే పెరిగాయి. ఇది పాకిస్థాన్కి 1996 ప్రపంచ కప్ తర్వాత %×జజ% ఈవెంట్ నిర్వహించే అరుదైన అవకాశం. అయితే, భారత్తో ఉన్న రాజకీయ సంబంధాలు ఈ టోర్నమెంట్కు ప్రధాన సమస్యగా మారాయి.

సూర్య
suryachitramagazine@gmail.com
హైదరాబాద్
గురువారం
23 జనవరి 2025
10
సూర్య సినిమా



# సమాజం కోసం రూపొందించిన చారిత్రాత్మక "రజాకార్"

బాబీ సింహా, వేదిక, అనిష్క త్రిపాఠి, ప్రేమ, ఇంద్రజ ప్రధాన పాత్రల్లో నటించిన సినిమా రజాకార్. ఈ చిత్రాన్ని సమర్‌వీర్ క్రియేషన్స్ ఎల్ఎల్‌పి బ్యానర్‌పై గూడూరు నారాయణ రెడ్డి నిర్మించారు. యాటా సత్యనారాయణ దరకత్వం వహించారు. గతేడాది థియేటర్స్ లో రిలీజై మంచి విజయాన్ని అందుకున్న రజాకార్ సినిమా ఈ నెల 24వ తేదీ నుంచి ఆహా ఓటీటీలో వరల్డ్ డిజిటల్ ప్రీమియర్ కు రెడీ అవుతోంది. ఈ సందర్భంగా హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్స్ లో ప్రెస్ మీట్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో నిర్మాత గూడూరు నారాయణ రెడ్డి మాట్లాడుతూ - సినిమాలను డబ్బు కోసం, ఎంటర్ టైన్ మెంట్ కోసం చేస్తుంటారు. కానీ మేము రజాకార్ సినిమాను ఒక బాధ్యతతో చేశాం. నిజాం పాలనలో రజాకార్లు సాగించిన అకృత్యాలను కళ్లకు కట్టినట్లు చూపించాలనే ప్రయత్నం చేశాం. రేపటి తరాలు రజాకార్ల అకృత్యాలను తెలుసుకోవాలి. మరోసారి అలాంటి వారు రాకుండా జాగ్రత్తగా ఉండాలి. ఈ సినిమా నిర్మించే క్రమంలో నాకు ఎన్నో బెదిరింపులు వచ్చాయి. నన్ను నా కుటుంబాన్ని చంపేస్తామని బెదిరించారు. కానీ నేను భయపడలేదు. సినిమాను నిర్మించాను. ఐఎండీబీలో 9.5 రేటింగ్ వచ్చింది. గోవా ఫిలిం ఫెస్టివల్‌లో సన్మానం చేశారు. మా టీమ్, మా డైరెక్టర్ య్యాటా సత్యనారాయణ సపోర్ట్‌తో సినిమా సక్సెస్ ఫుల్‌గా ప్రేక్షకులకు రీచ్ చేయగలిగాం. సొసైటీకి ఇది నేను ఇచ్చిన కాంట్రిబ్యూషన్ అనుకుంటా. ప్రజల నుంచి వచ్చిన స్పందన నాకు ఎంతో సంతృప్తిని మిగిల్చింది. ఈ సినిమాను మరో ప్రొడ్యూసర్ చేయలేదని చెప్పగలను. ఇప్పుడు మన తెలుగు వారి ఓటీటీకే మూవీ ఇవ్వాలని ఆహాలోకి తీసుకొస్తున్నాం. ఈ నెల 24వ తేదీ నుంచి ఆహాలో మా సినిమా ప్రీమియర్ కు వస్తోంది. మీరంతా సపోర్ట్ చేస్తారని కోరుకుంటున్నాం అన్నారు.

# మార్చి 27న వీర ధీర సూరన్ పార్ట్ 2


చియాన్ విక్రమ్ యాక్షన్-ప్యాక్డ్ మూవీ వీర ధీర సూరన్ పార్ట్ 2 మేకర్స్ సినిమా రిలీజ్ డేట్ ని అఫీషియల్ గా అనౌన్స్ చేశారు. సక్సెస్ ఫుల్ డైరెక్టర్ ఎస్.యు. అరుణ్ కుమార్ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో చియాన్ విక్రమ్, ఎస్.జె. సూర్య, సూరజ్ వెంజరాముడు, దుషార విజయన్ వంటి అద్భుతమైన నటులు ఉన్నారు. జి.వి. ప్రకాష్ కుమార్ సంగీతం అందించిన ఈ చిత్రానికి తేని ఈశ్వర్ సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. జి.కె. ప్రసన్న ఎడిటింగ్ వర్క్ పర్యవేక్షిస్తున్నారు సి.ఎస్. బాలచందర్ ఆర్ట్ డైరెక్టర్. హెచ్.ఆర్. పిక్చర్స్ రియా శిబు నిర్మించిన 'వీర ధీర సూరన్ పార్ట్ 2' ఒక యాక్షన్ థ్రిల్లర్, ఇది ప్రేక్షకులకు సీట్ ఎడ్జ్ సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ ఇస్తుంది. సినిమా షూటింగ్ ఇప్పటికే పూర్తయినందున, పోస్ట్ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. సినిమా గ్లింప్స్, టీజర్, ఫస్ట్ సింగిల్ విడుదలైనప్పటి నుండి సినిమాపై అంచనాలు మరింతపెరుగుతున్నాయి, ఇవన్నీ మిలియన్ల వ్యూస్ మైలురాయిని చేరుకున్నాయి. ఇప్పుడు, ఈ చిత్రం



మార్చి 27, 2025న తమిళం, తెలుగు, హిందీ భాషలలో ఒకేసారి ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల అవుతుందని మేకర్స్ అఫీషియల్ గా ప్రకటించారు.

# 'బ్యాడ్ బాయ్ కార్తీక్' ఇంటెన్స్' ఫస్ట్ లుక్

హీరో నాగశౌర్య ప్రస్తుతం ఓ అవుట్ అండ్ అవుట్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌లో నటిస్తున్నారు. ఈ మూవీకి రామ్ దేశినా (రమేష్) దర్శకత్వం వహిస్తున్నారు. శ్రీ వైష్ణవి ఫిల్మ్స్ బ్యానర్‌పై శ్రీనివాసరావు చింతలపూడి నిర్మిస్తున్నారు. నాగశౌర్య పుట్టినరోజు సందర్భంగా ఈ మూవీ టైటిల్, ఫస్ట్ లుక్‌ను లాంచ్ చేశారు. ఈ చిత్రానికి 'బ్యాడ్ బాయ్ కార్తీక్' అనే పవర్ ఫుల్ టైటిల్‌ని ఖరారు చేశారు. టైటిల్ నాగశౌర్య క్యారెక్టర్ ఇంటెన్స్ నేచర్‌ని సూచిస్తోంది. ఫస్ట్ లుక్ పోస్టర్‌లో వ్యాన్ వెనుక కూర్చుని ఇంటెన్స్ లుక్‌తో ఫెరోషియస్ అవతార్‌లో కనిపించారు. అతని నుదిటిపై రక్తంతో కూడిన "మూడు గోవింద నామాలు", చేతులపై రక్తపు



మరకలు కనిపిస్తున్నాయి. వ్యాన్ పై వున్న స్టిక్కర్ Hyderabad BAD అనే పదాన్ని తొలగించడం అతని పాత్ర దూకుడు స్వభావాన్ని, యాక్షన్-ప్యాక్డ్ స్టయిల్‌ని సూచిస్తుంది. ఈ చిత్రంలో నాగశౌర్య జోడిగా విధి హీరోయిన్‌గా నటిస్తోంది. సముద్రఖని, సీనియర్ నరేష్, సాయికుమార్, వెన్నెల కిషోర్, మైమ్ గోపి, శ్రీదేవి విజయ్ కుమార్, వెన్నెల కిషోర్ వంటి ప్రముఖ తారాగణం కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి టాప్ టెక్నిషియన్స్ పని చేస్తున్నారు. ప్రముఖ సినిమాటోగ్రాఫర్ రసూల్ ఎల్లోర్ డీవోపీగా పని చేస్తున్నారు.

# 'సంక్రాంతికి వస్తున్నాం' విక్టరీ నా కెరీర్ లో ఓ హిస్టరీ

'ఈ పదేళ్ళు ప్రతి సినిమా ఒక వండర్ ఫుల్ ఎక్సపీరియన్స్. ప్రతి హీరోతో ఒక అద్భుతమైన రిలేషన్. నేను ఏ జోనర్ సినిమా చేసిన ఆడియన్స్ గొప్పగా సపోర్ట్ చేశారు. ప్రతి సినిమాకి ఒకొక్క మెట్టు ఎక్కిస్తూ ఫైనల్‌గా ఈ పొంగల్‌కి 'సంక్రాంతికి వస్తున్నాం'తో ఓ అద్భుతమైన విజయం ఇచ్చారు. 'సంక్రాంతికి వస్తున్నాం' విక్టరీ నా కెరీర్‌లో ఓ హిస్టరీ' అన్నారు బ్లాక్ బస్టర్ డైరెక్టర్ అనిల్ రావిపూడి.



దర్శకుడిగా ఆయన జర్నీకి జనవరి 23తో పదేళ్ళు. ఈ సందర్భంగా విలేకరుల సమవేశంలో ముచ్చటించారు అనిల్ రావిపూడి.

**దర్శకుడిగా ఈ పదేళ్ళ జర్నీ ఎలా అనిపించింది ? ఎలాంటి హైస్ , లోస్ చూశారు ?**

లక్కీగా ఆడియన్స్ సపోర్ట్‌తో అన్నీ హైసే చూశాను. ఈ పదేళ్ళలో చేసిన ప్రతి సినిమా ఒక ఎక్సపీరియన్స్. నేను ఏ జోనర్ సినిమా చేసిన ఆడియన్స్ గొప్పగా సపోర్ట్ చేశారు. ప్రతి సినిమాకి ఒకొక్క మెట్టు ఎక్కిస్తూ ఫైనల్‌గా ఈ పొంగల్ కి 'సంక్రాంతికి వస్తున్నాం'తో అద్భుతమైన విజయం ఇచ్చారు. ప్రేక్షకులకు హృదయపూర్వక కృతజ్ఞతలు. ఈ క్రెడిట్ అంతా ఆడియన్స్‌కే ఇస్తాను. 'సంక్రాంతికి వస్తున్నాం' మామూలు సక్సెస్ కాదు. ఆరు రోజుల్లో వందకోట్ల షేర్, వన్ వీక్ లో 200 కోట్లు క్రాస్ చేయడం అంటే ఓ అద్భుతం. ఇది నా కెరీర్‌లో హిస్టరీ. ఫ్యామిలీ ఎంటర్ టైనర్స్‌కి ఈ బలం వుందని ఆడియన్స్ చాలా స్ట్రాంగ్‌గా స్టేట్మెంట్ ఇచ్చారని అనిపిస్తోంది.

**మీరు కెరీర్ మొదలుపెట్టినప్పుడు అనుకున్న గోల్‌కి రీచ్ అయ్యారా ?**

డైరెక్టర్ కావడం నా డ్రీం. అది 'పటాస్' తో తీరిపోయింది. ఇదంతా బోనస్‌గా భావిస్తున్నాను. నాకు లైఫ్ ఇచ్చింది ఆడియన్స్. వారికి పైసా వసూల్ ఎంటర్ టైన్మెంట్ ఇవ్వడమే నా టార్గెట్. అదే చేసుకుంటూ వస్తున్నాను. ఈ పదేళ్ళు ప్రతి సినిమా ఒక వండర్ ఫుల్ ఎక్సపీరియన్స్. ప్రతి హీరోతో ఒక అద్భుతమైన రిలేషన్. కళ్యాణ్ రామ్ లేకపొతే నా కెరియర్ లేదు. ఆయన ప్రొడ్యూస్ చేసి నన్ను డైరెక్టర్ గా నిలబెట్టారు. ఈ పదేళ్ళ క్రెడిట్ ముందు కళ్యాణ్ రామ్‌కి ఇస్తాను. తర్వాత సాయిధరమ్‌తేజ్‌తో సుప్రీం, రవితేజతో రాజా ది గ్రేట్, వెంకటేష్‌తో ఎఫ్2, సూపర్ స్టార్ మహేష్ తో సరిలేరు నీకెవ్వరు, మళ్లీ వెంకీతో ఎఫ్3, బాలకృష్ణతో భగవంత్ కేసరి మళ్లీ వెంకీతో సంక్రాంతికి వస్తున్నాము.. ప్రతి హీరోతో ప్రతి సినిమా ఒక మెమరబుల్ ఎక్స్ పీరియన్స్. నేను సినిమాలు చూస్తూ విజిల్స్ కొట్టిన హీరోలతో కలిసి పనిచేయడం అల్టిమేట్ ఫీలింగ్. 'సంక్రాంతికి వస్తున్నాం'కు వస్తున్న కాంప్లిమెంట్స్ చూస్తుంటే చాలా ఎమోషనల్‌గా ఫీలౌతున్నాను. 'మా అమ్మ ముప్ఫై ఏళ్ల తర్వాత సినిమాకి వచ్చింది' అని ఓ ఫ్రెండ్ ఫోటో షేర్ చేస్తూ మెసేజ్ పెట్టాడు. కొంతమంది వీల్ చైర్‌లో వచ్చీ మరి సినిమా చూశారు. సినిమాకి దూరమైన ఆడియన్స్ మళ్ళీ థియేటర్‌కి రావడం చాలా సంతోషాన్ని ఇచ్చింది.

ఇది ఫ్యామిలీ జోనర్‌కి వున్న బలం. ఫ్యామిలీ జోనర్ నా స్ట్రెంత్. ఈ జోనర్ లో సినిమా చేసినప్పుడు ఇంకాస్త కాన్ఫిడెంట్‌గా అల్లరి చేస్తూ మంచిగా తీస్తాను (నవ్వుతూ). ఎంటర్ టైన్మెంట్ ఆడియన్స్ నాకు ఇచ్చిన వెపన్. దాన్ని లైఫ్ లైన్ గా ఎప్పుడూ వాడుకుంటాను.

**పదేళ్ళ కెరీర్ లో ఏం సంపాదించగలిగారు ?**


నా సినిమాని చూస్తూ సపోర్ట్ చేస్తున్న ఆడియన్స్ ప్రేమ. ఈ పదేళ్ళుగా నాకు వచ్చిన ఆస్తి అదే. దీన్ని సినిమా సినిమాకి పెంచుకుంటూ వెళ్తున్నా. సంక్రాంతికి వస్తున్నాంతో నా ఆస్తి విలువేంటో ఆడియన్స్ మళ్ళీ చూపించారు. ఆడియన్స్ ప్రేమ పరంగా నేను మల్టీ మిలీనియర్ ని.(నవ్వుతూ).

**సంక్రాంతికి వస్తున్నాం కథ రాసుకున్నప్పుడే ఇంత పెద్ద విజయాన్ని ఊహించారా ?**

ఎఫ్ 2 లాంటి మంచి ఎంటర్ టైనర్ తీద్దామని అనుకున్నాను. ఎఫ్ 2 లా ఆడితే చాలు అనుకున్నా, ఇది మా అంచనాలుకు మించి ఆడుతోంది. ఎనిమిదో రోజు కూడా సినిమా ఫిగర్స్, రెవెన్యు షాకింగ్ గా వుంది. ఇది చాలా సర్ ప్రైజింగ్ గా వుంది. ఫైనల్ నెంబర్ కూడా అందరూ సర్ ప్రైజ్ అయ్యే నెంబర్ ఉండబోతోంది. ఇది వెంకటేష్ కి, మా టీం అందరికీ ఆడియన్స్ ఇచ్చిన గొప్ప తీర్పు.

**సంక్రాంతి సీజన్ మీకు కలిసొచ్చిందని భావిస్తున్నారా?**

సీజన్ 20 అడ్వాంటేజ్ ఉంటుంది. 80 కంటెంట్‌లో విషయం ఉండాలి. సీజన్ సినిమాని కాపాడుతుందని నేను ఎప్పుడు బిలీవ్ చేయను. సినిమా బాగుంటే మాత్రం నెక్స్ట్ లెవెల్ కి తీసుకెళ్తుంది. ఆ అడ్వాంటేజ్ ప్రతి సినిమాకి ఉంటుంది. ఈ సినిమాలో కంటెంట్ పరంగా మేము కొత్తగా ఫీల్ అయింది ఒక భార్య, ఒక మాజీ ప్రేయసితో ఒక వ్యక్తి ప్రయాణం. ఈ మధ్యకాలంలో ఇలాంటి టెంప్లేట్ నేను ఎక్కడా చూడలేదు. ఇది చాలా ఫ్రెష్‌గా ఫీల్ అయ్యారు. అది సినిమా అంతటా కమ్యూనికేట్ చేయగలిగాను. ఆడియన్స్ కంటెంట్ ని కొత్తగా ఫీల్ అవ్వడం వల్లే ఇంత గొప్ప జడ్జిమెంట్ ఇచ్చారని భావిస్తున్నాను. ప్రమోషన్స్ కూడా చాలా ప్లాన్డ్‌గా చేసాం. నాతోపాటు వెంకటేష్ జాయిన్ అవ్వడం అనేది ఒక అద్భుతం. ఆయన కున్న స్టార్డంకి రీల్స్ చేయడం, స్కిట్స్ చేయడం.. ఇవన్నీ పబ్లిక్ పరిశీలించారు. ఈ సినిమాలో ఏదో ఉంది వెళ్లి చూడాలనే ఆసక్తి ఆడియన్స్‌లో కలిగింది.





# నార్త్‌లో బాలయ్య తాండవం

బాలకృష్ణ, బోయ పాటి శ్రీనులది మోస్ట్ సక్సెస్ ఫుల్ 'హీరో డైరెక్టర్'గా కాంబినేషన్. వీరిద్దరి కలయికలో వచ్చిన 'సింహా', 'లెజెం డ్', 'అఖండ' సినిమాలు బ్లాక్‌బస్టర్‌లుగా నిలిచా యి. బాలయ్యలోకి మాస్ ను సరికొత్తగా ఆవిష్కరిం చాయి. అందుకే ఈ కాంబోలో రాబోయే "అఖండ 2" సినిమాపై అభిమానుల్లో, ఇండ స్ట్రీలో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇది కచ్చితంగా బాక్సాఫీస్‌ను షేక్ చేస్తుందని ఫ్యాన్స్ భావి స్తున్నారు. "అఖండ 2: తాండవం" చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన టైటిల్ టీజర్ అం దరి దృష్టిని ఆకర్షించింది. ఆధ్యాత్మికత అంశాలకు అధిక ప్రాధాన్యతనిస్తూ.. దేవుళ్ళు, దేవాలయాలు, సనా తన ధర్మం, శివతత్త్వం ఇతివృత్తాలపై దృష్టి సారిస్తుందని నివేదికలు సూచిస్తున్నాయి. డివైన్ ఇంపార్టెన్స్‌ని టైటిల్ లోగోతోనే మేకర్స్ తెలియజెప్పారు. బాలయ్యను ఒక అఘో రాగా, లార్జర్ దేన్ లైఫ్ క్యారక్టర్ లో మొదటి భాగానికి మించి అత్యంత శక్తివంతంగా ప్రజెంట్ చేయ బోతున్నారట. ఇటీవల ఉత్తరప్రదేశ్‌లో జరిగిన మహా కుంభమేళాలో 'అఖండ 2' షూటింగ్ చేసిన విషయం తెలి సిందే. కోట్లాది మంది భక్తులు హాజరైన ఆధ్యా త్మిక వేడుకలో.. బోయపాటి కొన్ని కీలక సన్నివేశాలను చిత్రీక రించారని తెలుస్తోంది. ఇక సీనియర్ నటి శోభన ఈ సినిమాలో అఘోరిగా కీలక పాత్ర పోషిస్తున్నట్లు టాక్ నడుస్తోంది.



చాలా సెలెక్టివ్‌గా సినిమాలు చేస్తున్న శోభన.. స్క్రిప్ట్ విన్న వెంటనే ఈ మూవీ చేయడానికి అంగీకరించిందట. ఇక ఇదిలా ఉంటే ఈ అఖండ2 కోసం బోయపాటి ప్రస్తుతం లొకే షన్స్ అన్నీ వెతికేస్తు న్నారు. దీనికోసం చాలా కసరత్తే చేస్తున్నారు ఆయన. మరి ప్రస్తుతం ఆయన ఎన్టీఆర్ జిల్లా నందిగామ చందర్లపాడు మండలం గుడిమెట్ల గ్రామం కృష్ణానది పరివాహక ప్రాంతంలో డైరెక్టర్ బోయపాటి శ్రీను పర్యటిస్తున్నారు. ఆయనతోపాటు కొంత మంది టీమ్‌ని తీసుకుని వెళ్ళి అక్కడ షూటింగ్ ఏ విధంగా చేయాలి ఏ సన్నివేశాలు చేయాలి అని ఆయన ప్లాన్ చేస్తున్నారు.

# విశాల్ సెన్సేషనల్ బ్లాక్‌బస్టర్ "మద గజ రాజా"

హీరో విశాల్ లేటెస్ట్ సెన్సేషనల్ హిట్ మద గజ రాజా. సుందర్.సి దర్శకత్వంలో జెమినీ ఫిలిం సర్క్యూట్ నిర్మాణంలో సంక్రాంతి సందర్భంగా తమిళ్‌లో విడుదలై ఈ చిత్రం బ్లాక్‌బస్టర్ విజయాన్ని సొంతం చేసుకుని, 50 కోట్లకు పైగా వసూలు చేసి, సంక్రాంతికి విడుదలైన తమిళ సినిమాలన్నిటిలో నంబర్ వన్ చిత్రంగా రికార్డ్ సృష్టించింది. ఇప్పటికీ భారీ వసూళ్లతో విజయవంతంగా దూసుకు వెళుతున్నయాక్షన్ కామెడీ జానర్‌లో రూపొందిన 'మద గజ రాజా' ఆడియన్స్‌కి మెమరబుల్ ఎక్స పీరియన్స్ ని అందించే ఎంటర్ టైనర్. హీరో విశాల్ తన పవర్ ప్యాక్డ్ యాక్షన్‌తో అదరగొట్టారు. సంతానం కామెడీ స్పెషల్ ఎట్రాక్షన్‌గా నిలిచింది. డైరెక్టర్ సుందర్.సి అన్ని కమర్షియల్ ఎలిమెంట్స్ తో హోల్సమ్ ఎంటర్ టైన్మెంట్ అందించారు. విజయ్ ఆంటోని పాటలన్నీ ప్రేక్షకులని ఆకట్టుకున్నాయి. తమిళ్‌లో ఘన విజయం సాధించి ఈ చిత్రం తెలుగు ప్రేక్షకులని కూడా అద్భుతంగా అలరిస్తుందని మేకర్స్ తెలియజేశారు. ఈ చిత్రంలో సంతానం, వరలక్ష్మి, అంజలి, శరత్ సక్సేనా, సోనూ సూద్ కీలక పాత్రలు పోషించారు.



# మోస్ట్ ఫేవరేట్ ఫిలిం పరదా - అనుపమ పరమేశ్వరన్

తన తొలి సినిమా 'సినిమా బండి' ప్రశంసలు అందుకున్న దర్శకుడు ప్రవీణ్ కండ్రేగుల ఇప్పుడు తన రెండవ చిత్రం 'పరదా'తో వస్తున్నారు. ఫ్యామిలీ మ్యాన్ సిరీస్ తో పాపులరైన రాజ్, డికె ఈ చిత్రానికి మద్దతు ఇస్తున్నారు. శ్రీనివాసులు పివి, శ్రీధర్ మక్కువతో కలిసి విజయ్ డొంకడ ఆనంద మీడియా బ్యానర్ పై ఈ సినిమాని నిర్మిస్తున్నారు. మోస్ట్ ట్యాలెంటెడ్ అనుపమ పరమేశ్వరన్, దర్శన రాజేంద్రన్ ప్రముఖ నటి సంగీత వంటి అద్భుతమైన తారాగణం వుంది. ఫస్ట్ లుక్ పోస్టర్ , కాన్సెప్ట్ వీడియోకు అద్భుతమైన స్పందన వచ్చింది. ఈరోజు దుల్కర్ సల్మాన్ ఈ చిత్ర టీజర్‌ను లాంచ్ చేశారు.ఈ టీజర్ కథానాయిక సుబ్బు పాత్రను అనుపమ పరమేశ్వరన్ వాయిస్ ఓవర్ ద్వారా పరిచయం చేస్తుంది. కథకుడి ప్రకారం, సుబ్బు చాలా దూరం ప్రయాణించి తన జీవితాన్ని



ముగించడానికి 70 లక్షలు చెల్లిస్తుంది. ఆ తర్వాత సుబ్బు, దర్శన రాజేంద్రన్, సంగీత పోషించిన మరో ఇద్దరు ప్రధాన పాత్రలతో కలిసి సాహసోపేతమైన యాత్రకు బయలుదేరడం ఆసక్తిగా వుంది. అయితే, సుబ్బు ప్రయాణంలో సీక్రెట్ ఎజెండా వుంది.టీజర్ ముందుకు సాగుతున్న కొద్దీ, గ్రామంలోని పాత ఆచారాలు, సంప్రదాయాలు, మూఢనమ్మకాలను రివిల్ చేస్తుంది, వాటిలో మహిళలు ముఖాలను కప్పుకోవడం, సతి లాంటి ఆచారం ఉన్నాయి. చివర్లో, అనుపమ పరమేశ్వరన్ ముఖం రివిల్ కావడం మిస్టిరియస్ ఎక్సపీరియన్స్ ఇస్తోంది.

# కోపం లేదు...సోనూతో కలిసి పని చేస్తా

వివాదాల బ్యూటీ కంగన గురించి తెలియని ఏమీ లేదు. ఎప్పుడూ ఏదో ఒక వివాదంతో సోషల్ మీడియాలో హల్‌చల్ చేస్తూనే ఉంటుంది ఈ భామ. ప్రతిసారీ తన కొత్త సినిమా విడుదల సమయంలో వివాదాస్పద అంశాలతో హెడ్ లైన్స్ లో నిలుస్తుంది. ఇప్పుడు ఎమర్జెన్సీ రిలీజ్ సమయంలోను అందుకు భిన్నంగా లేదు. ఈ చిత్రం విడుదలకు ముందు నుంచి కంగన పేరు వివాదాల్లో నలుగుతోంది. ఇటీవల ఓ పోడ్‌కాస్ట్‌లో సినీ తారలతో తనకు ఉన్న స్నేహం, వారితో వివాదాల గురించి ఓపెన్‌గా మాట్లాడింది. క్వీన్ కంగనా చాలా మంది బాలీవుడ్ నటులు, దర్శకనిర్మాతలతో వివాదాలున్నాయని అంగీకరించింది. అలాగే నటుడు సోనూసూద్‌తో మణికర్ణిక సమయంలో తలెత్తిన వివాదం గురించి మాట్లాడింది. ఇటీవలే కరణ్ జోహార్ తో వివాదం గురించి ప్రస్థావించిన కంగన అతడితో మళ్లీ కలిసి పని చేసేందుకు సిద్ధంగా ఉన్నానని, అయితే స్నేహం మాత్రం చేయనని తెగేసి చెప్పింది. అలాగే సోనూసూద్‌తో వివాదం గురించి కంగన ప్రస్థావించింది. 2019లో సోనూసూద్‌తో కలిసి 'మణికర్ణిక' చిత్రంలో కంగన నటించిన సంగతి తెలిసిందే. అయితే సెట్‌లో వారి మధ్య వివాదం తలెత్తడంతో సోనూ సినిమా నుంచి తప్పుకున్నాడు. అటుపై కంగనతో తాను మాట్లాడనని తన ఇంటర్వ్యూలో వెల్లడించాడు. తాజాగా కంగన అతడి పేరు చెప్పకుండానే... తనపై కోపంగా ఉన్న వ్యక్తులతో ప్రొఫెషనల్ గా సమస్యలేవీ లేవని, కలిసి పని చేసేందుకు అభ్యంతరం లేదని తెలిపింది. మీరు ఎవరిని కలిసినా మీ స్నేహితుడిగా మారాల్సిన అవసరం లేదు. నాపై ఎవరు కోపంగా ఉన్నా తప్పేమీ లేదు. నేను చాలామంది భిన్నమైన ఆలోచనలు ఉన్న నటులతో పని చేసాను.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044.